నాల్గో టెస్ట్ డ్రా

- బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ భారత్ కైవసం
- డబ్ల్యుటిసి ఫైనల్‌కు టీమిండియా

● లోపలి పేజీలో..●

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 221 | విజయవాడ, మంగళవారం 14 మార్చి 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 14 March 2023 | Rs



ఫేస్ బుక్ పేజీ నుండి సేకరణ

విశాఖలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన పట్టభద్రులు

విశ్వవేదికపై

'నాటు నాటు'

- ఆర్ఆర్ఆర్ పాటకు ఆస్కార్ ● భారతీయ షార్ట్ ఫిలిమ్ కు బెస్ట్ డాక్యుమెంటరీ అవార్డు
- ఎవ్విరిథింగ్ ఎవ్విరివేర్‌కు ఏడు ఆస్కార్లు !

ఆస్కార్ అవార్డుతో చంద్రబోస్, కీరవాణి

లాస్‌ఏంజెల్స్ : ఆస్కార్‌లో ఈ సారి అద్భుతమే జరిగింది. ఒక్క అవార్డైనా వస్తుందా రాదా అని ఎదురుచూసిన భారతీయులకు ఏకంగా డబుల్ బొనాంజా లభించింది. విశ్వవేదికపై రెండు అస్కార్ అవార్డులను భారతీయ సినిమా ముద్దాడింది. ముందునుండి పెట్టుకున్న అంచనాలకు తగ్గట్టుగానే ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డును గెలుచుకుంది. ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహించిన కీరవాణి, గీత రచయిత చంద్రబోస్ ఈ అవార్డును అందుకున్నారు.దీంతో పాటు బెస్ట్ డాక్యుమెంటరీ అవార్డుతో భారతీయ షార్ట్ ఫిలిమ్ మురిసిపోయింది. మన దేశం నుండి నామినేట్ అయిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్'కు ఈ అవార్డు దక్కింది. దర్శకురాలు కార్తికి గోన్‌సాల్వెస్, నిర్మాత గునీత్ మోగ్న ఈ అవార్డును అందుకున్నారు. .లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరుగుతున్న 95వ ఆస్కార్ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఈ అద్భుతమైన

కార్తికి గోన్ సాల్వెస్. గునీత్ మోంగా

ఘట్టానికి వేదికైంది. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై అత్యధిక అవార్డులు గెలుచుకున్న చిత్రంగా ఎవ్విరిథింగ్, ఎవ్విరివేర్ ఆల్ ఎట్ వన్స్ చిత్రం నిలిచింది . మొత్తం 11 విభాగాల్లో నామినేషన్ కాగా, ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ సహాయక నటి, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తర ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఈ సినిమా అవార్డులను కైవసం చేసుకుంది. ది వేల్ చిత్రంలో నటనకు గానూ బ్రెండన్ ఫ్రాసర్‌కు ఉత్తమ నటుడి అవార్డు వరించింది. అవతార్ ది వే ఆఫ్ వాటర్ చిత్రం ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ అవార్డును గెలుచుకుంది. టాప్ గన్ మేవరిక్‌కు బెస్ట్ సౌండ్ అవార్డు లభించింది. అల్ క్వైట్ చిత్రం ఉత్తమ అంతర్జాతీయ చలన చిత్రం కేటగిరీలో అవార్డును స్వంతం చేసుకుంది. డేనియల్ క్వాన్, డేనియల్ షినెర్ట్‌లు ఉత్తమ దర్శకుడిఅవార్డు గెలుచుకున్నారు.

'నాటు..నాటు' మానియా!

సోమవారం తెల్లవారు జామునుండే దేశవ్యాప్తంగా నాటునాటు మానియా నెలకొంది. తెలుగు రాష్ట్రాలతో పాటు

మిగతా 7లో

ఆస్కార్ విజేతలు వీరే...

ఉత్తమ చిత్రం : ఎవ్విరిథింగ్ ఎవ్విరివేర్ ఆల్ ఎట్ వన్స్

ఉత్తమ దర్శకుడు : డానియెల్ క్వాన్, డానియెల్ షైనెర్ట్ (ఎవ్విరిథింగ్ ఎవ్విరివేర్ ఆల్ ఎట్ వన్స్)

ఉత్తమ నటుడు : బ్రెండన్ ఫ్రాసెర్ (ది వేల్)

ఉత్తమ నటి : మిషెల్ యో (ఎవ్విరిథింగ్ ఎవ్విరివేర్ ఆల్ ఎట్ వన్స్)

ఉత్తమ ఒరిజినల్ సాంగ్ : నాటు నాటు (ఆర్‌ఆర్‌ఆర్)

బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ : ఎలిఫెంట్ విస్పరర్స్

ఉత్తమ సహాయ నటుడు : కి హుయ్ క్వాన్ (ఎవ్విరిథింగ్ ఎవ్విరివేర్ ఆల్ ఎట్ వన్స్)

ఉత్తమ సహాయ నటి : జామీ లీ కర్టిస్ (ఎవ్విరిథింగ్ ఎవ్విరివేర్ ఆల్ ఎట్ వన్స్)

చెదురుమదురు ఘటనలు మినహా

పోలింగ్ ప్రశాంతం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలుచోట్ల యథేచ్ఛగా వైసిపి దొంగ ఓట్లు ● ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో అధిక ఓటింగ్
- రేపు తిరుపతి 229, 233 బూత్‌ల్లో రీపోలింగ్

ప్రజాశక్తి- యంత్రాంగం

చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రంలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉత్తరాంధ్ర (ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం) పట్టభద్రుల స్థానంలో 59.77 శాతం, పశ్చిమ రాయలసీమ (ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు) పట్టభద్రుల నియోజకవర్గంలో 65.92 శాతం, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 89.38 శాతం, తూర్పు రాయలసీమ (ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) పట్టభద్రుల నియోజకవర్గంలో 65.28 శాతం, ఉపాధ్యాయ నియోజకవర్గంలో 84.92 శాతం ఓట్లు పోలయ్యాయి. అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో తిరుపతిలోని 229, 233 పోలింగ్ బూత్‌లలో ఈ నెల 15న రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ఆ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హరినారాయణ్ ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస ప్రభుత్వ పాఠశాలలోని 43, 43ఎలో సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేయడంలో ఆలస్యం కావడంతో ఎనిమిది గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ అరగంట ఆలస్యంగా మొదలైంది. సాయంత్రం నాలుగు గంటలలోగా పోలింగ్ కేంద్రానికి వచ్చిన వారందరినీ ఆ తర్వాత కూడా ఓటు వేయడానికి అధికారులు అనుమతించారు. నాలుగు గంటల తర్వాత వచ్చిన వారిని అనుమతించలేదు. పోలింగ్ మొదట మందకొడిగా ప్రారంభమైంది. చివరి రెండు గంటల్లో ఊపందుకుంది. పోలింగ్ సిబ్బందిగా ఉపాధ్యాయులు గతంలో ఉండేవారు. ఉపాధ్యాయ సంఘాల డిమాండ్ మేరకు ప్రభుత్వం ఉపాధ్యాయులను పోలింగ్ ప్రక్రియకు దూరంగా ఉంచింది. పోలింగ్ సిబ్బందిలో ఎక్కువమంది అనుభవం తక్కువగా ఉన్న వారే కావడంతో పోలింగ్ ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టింది. ఓటర్లు గంటల తరబడి క్యూ లైన్లలో నిల్చోవాల్సి వచ్చింది. దీంతో, కొందరు ఇంటి ముఖం పట్టి ఆ తర్వాత మళ్లీ ఓటెయ్యడానికి వచ్చారు. పలుచోట్ల అధికార పార్టీ దౌర్జన్యానికి దిగింది. అధికార యంత్రాంగం అండదండలతో దొంగ ఓట్లు వేయించింది. దొంగ ఓట్లకు సహకరించని ఎన్నికల అధికారులపైనా దాడులకు పాల్పడింది. వీటిపై ప్రశ్నించిన ప్రతిపక్షాల వారిపై పోలీసులు దౌర్జన్యం చేశారు. పలువురిని అరెస్టు చేసి పోలింగ్ అనంతరం విడుదల చేశారు. దొంగ ఓటును అడ్డుకున్న తిరుపతిలోని 229 పోలింగ్ కేంద్రం అధికారిపై వైసిపి శ్రేణులు దాడులకు పాల్పడ్డాయి. 50 బ్యాలెట్ పేపర్లను చించేసి బ్యాలట్ బాక్సులో వేశాయి. 233 పోలింగ్ కేంద్రాల్లోనూ వైసిపి వారు దొంగ ఓట్లు వేయించినట్లు ప్రత్యర్థులు ఫిర్యాదు చేశారు. దీంతో, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ రెండు పోలింగ్ బూత్‌లతో ఈ నెల 15న రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ఆ జిల్లా కలెక్టర్ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో పలుచోట్ల కూడా వైసిపి శ్రేణులు జులుం ప్రదర్శించాయి. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారు. దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. పైగా, టిడిపి, పిడిఎఫ్, వామపక్ష శ్రేణులను అడ్డుకోవడం, అరెస్టు చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు.

ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కుటుంబ సభ్యుల ఓట్లు గల్లంతు

అనకాపల్లి జిల్లా చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతోపాటు ఆయన కుటుంబసభ్యుల ఓట్లు గల్లంతయ్యాయి. విజయనగరంలోని కస్పా హైస్కూలు పోలింగ్ కేంద్రంలో 33 మందికి ఓటు హక్కు ఉన్నప్పటికీ వారి

మిగతా 7లో

నేటి నుండి అసెంబ్లీ

- 15 బిల్లులు పెట్టే అవకాశం
- ఆస్తిపన్ను సవరణ తీర్మానం
- నేడు గవర్నర్ ప్రసంగం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సుమారు 10 రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో 16 లేదా 17వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 15 బిల్లులను ఆమోదించనున్నట్లు తెలిసింది. ఎన్నికల సంవత్సరం వచ్చేయడంతో ఈ బడ్జెట్ కీలకం కానుంది. దీంతో కేటాయింపులు, ఖర్చులు, అప్పులు తదితర అంశాలపై ఆసక్తి నెలకొంది. ప్రతిపక్షనేత చంద్రబాబు ఈ సమావేశాలకూ హాజరు కావడం లేదు. టిడిపి సభ్యులు రానున్నారు. వారు కూడా ఆస్తిపన్ను, మూడు రాజధానులు, పోలవరం, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల అంశాలపై చర్చించనున్నారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహించాలనేది నేడు జరిగే బిజినెస్ అడ్వయిజరీ కమిటీ(బిఎసి)లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగుదేశం తరుపున శాసన సభాపక్ష ఉపనేత అచ్చెన్నాయుడు హాజరు కానున్నారు. ముఖ్యంగా ఆస్తిపన్ను సవరణలకు సంబంధించిన బిల్లుకు ఆమోదం పొందాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఏర్పాటు చేసే అంశంపైనా ఈ సమావేశాల్లో ప్రకటన చేయనున్నారు. గతంలో అసెంబ్లీలో తీర్మానం చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు తలెత్తడంతో ఈసారి ప్రకటన చేస్తారంటున్నారు. వారంలో కొన్నిరోజులు సిఎం అక్కడ నుండే పాలన సాగిస్తారని తెలిసింది. నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం చేపట్టిన పలు అంశాలపై ముఖ్యమంత్రి రోజుకొక అంశంపై లఘు చర్చల రూపంలో మాట్లాడనున్నట్లు తెలిసింది. విశాఖ గ్లోబల్ సమ్మిట్‌పై ప్రత్యేక ఎజెండా పెట్టారు. వైసిపిలోనే తిరుగుబాటు ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం వివేకానందరెడ్డి ఏం మాట్లాడతారనేది

మిగతా 7లో

వెబ్‌సైట్‌లో టెన్త్ హాల్ టికెట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు మంగళవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి దేవానందరెడ్డి తెలిపారు. www.bse.ap.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 3 నుంచి 18 వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెబ్‌సైట్‌లో లాగిన్ అయి స్కూల్ కోడ్, పాస్‌వర్డ్ ఉపయోగించి డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు జిల్లాల వారీ పర్యవేక్షకులను పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్ కుమార్ నియమిస్తూ సోమవారం మరో ఉత్తర్వులు విడుదల చేశారు.

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులే హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

● లోపలి పేజీలో..●

పార్లమెంటులో రగడ

- అదానీ వ్యవహారం, ఇడి, సిబిఐ వేధింపులపై ప్రతిపక్షాలు ● రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి రాద్ధాంతం
- వాయిదాల పర్వంలో ఉభయ సభలు ● లోక్‌సభలో జమునకు నివాళి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ వ్యవహారం, ప్రతిపక్ష పార్టీల నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థల దాడుల పై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు యత్నించగా, అధికార బిజెపి లండన్‌లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై నానా యాగీ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. మలి విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభ రోజున ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. అధిక ధరలు, నిరుద్యోగం, ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇడి-సిబిఐ దాడులు, అదానీ వ్యవహారం వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తాయి. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రభుత్వం ఎదురుదాడికి దిగింది. దేశంలో సంస్థలన్నిటినీ కేంద్రం తన గుప్పెట్లో పెట్టుకుంటుండడంతో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ గతవారం లండన్‌లో చేసిన వ్యాఖ్యల గురించి బిజెపి రాద్ధాంతం చేసింది. రాహుల్ క్షమాపణ చెప్పాలంటూ ఉభయ సభల్లోను డిమాండ్ చేసింది. అధికార పార్టీ తీరుకు నిరసనగా ప్రతిపక్షపార్టీల సభ్యులు సభా మధ్య భాగంలోకి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

ఉభయసభలు మొదట మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా పడ్డాయి. ఆ తరువాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో మంగళవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లేచి రాహుల్ విదేశీగడ్డపై భారత్‌ను అవమానించారని, ఆయన క్షమాపణ చెప్పాలని అన్నారు. అదానీ వ్యవహారంతో సహా కీలకమైన ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే అధికార పార్టీ రాహుల్ వ్యాఖ్యలపై యాగీ చేస్తోందని ప్రతిపక్షాలు ధ్వజమెత్తాయి. గతంలో మోడీ విదేశాల్లో ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తు చేశాయి. ఇడి, సిబిఐ, ఐటి వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగాన్ని ప్రతిపక్షాలు లేవనెత్తాయి.

రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి

రాజ్యసభలోనూ ఇదే అంశంపై గందరగోళం చోటుచేసుకుంది. సభ ప్రారంభమైన వెంటనే కేంద్ర మంత్రి పియూష్ గోయెల్ ఈ అంశాన్ని లెవనెత్తుతూ రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు గుర్తుకురాని ప్రజాస్వామ్యం ఇప్పుడే గుర్తుకొచ్చిందా ఎదురు దాడి చేశారు. మంత్రి వ్యాఖ్యలను రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఖండించారు.

కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై ధర్నా

అదానీ వ్యవహారంపై దర్యాప్తునకు జెపిసి వేయాలని, ప్రతిపక్ష నేతలను ఇడి, సిబిఐ, ఐటి వంటి సంస్థలు వేధించడాన్ని ఆపాలని కోరుతూ బిఆర్ఎస్, ఆప్ ఎంపీలు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టు కుని నినాదాలు హోరెత్తించారు. ఇటీవల మరణించిన రాజమండ్రి మాజీ ఎంపి, సినీనటి జె జమునకు లోక్‌సభ అంతకుముందు నివాళులర్పించింది. ఉభయ సభలు వాయిదా పడిన తరువాత పార్లమెంటు హౌస్ కాంప్లెక్స్ నుంచి విజయ్ చౌక్ వరకు ప్రతిపక్ష ఎంపీలు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

మరో అమెరికన్ బ్యాంకు మూత

న్యూయార్క్ : అమెరికాలో మూడు రోజుల్లోనే రెండు బ్యాంక్‌లు మూతపడ్డాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి) సంక్షోభం ముగిసిపోకముందే సిగ్నేచర్ బ్యాంక్ దివాలా తీసింది. దీంతో సిగ్నేచర్ బ్యాంక్‌ను కూడా మూసివేశామని అమెరికా రెగ్యులేటరీ సంస్థ ది ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్‌డిఐసి) ఆదివారం ప్రకటించింది. న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తోన్న సిగ్నేచర్ బ్యాంక్ ఎక్కువగా కృత్రిమ విలువ కలిగిన క్రిప్టో డిపాజిట్లను కలిగి ఉండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. 2022 డిసెంబర్ ముగింపు నాటికి 110.36 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.9 లక్షల కోట్ల పైగా) ఆస్తులతోపాటు 88.59 బిలియన్ డాలర్ల (రూ.7.30 లక్షల కోట్లు) డిపాజిట్లను కలిగి ఉంది. బ్యాంక్ మొత్తం డిపాజిట్లలో మూడో వంతు క్రిప్టో కరెన్సీ నుంచి వచ్చినవి కావడం గమనార్హం. డిపాజిట్‌దారులు తమ సొమ్మును వెనక్కి తీసుకోవడానికి వీలుగా తాత్కాలికంగా బ్రిడ్జి బ్యాంక్‌ను ఏర్పాటు చేశామని ఎఫ్‌డిఐసి తెలిపింది. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంక్‌ల పతనానికి కారకులైన వారిపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని, డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. ఎస్‌విబి బ్రిటన్ కార్యకలాపాలను దివాలా ప్రక్రియ కింద కేవలం ఒక్క పౌండ్ (రూ.99)కే హెచ్‌ఎస్‌బిసికి అప్పగిస్తూ బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నిర్ణయం తీసుకోవడం విశేషం.

నాసిక్ నుంచి ముంబయి వరకు 10 వేల మందితో కిసాన్ లాంగ్ మార్చ్

● లోపలి పేజీలో..●

విశాఖ ఉక్కుపై మరో మాట లేదు

కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్థే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పున్ససమీక్షించే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్థే పునరుద్ఘాటించారు. రాజ్యసభలో టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆర్ఐఎన్ఎల్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లోని ఉద్యోగులు, కార్మిక సంఘాలతో చర్చిస్తోం దని తెలిపారు. 2021 జనవరి 27న ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ (సిసిఇఎ) వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు సూత్రప్రా యంగా అంగీకారం తెలిపిందని గుర్తు చేశారు. ప్రైవేటీకరణతో వ్యూహాత్మక పెట్టుబడులను ఉపసంహ రించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్ఐఎన్ఎల్‌కు సంబంధించి ప్రభుత్వ నిర్ణయాన్ని సమీక్షించే ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేసింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఎగ్జిక్యూటివ్స్‌కు పదోన్నతులను అమలు చేస్తే ఏటా సుమారు రూ.13 కోట్లు వ్యయం అవుతోందని ఎంపి జివిఎల్ నరసింహారావు ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 4,930 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కులస్థే తెలిపారు. సిపిఎం ఎంపి వి శివదాసన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మొత్తం స్టీల్ ప్రభుత్వ రంగ సంస్థల్లో 8,817 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో 23,362 పోస్టులు తగ్గాయని కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. 2017లో 82,964 ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉంటే, 2023 (జనవరి 31 వరకు) నాటికి 59,602 పోస్టులు తగ్గాయని తెలిపారు. 2022-23లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ రూ.2,751.34 కోట్లు నష్టాల్లో ఉందని అన్నారు. (ఆర్ఐఎన్ఎల్) ఎదుర్కొం టున్న కోకింగ్ కోల్, ఐరన్ ఓర్ కొరత సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం పటిష్ఠ మైన చర్యలు తీసుకుంటున్నట్లు ఉక్కుశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. రాజ్యసభలో వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్, స్టీల్ మెల్టింగ్ షాప్‌ను ఆధునీకరించి 7.3 మిలియన్ టన్నుల కెపాసిటీకి పెంచినప్పటికీ సమగ్ర ఉక్కు ఉత్పాదన సామర్థ్యాన్ని 7.3 మిలియన్ టన్నులకు విస్తరించలేదని తెలిపారు.

ఎన్నికల ప్రధాన అధికారిపై కోర్టుకెళ్తాం

- టిడిపి నేతలు బోండా ఉమా, వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా వ్యవహారశైలిపై హైకోర్టును ఆశ్రయిస్తామని టిడిపి పొలిట్‌సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య అన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సోమవారం విడివిడిగా వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి చేసిన ఫిర్యాదులపై మీనా స్పందించలేదని విమర్శించారు. తిరుపతి ఎస్‌పి పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి కలెక్టర్ ఆదేశాలతో నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన కిందిస్థాయి సిబ్బంది అందరూ కోర్టులో శిక్షను ఎదుర్కోబోతున్నారని తెలిపారు. తామిచ్చిన ఫిర్యాదులపై మీనా చర్యలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. మునిరత్నం రెడ్డి, ఎస్‌కె బాబు అనే ఇద్దరు వైసిపి కార్పొరేట్లకు గ్రాడ్యుయేట్స్ ఎలా అయ్యారని ప్రశ్నించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 45 రోజుల నుంచి పాదయాత్ర చేస్తున్న లోకేష్‌ను బయటకు పంపిన పోలీస్ అధికారులు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో యథేచ్ఛగా తిరుగుతున్న వైసిపి నేతల్ని ఎందుకు ఉపేక్షించారని ప్రశ్నించారు. విశాఖపట్నం ఎస్‌పి, కలెక్టర్, తిరుపతి ఎస్‌పి, కలెక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఒంగోలులో ఉద్రిక్తత

- బాలినేని, దామచర్ల కార్యకర్తల మధ్య ఘర్షణ
- కడపలో ఎమ్మెల్సీ బిటెక్ రవి కారు ధ్వంసం
- శ్రీకాళహస్తిలో లాఠీచార్జి

ఒంగోలులో వైసిపి, టిడిపి నాయకులను చెదరగొడుతున్న పోలీసులు, ధ్వంసమైన ఎమ్మెల్సీ బిటెక్ రవి కారు

ప్రజాశక్తి- యంత్రాంగం

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెదురుమదురు ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దొంగ ఓట్ల వ్యవహారంపై వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య వివాదం నెలకొంది. ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. ఒంగోలు మార్కెట్ సెంటర్‌లోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో ఓటేసేందుకు వెళ్తున్న కొందరిపై టిడిపి కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేశారు. తమ ఓటర్లను ఆపుతారా? అంటూ వైసిపి కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. దీంతో రెండు గ్రూపుల మధ్య తోపులాట, ఘర్షణ చోటు చేసుకుంది. వైసిపి సీనియర్ నేత, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అక్కడకు చేరుకున్నారు. దీంతో రెండు గ్రూపుల మధ్య మరోసారి తోపులాటలు జరిగాయి. టిడిపి కార్యకర్తలపై వైసిపి కార్యకర్తలు దాడికి పాల్పడడంతో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. డిఎస్‌పితో పాటు పలువురు అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు ఎస్‌పి మల్లికాగర్గ్ తెలిపారు.

కర్నూలులో ఎస్‌ఎపి క్యాంపు పోలింగ్ కేంద్రానికి 500 మీటర్ల దూరంలో ఉన్న పిడిఎఫ్ నాయకులను ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని వైసిపి కార్పొరేటర్లు చెప్పడంతో స్వల్ప వివాదం చోటు చేసుకుంది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆదోనిలో వైసిపి నాయకులపై టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగ ఓట్ల వ్యవహారంలో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలో టిడిపి, వైసిపి నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. టిడిపి ఎమ్మెల్సీ బిటెక్ రవి కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఘర్షణలో టిడిపి మండల అధ్యక్షులు విశ్వనాథరెడ్డి ఆయన తమ్ముడు మాధవరెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, అమర్నాథ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వేంపల్లెలో దొంగ ఓట్లపై ఆక్షేపణ చేయడంతో వైసిపి, టిడిపి నాయకుల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి.

నెల్లూరులోని రామలింగాపురం బూత్‌లోకి టిడిపి నాయకులు బీద రవిచంద్ర, అబ్దుల్ అజీజ్ తమ సెల్‌ఫోన్లను తీసుకుని వెళ్తుండగా సిఐ అడ్డుకున్నారు. దీంతో వాగ్వివాదం చోటు చేసుకుంది. తిరుపతిలోని ఎంఆర్‌పల్లిలోని 220, 220ఎ, నరసింహతీర్థం రోడ్డులోని 232, 232ఎ, రాజన్న పార్కు సమీపంలోని 221 బూత్‌లో వైసిపి దొంగ ఓట్లను అడ్డుకునేందుకు టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తతకు దారితీసింది. టిడిపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఏర్పేడు స్టేషన్‌కు తరలించి, సాయంత్రం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీ పోలింగ్‌కేంద్రంలో దొంగ ఓట్లు వేసేందుకు వెళ్తున్న వైసిపి నాయకులను టిఎన్‌ఎస్‌ఎఫ్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఇరు గ్రూపుల వారు రాళ్లు రువ్వుకున్నారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ నేత ఆనంద్‌గౌడ్ తలకు గాయాలయ్యాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో వైసిపి నాయకులు దొంగ ఓట్లు వేయిస్తున్నారంటూ, కొందరిని తాము గుర్తించి పట్టుకున్నామంటూ టిడిపి, సిపిఎం నాయకులు ఆందోళనకు దిగారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధు రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న వైసిపి కార్యకర్తలు టిడిపి కార్యకర్తలతో గొడవకు దిగారు. ఈ క్రమంలో కొందరు వైసిపి కార్యకర్తలు ఓ టిడిపి నాయకుడి కారు అద్దాలను ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఓటు వేసి బయటకు వచ్చే క్రమంలో టిడిపి నాయకులు నినాదాలు చేయడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇరు గ్రూపులను పోలీసులు చెదరగొట్టారు.

ప్రజా పోరాటంగా 'ఉక్కు' ఉద్యమం

దీక్షా శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న పోరాట కమిటీ నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమాన్ని ప్రజా పోరాటంగా మలచనున్నట్లు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 761వ రోజుకు చేరుకున్నాయి. స్టీల్ ఎస్‌బిఎం, ఎల్ఎమ్ విభాగాలకు చెందిన ఉద్యోగులు దీక్షల్లో కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు వరసాల శ్రీనివాసరావు, జె రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ ఉక్కును రక్షించుకునే క్రమంలో జరుగుతున్న ఈ పోరాటం దేశవ్యాప్తంగా ఎంతో మందికి ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ప్లాంట్‌ను రక్షించుకుంటామని తెలిపారు. తమ పోరాటానికి ప్రజలు, ప్రజాసంఘాల నాయకుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు. ఇప్పటికే పోరాట కమిటీ పిలుపులకు స్పందిస్తున్న ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్కార్ విజేతలకు ప్రముఖుల అభినందనలు

- సిఎం జగన్, చంద్రబాబు, పవన్, సిపిఎం ప్రశంసలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

95వ ఆస్కార్ అవార్డు కార్యక్రమంలో 'నాటు నాటు' పాటకు ఉత్తమ ఒరిజినల్ సాంగ్ అవార్డు గెలుచుకున్న 'ఆర్ఆర్ఆర్' సినిమా టీమ్ అందరికీ గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్ అభినందనలు తెలిపారు. ఈ అవార్డుతో తెలుగు సినిమాకు అత్యంత అరుదైన గౌరవం లభించిందన్నారు. 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు రావడం పట్ల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ఆర్ఆర్ టీమ్‌కు అభినందనలు తెలియజేశారు. సినీ దర్శకుడు రాజమౌళి, సంగీత దర్శకుడు కీరవాణి, పాట రచయిత చంద్రబోస్, పాట పాడిన సింగర్స్ రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవకు సిఎం శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఆర్ఆర్‌లోని నాటు నాటు పాటకు అవార్డు రావడం తెలుగు వారందరూ గర్వించాల్సిన విషయమని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఇటువంటి చరిత్ర సృష్టించిన దర్శకుడు రాజమౌళిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. తెలుగు సినీ చరిత్రలో గొప్ప అధ్యాయం సృష్టించడంలో భాగస్వామ్యులైన ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆస్కార్ రావడంతో తెలుగు వారి కీర్తిని, తెలుగు సినిమా స్థాయిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నట్లు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. రాజమౌళి, కీరవాణి, చంద్రబోస్, సినీ హీరోలు ఎన్‌టిఆర్, రామ్‌చరణ్‌కు అభినందనలు తెలిపారు. ఈ చిత్రానికి దక్కిన ఆస్కార్ ఎంతో మందికి స్ఫూర్తిని అందిస్తుందన్నారు.

ఆస్కార్ విజేతలకు సిపిఎం అభినందనలు

భారతదేశానికి చెందిన ఆర్ఆర్ఆర్, ది ఎలిఫెంట్ విస్పరర్స్ చిత్రాలకు ఉత్తమ ఒరిజినల్ సాంగ్, ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్‌ఫిల్మ్ విభాగాల్లో ఆస్కార్ పురస్కారాలు లభించడం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సోమవారం ప్రకటన విడుదల చేశారు. రెండు చిత్ర బృందాలకు అభినందనలు తెలిపారు. 2009 తరువాత భారతదేశానికి చెందిన చిత్రాలు రెండు అవార్డులు గెలుచుకోవడం, అందులో తెలుగు సినిమాకు మొదటిసారి ఆస్కార్ రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

తెలుగు పాటకు 'ఆస్కార్' అభినందనీయం
వ్యకాస జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్

తెలుగు పాటకు ఆస్కార్ అవార్డు రావడం అభినందనీయమని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు. తెలుగు సాహిత్యానికి, తెలుగు చిత్ర పరిశ్రమకు ఆస్కార్ అవార్డుతో అత్యంత గౌరవాన్ని అందించిన నాటు నాటు పాట రచయిత, గాయకులు, చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డుతో మరిన్ని విజయాలను తెలుగు, భారతీయ చిత్ర పరిశ్రమ సాధించాలని ఆకాంక్షించారు. అందుకు ప్రభుత్వాలు కూడా తగినంత సహాయ సహకారాలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. ఈ ఆస్కార్ ఉన్నత గౌరవం తెలుగు చిత్ర పరిశ్రమ బాధ్యతను పెంచిందని అన్నారు.

ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి కొమ్మినేని అభినందనలు

విశ్వ యవనికపై తెలుగు చిత్రం 'ఆర్ఆర్ఆర్' ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు గెలుచుకోవడం పట్ల సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో ఆ చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ప్రసిద్ధ దర్శకులు రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డ్ దక్కినందుకు ప్రతి తెలుగు వ్యక్తి, ప్రతి ఒక్క భారతీయుడు ఉప్పొంగిపోతున్నారని పేర్కొన్నారు. గీత రచయిత చంద్రబోస్‌కు, సంగీత దర్శకుడు కీరవాణికి, చిత్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి బృందానికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

ఫిర్యాదులు వచ్చిన అన్ని బూత్‌లలో రీపోలింగ్ జరపాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుపతి నగరంతో సహా అధికార వైసిపి అక్రమాలపై ఫిర్యాదులొచ్చిన అన్ని బూత్‌లలో రీపోలింగ్ జరపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. దీనిపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సోమవారం ప్రకటన విడుదల చేశారు. వైసిపి చేసిన రిగ్గింగ్, దొంగ ఓట్లు, డబ్బు పంపిణీ వంటి అక్రమాలను తీవ్రంగా ఖండించారు. 'తిరుపతి నగరంలో అన్ని బూత్‌లలో అధికార వైసిపి నాయకత్వంలో భారీఎత్తున రిగ్గింగు, దొంగ ఓట్లు వేయించారు. అనేక బూత్‌లను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. తిరుపతి చిన్నబజారు వీధిలోని 229 పోలింగ్ బూత్‌లో అధికార పార్టీ నాయకులు అక్రమంగా ప్రవేశించి, సిసి కెమెరాలు ధ్వంసం చేసి బ్యాలెట్ పత్రాలు చించివేశారు. ఎస్‌జిఎస్ హైస్కూలులో 226, 222 బూత్‌లవద్ద పోలీసుల సహకారంతో అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా ప్రతిపక్ష పార్టీల ఏజెంట్లపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. పిడిఎఫ్ అభ్యర్థుల ఏజెంట్లు డాక్టర్ శ్రావ్య, ఈశుబ్‌లపై దౌర్జన్యం చేశారు. ఎం.ఆర్.పల్లిలో 220ఎ పోలింగ్ బూత్‌లో వైసిపి కార్యకర్తలు 30 మంది తలుపులు మూసివేసి దౌర్జన్యంగా ఓట్లు వేశారు. ఎస్‌జిఎస్ కళాశాల, ఎస్‌టివి నగర్, ఎంఆర్‌పల్లె, జీవకోన, నెహ్రూనగర్, కుమ్మరతోపు టిపిపిఎం హైస్కూలు పోలింగ్ బూత్‌లలో దౌర్జన్యంగా చొరబడి దొంగ ఓట్లు వేశారు. చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో పిడిఎఫ్ అభ్యర్థుల ఏజెంట్లను పోలింగ్ అధికారులే ఉద్దేశపూర్వకంగా లోనికి రాకుండా అడ్డుకున్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తరువాతనే అనుమతించారు. కడప నగరం బూత్ నెంబరు 40, 41లోనూ, ప్రొద్దుటూరు ఎద్దుల ఈశ్వరమ్మ హైస్కూలులో బూత్‌ల దగ్గర వైసిపి వారు ఓటర్లకు బహిరంగంగా డబ్బులు పంచారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో ఘర్షణలు సృష్టించారు. కర్నూలు జిల్లా డోన్‌లో దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నించి ఘర్షణలకు పాల్పడ్డారు. శాసనమండలి ఎన్నికల్లో ఇంతవరకూ చూడని అక్రమాలకు వైసిపి పాల్పడింది. ఎంతో ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగే ఎన్నికలను సైతం వైసిపి తన అరాచకంతో అస్తవ్యస్తం చేసింది. మంత్రులు దగ్గరుండి ఇటువంటి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటు. ఎన్నికల కమిషన్ వీటిపై పూర్తి స్థాయి పరిశీలన చేసి రిగ్గింగ్, ఇతర అక్రమాలు జరిగిన బూత్‌లలో రీపోలింగ్ జరపాలి' అని సిపిఎం డిమాండ్ చేసింది.

అక్రమాలు, ప్రలోభాలకు పాల్పడ్డ వైసిపి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రాష్ట్రంలో 5 చోట్ల ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార వైసిపి అక్రమాలకు, ప్రలోభాలకు, బెదిరింపులకు, డబ్బు పంపిణీకి పాల్పడి తీవ్రమైన అధికార దుర్వినియోగం చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. ఓటుకు రూ.1000 నుంచి రూ.10 వేల వరకు వైసిపి విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేయడమే కాకుండా, పెద్దఎత్తున దొంగ ఓట్లు వేయించిందన్నారు. 5వ తరగతి నుండి 10వ తరగతిలోపు చదువుకున్న వాళ్లు కూడా ఈ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడం దుర్మార్గమని తెలిపారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ డబ్బు పంపిణీని పర్యవేక్షించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేశారని, రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని విమర్శించారు. మంత్రి ఉషశ్రీ తాను మాట్లాడిన వీడియోను మార్ఫింగ్ అని పేర్కొనడం హాస్యాస్పదమని, మార్ఫింగా, కాదా అనే విషయంపై వెంటనే విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు. డబ్బుల పంపిణీకి మంత్రులు, ఎమ్మెల్యేలను ఇబ్బంది పెట్టే బదులు ఓటర్ల లిస్టుల వారీ జగన్ డబ్బులు పంపిణీకి బటన్ నొక్కేస్తే సరిపోతుంది కదా అని ఎద్దేవా చేశారు. వీటిపై అందరూ కలిసి కట్టుగా పోరాడాలని తెలిపారు. మంత్రి ఉషశ్రీ చరణ్‌ను తక్షణమే బర్తరఫ్‌చేసి, ప్రజాస్వామిక విలువలను కాపాడాలని రాష్ట్ర గవర్నరును కోరారు.

ఎన్నికల ప్రక్రియ అపహాస్యం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు
- మద్దిపూడిలో ఓటు హక్కు వినియోగం

ప్రజాశక్తి- మద్దిపూడి (ప్రకాశం జిల్లా)

ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం వి.శ్రీనివాసరావు

రాష్ట్రంలో శాసనమండలి ఎన్నికల ప్రక్రియను వైసిపి ప్రభుత్వం అపహాస్యం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం ఆయన తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మద్దిపూడి వచ్చారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ డిగ్రీ అర్హత లేనివారిని ఓటర్లుగా చేర్పించారన్నారు. ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసు యంత్రాంగం ఒక పార్టీకి కొమ్ము కాస్తోందని విమర్శించారు. మంత్రులు సైతం డబ్బులు పంచుతున్నారని దుయ్యబట్టారు. దొంగఓట్లను అరికట్టడంలో ఎన్నికల సంఘం విఫలమైందన్నారు. దొంగ ఓట్లు చేర్పించేందుకు సహకరించిన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తోందని తెలిపారు. ప్రతి ఏటా జాబ్ కేలండరు ప్రకటిస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతను మోసం చేసిందని అన్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆ తర్వాత సీనియర్ పాత్రికేయులు శివరాజు శ్రీనివాసులును ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావు పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, మాల్యాద్రి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్ ఉన్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో త్వరలో పెనుమార్పులు : రావెల

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

త్వరలో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు వస్తాయని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ నాయకులు రావెల కిషోర్‌బాబు అన్నారు. గుంటూరులో సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఒత్తిడితోనే రాష్ట్రంలోని కృష్ణపట్నం, గంగవరం వంటి కీలక పోర్టులను అదానీకి సిఎం జగన్ అప్పగించారని విమర్శించారు. మోడీ విద్వేషపూరిత రాజకీయాలు చేస్తున్నారని, ఎంపి సుజనాచౌదరిపై ముందు నమోదు చేసిన ఇడి కేసులు ఆయన బిజెపిలో చేరగానే ఏమయ్యాయయో చెప్పాలని ప్రశ్నించారు. ప్రతిపక్షాలపై సిబిఐ, ఇడిలతో బిజెపి దాడి చేయిస్తోందని, తెలంగాణ సిఎం కెసిఆర్‌పై కక్షగట్టి ఎమ్మెల్సీ కవితపై తప్పుడు కేసులు పెట్టారని విమర్శించారు. దేశంలో ప్రతిపక్షాలపై 5,422 కేసులు బనాయించారని, బిజెపిలో చేరితే ఈ కేసులేవీ ఉండవని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసిన ఘనత బిజెపి, వైసిపిలదేనని దుయ్యబట్టారు. ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి రాకుండా పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కక్ష, కుట్ర, అవినీతి రాజకీయాలకు ప్రజలు బలవుతున్నారని అన్నారు.

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులే హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు సంబంధించిన హాల్ టిక్కెట్లను పబ్లిక్ డొమైన్‌లో ఉంచినట్లు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఇప్పటికే హ్యూమన్ అండ్ ఎథిక్స్ పరీక్షలు రాసిన హాల్ టిక్కెట్ నెంబర్ గానీ, టెన్త్ హాల్ టిక్కెట్ నెంబర్‌తో గానీ హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని వెల్లడించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం హాల్ టిక్కెట్ నెంబర్ ఉపయోగించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ప్రకటించారు. ఫొటోలు, సంతకాలు ఇతర సవరణలు అవసరమైన విద్యార్థులు వారి కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలని తెలిపారు. హాల్ టిక్కెట్లపై ప్రిన్సిపల్ సంతకం ఉండాల్సిన అవసరం లేదని వెల్లడించారు.

విచారణకు మినహాయింపు ఇవ్వండి

- సిబిఐకి అవినాష్‌రెడ్డి లేఖ

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

విచారణకు మినహాయింపు ఇవ్వాలని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి సోమవారం సిబిఐకి లేఖ రాశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి వైఎస్ అవినాష్‌రెడ్డి ఈ నెల14న హాజరు కావాలని సిబిఐ తెలిపింది. ఆ రోజు పార్లమెంటు సమావేశాలు ఉన్నందున విచారణకు మినహాయింపు ఇవ్వాలని సిబిఐని అవినాష్ లేఖ ద్వారా కోరారు. సిబిఐ తనను అరెస్టు చేయకూడదని రిట్ పిటిషన్ వేయడంతో 13వ తేదీ వరకు అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయకూడదని సిబిఐని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం విదితమే. ఆయనను 14న సిబిఐ ముందు హాజరు కావాలని సిబిఐ తెలిపింది. ఆయన లేఖకు ఇంత వరకు సిబిఐ సమాధానం ఇవ్వకపోవడంతో అవినాష్‌రెడ్డి హాజరవుతారా? లేదా? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

ఇది మన ప్రభుత్వం

- ముస్లిం సంఘాలతో సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇది మన ప్రభుత్వమని, ముస్లిములు మరువద్దని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలోనిఅన్ని జిల్లాల నుంచి వచ్చిన ముస్లిం సంఘాల నాయకులతో సిఎం జగన్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం మనది అనే విషయాన్ని మనసులో పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కడపలో హజ్‌హౌస్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఖాజీల పదవీకాలాన్ని మూడేళ్ల నుంచి పదేళ్లకు పెంచేందుకు చర్యలు చేపడతామన్నారు.

సిఎంకు చేరిన బోయ, వాల్మీకి కులాల అధ్యయన నివేదిక

రాష్ట్రంలోని బోయ, వాల్మీకి కులాలకు సంబంధించిన సమస్యలపై రిటైర్డు ఐఎఎస్ అధికారి శ్యామూల్ ఆనంద్‌కుమార్ చేసిన అధ్యయన నివేదిక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చేరింది. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండేతో కలిసి శ్యాముల్ ఆనంద్‌కుమార్ నివేదికను సిఎంకు అందజేశారు.

ఆర్‌టిసి ఉద్యోగులపై పనిభారం పెంచొద్దు : ఎన్‌ఎంయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసిలో సర్దుబాటుల పేరుతో ఉద్యోగులపై పనిభారం పెంచడం సరైందికాదని తక్షణమే సర్దుబాటు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ (ఎన్‌ఎంయు) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును ఎన్‌ఎంయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసిలో కేడర్ స్ట్రెంగ్త్ ప్రక్రియతో ఉద్యోగులకు పనిభారం పెంచి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు తీసుకున్న చర్యలతో భవిష్యత్తులో కొత్త ఉద్యోగ నియామకాలు ఉండవని పేర్కొన్నారు. ఉద్యోగుల్లో అభద్రతా భావం నెలకొందని, తక్షణమే ఈ సర్దుబాబు ప్రక్రియ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రహసనంగా ఎన్నికల ప్రక్రియ

కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు చంద్రబాబు ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలను వైసిపి నేతలు, అధికారులు కలిసి ప్రహసనంగా మార్చేశారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క బోగస్ ఓట్లు, మరోవైపు టిడిపి నేతలు, ఏజెంట్ల అరెస్టులతో ఎన్నికల్లో నిబంధనలను, రాజకీయ పక్షాల హక్కులను పూర్తిగా పాతరేశారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్ నుంచి సోమవారం ఆయన పర్యవేక్షించారు. ఆయా ఘటనలపై కడప, తిరుపతి, ప్రకాశం జిల్లా ఎస్‌పిలతో, తిరుపతి జిల్లా కలెక్టర్‌లతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన ఉల్లంఘనలను అధికారులకు వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు జిల్లాల్లో యథేచ్ఛగా వైసిపి దొంగ ఓట్లు వేస్తున్నా, అధికార పార్టీ నేతలు దాడులు, అక్రమాలకు పాల్పడుతున్నా పోలింగ్ అధికారులు అడ్డుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిబంధనలను ఉల్లంఘించిన ఘటనలపై ఎన్నికల కమిషన్‌కు ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేశామన్నారు. అధికార పార్టీ ఓటమి భయంతోనే ఈ స్థాయి అక్రమాలకు దిగిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, నక్కా ఆనంద్‌బా0బు, టిడి జనార్ధన్, బోండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వైవి సుబ్బారెడ్డిపై ఫిర్యాదు

విశాఖలో వైసిపి నేత వైవి సుబ్బారెడ్డి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి చంద్రబాబు ఫిర్యాదు చేశారు. ఎన్నికలు జరుగుతుంటే స్థానికేతరుడైన సుబ్బారెడ్డి విశాఖ నగరంలో ఉన్నారని పేర్కొన్నారు. అక్కయ్యపాలెం ప్రాంతంలో పోలింగ్ బూత్‌లలో పర్యటించి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని తెలిపారు. సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వైసిపి తీవ్రంగా ఉల్లంఘించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు చంద్రబాబు మరో లేఖ రాశారు. మంత్రి ఉషా శ్రీచరణ్ డబ్బుల పంపిణీ చేస్తోన్న వీడియో బయట పడిందని, ఎంపి మిథున్ రెడ్డి ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కారని తెలిపారు.

తిరుపతిలో ప్రజాస్వామ్యం అపహాస్యం

- విచ్చలవిడిగా దొంగ ఓట్లు
- 229, 233లలో నిలిచిన ఎన్నిక-15న ఎన్నిక

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'పెద్దల'సభకు సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ ఆగడాలు పెచ్చుమీరాయి. అధికార యంత్రాంగం అండదండలతో వైసిపి నేతలు దొంగ ఓట్లు వేశారు. తిరుపతిలోని 229 పోలింగ్ బూత్‌లో వైసిపి నేతలు దొంగ ఓట్లు వేయగా అక్కడే ఉన్న పోలింగ్ అధికారి రజనీ అడ్డుకోవడంతో దాడికి దిగారు. 50 బ్యాలెట్ పేపర్లు చించి బాక్సులో వేశారు. విషయం తెలుసుకున్న పిడిఎఫ్, టిడిపి, బిజెపి నేతలు సంఘటనా స్థలానికి వెళ్లి వేర్వేరుగా ఆందోళనలు చేపట్టారు. రీ పోలింగ్ పెట్టాలని నినదించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆర్‌డిఒ కనక నరసారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ఎన్నికల అధికారిని విచారించారు. ఈ ఘటనపై ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికను నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. తిరుపతి జీవకోనలోని నాలుగు బూత్‌ల్లో వైసిపి భారీఎత్తున దొంగ ఓట్లు వేస్తుంటే టిడిపి, పిడిఎఫ్ నాయకులు అడ్డుకుని ఆందోళన చేపట్టారు. 233 పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగిందని కలెక్టర్ ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 229, 233 పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 15న ఎన్నిక జరగనుంది.

దొంగ ఓటర్ల అమాయకత్వం

తిరుపతిలోని సంజయ్‌గాంధీ పోలింగ్ కేంద్రం వద్ద ఓ మహిళా ఓటర్ క్యూలైన్‌లో నిలబడగా మీడియాకు అనుమానం వచ్చి ఎంతవరకు చదువుకున్నారు అని అడగడంతో తాను ఆరో తరగతి చదువుకున్నానని, వలంటీర్లు పంపారని చెప్పి అక్కడనుంచి పరారయ్యారు. మంచినీళ్లగుంట, ఐఎస్ మహల్ ఉంటున్న ఐదుగురు మహిళలను మీడియా ప్రశ్నించగా తాము తొమ్మిదో తరగతి చదువుకున్నామని, వార్డుకు సెలెక్ట్ అయ్యారని చెప్పి పంపారని అక్కడ నుంచి పరారయ్యారు.

రీపోలింగ్ జరపాలి : వామపక్షాల నిరసన

తిరుపతిలో రీ పోలింగ్ నిర్వహించాలంటూ వామపక్షాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వి.నాగరాజు, పి.మురళి మాట్లాడుతూ.. తిరుపతి నగరంలో రీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్‌చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె మురళి, సిపిఐ నాయకులు ఎ.రామానాయుడు మాట్లాడుతూ.. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డిలు పోలింగ్ కేంద్రంలోకి దొంగ ఓటర్లను తీసుకెళ్లి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. అనంతరం కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని కలిసి రీ పోలింగ్ జరపాలని వినతిపత్రం అందజేశారు.

'స్థానిక' ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

- ఐడి కార్డు లేకుండానే ఓటేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి
- 'పశ్చిమ'లో ఓటు హక్కు వినియోగించుకోని ఎంపి రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే పాందువ్వ శ్రీను

ప్రజాశక్తి- యంత్రాంగం

ఉమ్మడి శ్రీకాకుళం, ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉమ్మడి పశ్చిమగోదావరిలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ జరిగింది. మొత్తం 1,105 ఓట్లకుగానూ 1,088 (98.46 శాతం) ఓటు పోలయ్యాయి. వైసిపి తరుపున కవురు శ్రీనివాస్, లంక రవీంద్రనాథ్, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థుల్లో వీరవల్లి చంద్రశేఖర్‌కు టిడిపి మద్దతు ప్రకటించింది. నరసాపురం ఎంపి కనుమూరి రఘురామకృష్ణంరాజు, టిడిపి ఎమ్మెల్యే పాందువ్వ శ్రీను తమ ఓటు హక్కు వినియోగించుకోలేదు.



భీమవరంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

శాసన మండలి చైర్మన్ చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు భీమవరంలో తన ఓటు హక్కు వినియోగించుకునారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో 776 ఓట్లకుగానూ 752 ఓట్లు (96.91 శాతం) పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి నర్తు రామారావు, స్వతంత్ర అభ్యర్థి మాత్రమే పోటీలో ఉన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,756 ఓట్లకుగానూ 1,693 (96.43 శాతం) ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి డాక్టర్ మధుసూదన్, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. స్వతంత్ర్య అభ్యర్థుల్లో మోహన్‌రెడ్డికి టిడిపి మద్దతు ఇచ్చింది. ఆదోనిలో ఓటు వేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎటువంటి ఐడి కార్డు తీసుకురాలేదు. దీంతో, ఓటు వేసేందుకు ఆయనను పోలింగ్ అధికారి అనుమతించలేదు. ఐడి కార్డు రప్పించుకున్న తర్వాత ఎమ్మెల్యే ఓటు వేశారు. ఇందుకోసం సుమారు అరగంటపాటు వేచి ఉన్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పోలింగ్ కేంద్రంలో వైసిపి నాయకులు యథేచ్ఛగా సంచరిస్తుండడంతో టిడిపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వైసిపి నాయకులందరినీ బయటకు పంపారు.

వంద అడుగుల జనసేన జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం వంద అడుగుల భారీ జెండాను ఆ పార్టీ రాజకీయాల వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ సదస్సుకు వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయన్నారు.

గవర్నరుతో పవన్ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్‌తో జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ సోమవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, రాష్ట్ర అభివృద్ధితోపాటు పలు అంశాలపై సుమారు 30 నిమిషాలకు పైగా ఇరువురూ మాట్లాడుకున్నట్లు సమాచారం. జనసేన ఆవిర్భావ సభ మంగళవారం మచిలీపట్నంలో జరగనున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య భేటీ మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

కాపుల కోసం పవన్ ఏం చేశారు?

- మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాపులంతా ఓటేయకపోవడం వల్లే తాను ఓడిపోయానని చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్ కాపులకు ఏం చేశారో చెప్పాలని ఎమ్మెల్యే పేర్ని నాని డిమాండ్ చేశారు. ఇతర పార్టీల్లోని కాపునేతలను తిట్టడం తప్ప మరోపని ఏదైనా కాపుల కోసం చేశారా? అని ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని కాపులంతా సిఎం జగన్‌ను నమ్మారన్నారు. కాపుల సంక్షేమం కోసం సిఎం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, అవి టిడిపి హయాంలో ఎందుకు చేయలేదో చంద్రబాబును ఏనాడైనా అడిగారా? అని ప్రశ్నించారు. సినిమాకు వంద రోజుల ఫంక్షన్ చేసినట్లు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు తప్ప పార్టీ ఏనాడైనా ప్రజల అజెండా తీసుకుందా? అని ప్రశ్నించారు. లోపాయికారి ఒప్పందాలకు పవన్‌కల్యాణ్ స్పెషలిస్టు అని అన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

- రూ.3,853 కోట్లు కేటాయింపు
- సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి నివాసిత ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆదేశించారు. అవసరమైన ప్రతిచోటా తాగునీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు అందించాలని చెప్పారు. జల్‌జీవన్ మిషన్ (జెజెఎం) పనుల పురోగతిని సోమవారం ఆయన సమీక్షించారు. రాష్ట్రంలో 7,917 ఎస్‌సి నివాసిత ప్రాంతాలున్నాయని, 3,065 నివాసిత ప్రాంతాల్లో పాక్షికంగా నీటి సరఫరా ఉందని చెప్పారు. జెజెఎం పథకంలో భాగంగా ఎస్‌సి, ఎస్‌టి నివాసిత ప్రాంతాల్లో 8,911 పనులకు రూ.1,326.55 కోట్లు, జెఎంఎం ప్రాజెక్టుల కింద 9 పనులకు రూ.2,048 కోట్లు, జగనన్న గృహ సముదాయాల్లో ప్రత్యేకంగా 10,694 లేఅవుట్లకు రూ.478 కోట్లు చొప్పున మొత్తం 19,614 పనులకు రూ.3,853 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. జెజెఎంకు సంబంధించిన 8,911 పనులకు 3,627 పనులు పూర్తయ్యాయని, 5,284 పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. 1,622 లేఅవుట్ల పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. జెజెఎం పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఎస్‌సి సబ్‌ప్లాన్ ద్వారా జెజెఎం పథకానికి ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని, అసెంబ్లీ సమావేశాల అనంతరం నోడల్ ఏజెన్సీ సమావేశం ఏర్పాటు చేసి అవసరమైన అనుమతులు ఇస్తామని చెప్పారు. బోర్లు, మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులు అవసరమైనచోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుని పునరుద్ధరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు కాటి హర్షవర్ధన్, గ్రామీణ నీటి సరఫరాలశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఆర్‌వి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ' స్థానానికి అనూరాధ నామినేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభ సభ్యుల ద్వారా ఎన్నుకునే శాసన మండలి సభ్యుల స్థానానికి టిడిపి నుంచి పంచుమర్తి అనూరాధ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ భవనంలో శాసనమండలి సంయుక్త కార్యదర్శి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, గద్దె రామ్మోహనరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆర్ భవానీ, ఎమ్మెల్సీ పి అశోక్ బాబు పాల్గొన్నారు.

ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలి

- ఎపి రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతుల నుంచి ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఇరు సంఘాల రాష్ట్ర కార్యదర్శులు కె ప్రభాకర్‌రెడ్డి, ఎం హరిబాబు సోమవారం సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది రైతులు పండించిన ధాన్యం మొత్తం కొంటామని చెప్తూనే రాష్ట్ర ప్రభుత్వం 37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంగా ప్రకటించిందని తెలిపారు. గతేడాది కంటే నాలుగు లక్షల టన్నులు తక్కువ అని పేర్కొన్నారు. అది కూడా పూర్తిగా కొనకుండా 30 లక్షలు అవగానే కొనుగోళ్లు ప్రభుత్వం నిలిపివేసిందని తెలిపారు. ఇందులో కూడా సర్వర్లు పనిచేయడం లేదని, ఆఫ్‌లైన్‌లో మిల్లర్‌లకు తోలాలని చెప్పిందని, తరువాత ఆన్‌లైన్ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ హామీపై రైతులు లక్షల టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తోలి ఉన్నారని తెలిపారు. రెండో పంట అపరాలు పండే ప్రాంతాల్లో వరి కుప్పలు వేసి, అపరాలతోపాటు నూరుస్తారని పేర్కొన్నారు. అలా ఆలస్యంగా నూర్పిళ్లు చేస్తున్న రైతాంగం ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడంతో ఆందోళనలు చేపట్టారని వెల్లడించారు. ప్రభుత్వం తాజాగా కృష్ణా, శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 2.59 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు అనుమతిచ్చిందని తెలిపారు. కళ్ళాల్లో ఉన్న ధాన్యం మాత్రమే కొనాలని ఆదేశించిందని, ఇది రైతుల్లో, అధికారుల్లో గందరగోళానికి ఆందోళనలు, వివాదాలకు దారి తీసిందని పేర్కొన్నారు. రైతాంగం ఆరుగాలం కష్టపడి, అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు పండించారని వివరించారు. అలాంటి వారిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి చూపడం సరికాదన్నారు. ప్రభుత్వం సేకరణ లక్ష్యం పెంచాలని, రైతుల వద్ద ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని, ఆఫ్‌లైన్‌లో తోలిన రైతుల ధాన్యం మొత్తం ఆన్‌లైన్ చేయాలని, రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రరత్నభవన్ ముందు పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజును అరెస్టు చేస్తున్న పోలీసులు

చలో రాజ్‌భవన్‌ను అడ్డుకున్న పోలీసులు

- పిసిసి అధ్యక్షులు గిడుగుతోపాటు పలువురు అరెస్టు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అదానీ ఆర్థిక అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేసే వరకు తమ పోరాటం ఆగదని, అప్పటి వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. అదానీ ఆర్థిక అక్రమాలపై జెపిసి వేయాలని కోరుతూ సోమవారం పిసిసి ఆధ్వర్యాన చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ నుంచి ర్యాలీగా రాజ్‌భవన్‌కు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను 100 మీటర్లు ముందు రోడ్డుపైకి రాగానే పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అనంతరం కాంగ్రెస్ నేతలను విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ.. బిజెపి దేశ వ్యాప్తంగా ఒకరిద్దరు బడాబాబులకు దాసోహం అయ్యిందని, ప్రభుత్వ రంగ సంస్థలను వారికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి క్రిస్టఫర్ తిలక్, పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్‌వళి, సుంకర పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శిలో నిధులు పక్కదారి

- సిఐడి చీఫ్ ఎన్ సంజయ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మార్గదర్శిలో నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా నిధులను పక్కదారి పట్టించినట్లు విచారణలో తేలిందని సిఐడి చీఫ్ ఎన్ సంజయ్ తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో ఆయన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ఐజి రామకృష్ణతో కలిసి సోమవారం మీడియాతో మాట్లాడారు. మార్గదర్శిలో రికార్డుల నిర్వహణ సరిగ్గా లేదని, చిట్‌ఫండ్స్ సొమ్మును ఇతర వ్యాపారాలకు వాడుతున్నారని తెలిపారు. విచారణకు సహకరించడం లేదని వివరించారు. అక్టోబరు, నవంబరు నెలల్లో 37 చిట్‌ఫండ్ యూనిట్లలో, 17 మార్గదర్శి బ్రాంచ్‌లలో తనిఖీలు చేశామని తెలిపారు. మార్గదర్శి బ్రాంచ్ మేనేజర్లను ఫోర్‌మెన్‌లుగా చెప్పినా ఆచరణలో ఎక్కడా ఫోర్‌మెన్‌లు క్రియాశీలకంగా లేరని అన్నారు. వారికి చెక్‌పవర్ కూడా లేదని అన్నారు. అన్ని అధికారాలూ హెడ్ ఆఫీస్‌కే ఉన్నాయని చెబుతున్నారని, హైదరాబాద్‌కు వెళితే తనిఖీలకు సహకరించడం లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన వాటికి సంబంధం లేదని హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారన్నారు. ఎపిలో చిట్స్ వేసిన డబ్బులు మాత్రం ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని అన్నారు. ఒక ప్రత్యేక చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా వాటిని ఆడిట్ చేయించామని, మార్గదర్శి బ్యాలెన్స్ షీట్లలో నిధులను స్పెక్యులేటివ్ మార్కెట్‌లోకి వెళ్లినట్టు తెలిసిందన్నారు. ఆ నిధులను ఉషా కిరణ్ సంస్థలోకి మళ్లించారని అన్నారు. నిబంధనల ప్రకారం చిట్‌ఫండ్ కంపెనీ వేరే వ్యాపారం చెయ్యడానికి వీలు లేదని, మార్గదర్శి మాత్రం నిబంధనలకు విరుద్ధంగా వేరే కంపెనీల్లో పెట్టుబడులు పెడుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘనలు ఇలాగే కొనసాగిస్తే కంపెనీని మూసివేయడానికి కూడా వెనకాడబోమని అన్నారు.

గుండెపోటుతో పోలవరం ప్రాజెక్టు ఇఇ మృతి

ప్రజాశక్తి - పోలవరం (ఏలూరు జిల్లా)

పోలవరం ప్రాజెక్టు ఇఇ పొనుగోటి ఆదిరెడ్డి (55) గుండె పోటుతో మరణించారు. సెలవుపై నాలుగు రోజుల క్రితం తన స్వగ్రామమైన నెల్లూరుకు వెళ్లారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున పోలవరంలోని జలవనరుల శాఖ క్వార్టర్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. కొద్దిసేపటికి గుండెపోటుతో కుప్పకూలిపోయారు. గమనించిన సిబ్బంది ఆయనను పోలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఒబెసిటీతో పాటు బిపి, షుగర్ ఎక్కువగా ఉండడంతో గుండెపోటు వచ్చిందని, ఆస్పత్రికి తీసుకువచ్చేలోపే ప్రాణాలు పోయాయని వైద్యులు రేణుక తెలిపారు. ఆదిరెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని ఆయన స్వగ్రామం

నెల్లూరుకు తరలించారు. పోలవరం ప్రాజెక్టులో ఆయన రెండేళ్లుగా పనిచేస్తున్నారు. గత ఏడాది వరదలు వచ్చిన సమయంలో సైతం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతానికి ఎంతో కృషి చేశారు. ఆదిరెడ్డి సేవలు మరువలేనివని, ఆయన లేని లోటు తీర్చలేనిదని ప్రాజెక్టు ఎస్ఇ నరసింహామూర్తి, సిఇ సుధాకర్ బాబు, ఇఇ బాలకృష్ణ, మెగా ఇంజినీరింగ్ సిజిఎం ముద్దుకృష్ణ, మురళీకృష్ణ అన్నారు.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచ్ చిరునామా : డి.నెం. 40-5-9/17, సిద్దార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ - 520010,
ఫోన్. 08662474781, 2481731, మొబైల్ నెం.7625079119, E-mail : vijaywada@canfinhomes.com.

స్థిరాస్తి అమ్మకపు వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూలు 9(1) నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింది తెలిపిన స్థిరాస్తిని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మొగల్రాజపురం విజయవాడ** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనము చేసుకుని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతల నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకుని వసూలు చేసుకొనుటకు క్రింది తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన **తేది.05.04.2023** న అమ్మకం జరుపుటకు నిర్ణయించినారు.

వ. నెం.	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి సొమ్ము	రిజర్వు ధర	ధరావత్తు	స్థిరాస్తి వివరములు
1.	ఋణగ్రహీత : **శ్రీమతి అనురాధ బేవర** డి.నెం.14-45-1, మెయిన్ రోడ్, తులసీ నగర్, కానూరు, విజయవాడ-521137 **శ్రీ మణికుమార్ తిరుమని** డి.నెం.14-45-1, మెయిన్ రోడ్, తులసీ నగర్, కానూరు, విజయవాడ-521137 **శ్రీ కుంకులగుంట మహేష్** డి.నెం.42-46-12, లూనా సెంటర్, సింగ్ నగర్, విజయవాడ.	04.11.2019	రూ. 30,02,091/- (అక్షరాల ముప్పై లక్షల నలభై రెండు వేల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)	రూ.21,70,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)	రూ.2,17,000/- (అక్షరాల రెండు లక్షల పదిహేడు వేల రూపాయలు మాత్రమే)	కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట ఎస్ఆర్ఓ పరిధిలో గల, కానూరు గ్రామం వద్ద సర్వే నెం.3/6 లో మొత్తము 321.2 చ॥గ॥లలో 30 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా గల స్థలము అందుగల "సరస్వతి ఎన్‌క్లేవ్" నందలి మొదటి అంతస్తులో గల నివాస ఫ్లాట్ ఎఫ్ఎఫ్2, 750 చ॥అ॥ల బిల్ట్ అప్ ఏరియా, బాల్కని మరియు ఉమ్మడి ఏరియాలతో కలిపి, 140 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావత్తు ఆస్తి. **స్థలం హద్దులు : ఉత్తరం** : బోయిన వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం** : 16.6 అ॥ల వెడల్పు దారి, **తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్, **పడమర** : మల్లిపెద్ది జనలయయ్య గారి ఆస్తి. **ఫ్లాట్ హద్దులు : ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఫ్లాట్ నెం.1 ఉమ్మడి గోడ, **తూర్పు** : ఉమ్మడి వరండా, **పడమర** : ఓపెన్ టు స్కై.
2.	**శ్రీ కొప్పినేని శ్రీనివాసరావు & శ్రీమతి కొప్పినేని కనకదుర్గ,** డి.నెం.61-3/2-8, బాలాజీ నగర్, కొబ్బరితోట, రాణి గారి తోట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521201.	03.06.2019	రూ. 22,26,414/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)	రూ. 17,00,000/- (అక్షరాల పదిహేడు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 1,70,000/- (అక్షరాల ఒక లక్ష డెబ్బై వేల రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-520015, కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం పరిధిలో గల, యనమలకుదురు గ్రామం వద్ద సర్వే నెం.3/4లో మొత్తము 344.75 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలములో 25 చ॥గ॥ల భూమిలో సాంబశివ సామ్రాజ్యం నిలయం నందలి రెండవ అంతస్తు నందు పూర్తిగా నిర్మించబడిన నివాస ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2, 860 చ॥అ॥లు (790 చ॥అ॥లు ప్లింత్ ఏరియా మరియు 70 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియా) తో గల యావత్తు ఆస్తినకు **స్థలం హద్దులు : ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-1, ఈ ఫ్లాట్ యొక్క ఉమ్మడి గోడ, **తూర్పు** : ఉమ్మడి వరండా మరియు లిఫ్టు, **పడమర** : ఓపెన్ టు స్కై.
3.	**శ్రీ ఓగిరాల రాఘవ (అప్లికెంట్) తండ్రి : ఓ. వెంకటేశ్వరరావు** డి.నెం.41-28/1-62, కొర నామయ్య వీధి, రాణిగారి తోట, కృష్ణలంక, విజయవాడ, కృష్ణా జిల్లా-520013 **శ్రీమతి ఓగిరాల శ్రీజ (సహ-దరఖాస్తుదారు) భర్త : ఒ రాఘవ,** డి.నెం.41-28/1-62, కొర నామయ్య వీధి, రాణిగారి తోట, కృష్ణలంక, విజయవాడ, కృష్ణా జిల్లా-520013	05.04.2021	రూ. 35,56,889/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	రూ. 22,10,000/- (అక్షరాల ఇరవై రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,,21,000/- (అక్షరాల రెండు లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్, విజయవాడ కృష్ణా జిల్లా పరిధిలో, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ, ఆర్ ఎస్ నెం.173/4, సబ్ డివిజన్ ఆర్ ఎస్ నెం.173/4బి, డి.నెం.18-800 దగ్గర, శ్రీ సాయి నీలిమ టవర్స్ వద్ద మొత్తము 615 చ॥గ॥ల విస్తీర్ణంలో 38.43 చ॥గ॥లు లేదా 32.131 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేష్యపు వాటా గల స్థలము నందలి గ్రౌండ్ ఫ్లోర్‌లో గల నివాస భూమి మరియు అందుగల నివాస ఫ్లాట్ నెం.1, ప్లింత్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియా 743 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లతో సహా యావత్తు ఆస్తినకు హద్దులు. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : రావిపూడి శివలింగం గారి ఆస్తి, **దక్షిణం** : ఇతరుల ఆస్తి, **పడమర** : 15 అ॥ల వెడల్పు రోడ్, **ఉత్తరం** : జలసూత్రం కాళిదాసు గారి ఆస్తి. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.జిఎఫ్2 ఉమ్మడి గోడ, **దక్షిణం** : ఇతరుల ఆస్తి, **పడమర** : 15 అ॥ల వెడల్పు రోడ్, **ఉత్తరం** : వరండా.

అమ్మకం యొక్క పూర్తి నియమ & నిబంధనల కొరకు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** ఆన్‌లైన్ యొక్క వెబ్‌సైట్ **(www.canfinhomes.com)**. దయచేసి క్రింది లింకును చూడగలరు. **https://www.canfinhomes.com/SearchAuction.aspx**

తేది : 13.03.2023, ప్రదేశం : విజయవాడ సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.,

HDFC BANK

We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73288687	చింతపల్లి శ్రీనివాస్	26-10-21	53000	0473-నెల్లూరు	21-03-2023 3.30 PM
2	73455075	పొట్లూరి సింహాద్రి	19-03-22	30000	0473-నెల్లూరు	21-03-2023 3.30 PM
3	73337658	గండే గోపీనాథ్	06-12-21	30500	0704-కడప	23-03-2023 3.30 PM
4	73185354	మల్కీ షామపర్వీన్	18-08-21	232000	0705-అనంతపూర్	23-03-2023 3.30 PM
5	73582020	అడపాల గిరిధరబాబు	22-06-22	143000	0705-అనంతపూర్	23-03-2023 3.30 PM
6	73686384	దయాలా షాకీర్ హుస్సేన్	01-09-22	51000	0705-అనంతపూర్	23-03-2023 3.30 PM
7	73209274	దయాలా షాకీర్ హుస్సేన్	02-09-21	49000	0705-అనంతపూర్	23-03-2023 3.30 PM
8	73418721	కురగానపల్లి మహమ్మద్ షరీఫ్	16-02-22	22000	0705-అనంతపూర్	23-03-2023 3.30 PM
9	73300718	పోచ మహేశ్వర రెడ్డి	03-11-21	570000	0742-కర్నూలు	21-03-2023 3.30 PM
10	72828496	బి బజారి	14-12-20	33000	0742-కర్నూలు	21-03-2023 3.30 PM
11	73495186	కోటి కృష్ణ మూర్తి	25-04-22	72000	0744-విజయనగరం	23-03-2023 3.30 PM
12	73157748	ఇనోకొల్లు వెంకట కృష్ణారెడ్డి	02-08-21	185000	1023-ఒంగోలు	24-03-2023 3.30 PM
13	73212216	సుధీర్ మండపాటి	03-09-21	53000	1033-చిన్నమిరం	21-03-2023 3.30 PM
14	73404754	దుండి నరసింహ మూర్తి	03-02-22	85000	1243-దాబా గార్డెన్ - విశాఖపట్టణం	21-03-2023 3.30 PM
15	73351373	నల్లబోతుల సైదారావు	17-12-21	29000	1624-పిడుగురాళ్ళ	23-03-2023 3.30 PM
16	73196454	కాకాని వంశీకృష్ణ	25-08-21	125000	2025-రాయదుర్గం	21-03-2023 3.30 PM
17	73032120	కేడిమి నరేష్	06-05-21	124000	2025-రాయదుర్గం	21-03-2023 3.30 PM
18	73776282	జిఆర్ గోపి ప్రసాద్	27-10-22	90000	2025-రాయదుర్గం	21-03-2023 3.30 PM
19	73525009	కాకాని వంశీకృష్ణ	17-05-22	84000	2025-రాయదుర్గం	21-03-2023 3.30 PM
20	73368159	సగిలి దశరథ రామిరెడ్డి	30-12-21	103000	2259-మాచెర్ల	21-03-2023 3.30 PM
21	73221401	అల్లం వెంకట శివారెడ్డి	09-09-21	39100	2259-మాచెర్ల	21-03-2023 3.30 PM
22	72885238	బసిరెడ్డి ముని రెడ్డి	21-01-21	45000	2275-బద్వేల్	23-03-2023 3.30 PM
23	72859312	తిమ్మరాజు టి	04-01-21	130000	2280-కళ్యాణదుర్గ్	24-03-2023 3.30 PM
24	73392065	టి శ్రీధర్	24-01-22	101000	2280-కళ్యాణదుర్గ్	24-03-2023 3.30 PM
25	73725398	సయ్యద్ మహబూబ్ సుభానీ	23-09-22	255200	2367-జగ్గయ్యపేట	21-03-2023 3.30 PM
26	73724369	సయ్యద్ మహబూబ్ సుభానీ	23-09-22	229400	2367-జగ్గయ్యపేట	21-03-2023 3.30 PM
27	73254332	నలదల రామ్ గోపాల్	29-09-21	2651000	2392-చీరాల	24-03-2023 3.30 PM
28	73084417	కిలారి విక్రమ్	18-06-21	46000	2397-సత్తెనపల్లి	24-03-2023 3.30 PM
29	72327008	వల్లూరు కుమారస్వామి	09-12-19	118000	2825-గాంధీ పార్క్-గుంటూరు	23-03-2023 3.30 PM
30	73341285	నూకారపు నాగ శ్రీ	09-12-21	100500	2971-వుయ్యూరు	21-03-2023 3.30 PM
31	73204704	గుంజి నాగేశ్వరావు	31-08-21	170000	3297-అద్దంకి	21-03-2023 3.30 PM
32	73709053	దివి జగదీష్	14-09-22	63000	3991- MVP కాలనీ - విశాఖపట్టణం	21-03-2023 3.30 PM
33	73066607	గండు శేఖర్	07-06-21	151000	4284-వెంకటగిరి	24-03-2023 3.30 PM
34	73579516	గోదుల శేఖర్	21-06-22	92000	4494-డోన్	23-03-2023 3.30 PM
35	73679226	వడ్డె మారెప్ప	26-08-22	60000	4494-డోన్	23-03-2023 3.30 PM
36	73529609	మీగడ మరియన్న	18-05-22	90000	9396-నూనెపల్లి	24-03-2023 3.30 PM
37	73319028	మీగడ మరియన్న	22-11-21	89000	9396-నూనెపల్లి	24-03-2023 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-03-2023

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

అభినందన

ప్రపంచ చలనచిత్ర రంగం ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ పురస్కారం మన తెలుగు సినిమా 'ఆర్‌ఆర్‌ఆర్'ను వరించడం తెలుగు జాతికి గర్వకారణం. విశ్వ సినీ యవనికపై తెలుగు సినిమా సత్తా చాటడం పట్ల తెలుగు వారందరూ సంబరపడుతున్న ఉద్విగ్న క్షణాలివి. ఇండియా సినీ ఇండస్ట్రీ నుంచి ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీకి 'ఆర్‌ఆర్‌ఆర్' మూవీ లోని 'నాటు నాటు' పాట నామినేట్ కాబడి ఆస్కార్ బరిలో నిలిచినప్పుడే అవార్డు ఖాయమని అందరూ ఊహించారు. కోట్లాది మంది ఆకాంక్షలు సాకారమయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురు చూసిన 2023 సంవత్సర ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం సోమవారం అమెరికా లాంస్‌ఏంజిల్స్‌లో జరగ్గా, 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం లోని 'నాటు నాటు' సాంగ్ బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డును సొంతం చేసుకొని అంతర్జాతీయ వేదికపై భారత దేశ జెండాను, తెలుగువారి ఖ్యాతిని ఇనుమడింపజేయడం హర్షణీయం. ఒక ప్రాంతీయ భాషా చిత్రంలోని పాట హాలీవుడ్ సాంగ్స్‌ను తలదన్ని ఆస్కార్‌ను దక్కించుకోవడం భారతీయ సినీ చరిత్రలో మరపురాని ఘట్టం. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించతగ్గ పర్వం.

తెలుగు సినిమాను ఆస్కార్ దాకా తీసికెళ్లడానికి వెనుక 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్ర బృందం చేసిన కృషి, పడ్డ శ్రమ, చూపించిన ధైర్యం, పట్టుదల ఎంతో ఉంది. ఎవరో ఒక్కరి వల్ల సాధ్యం కాలేదు. సమిష్టి శ్రమ ఇందులో దాగుంది. గీత రచయిత చంద్రబోస్, స్వరకల్పన చేసిన కీరవాణి, ఆలపించిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, నర్తించిన ఎన్‌టిఆర్, రామ్‌చరణ్, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, తెరకెక్కించిన దర్శకుడు రాజమౌళి, నిర్మాత డివివి దానయ్య, చిత్ర నిర్మాణం కోసం అహర్నిశలూ పని చేసిన ప్రతి ఒక్కరూ అభినందనీయులు. స్వాతంత్ర్యోద్యమ వీరులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీం మధ్య స్నేహాన్ని చాటిచెప్పే సందర్భంలో 'నాటు నాటు' పాట వస్తుంది. బ్రిటీష్ వలసవాద వ్యతిరేక ఇతివృత్తాన్ని సజీవంగా చిత్రీకరించారు. తెలంగాణ సంస్కృతికి, తెలుగువారి అభిరుచికి తార్కాణంగా నిలిచింది. తెలుగు మట్టి వాసనలను గీత రచయిత చంద్రబోస్ వెలుగులోకి తెచ్చి తెలుగు జానపదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. తిరుగులేని గాన బృందం, ఉర్రూతలూగించే బీట్స్, అదరహో అనిపించే స్టెప్స్ 'నాటు నాటు' పాటను ప్రపంచ సంచలనంగా మార్చేశాయి.

ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డును ప్రవేశపెట్టి 125 సంవత్సరాలు కాగా అవార్డులు గెలుచుకున్న భారతీయుల సంఖ్య చాలా తక్కువ. ఇప్పటి వరకు 17 మంది నామినేట్ కాగా 10 మందికి పురస్కారం దక్కింది. 1957లో తొలిసారి మన దేశం నుంచి హిందీ సినిమా 'మదర్ ఇండియా' ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిలిం కేటగిరిలో నామినేట్ కాబడి స్వల్ప ఓట్ల తేడాతో అవార్డు కోల్పోయింది. అప్పటి నుంచి ఆస్కార్‌కు మన దేశం నుంచి నామినేట్ అవుతున్నప్పటికీ, 1982లో 'గాంధీ' సినిమాకు బెస్ట్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా భాను అత్తైయా మొదటిసారి ఆస్కార్ సాధించారు. ఆర్ట్ ఫిలింలు, జన జీవన ఇతివృత్తాలతో సినిమాలు తీసిన సుప్రసిద్ధ బెంగాలీ చిత్ర దర్శకనిర్మాత సత్యజిత్‌రేకు 1992లో ఆస్కార్ గౌరవ అవార్డు లభించింది. ఇప్పటి వరకు ఆ పురస్కారం అందుకున్న భారతీయుడు ఆయనొక్కరే. 2009లో 'స్లమ్ డాగ్ మిలియనీర్' అనే బ్రిటీష్ సినిమాకు సాంకేతిక విభాగాల్లో పని చేసిన భారతీయులు నలుగురికి ఆస్కార్ దక్కింది. ఆ సినిమాకే సంగీత దర్శకుడు ఎఆర్ రెహ్మాన్‌కు సౌండ్ మిక్సింగ్, మ్యూజిక్ రెండు అవార్డులొచ్చాయి. బెస్ట్ షార్ట్ ఫిలిం కేటగిరీలో గునీత్ మోంగాకు 2019లో ఆస్కార్ వచ్చింది. ఆ తర్వాత ఇప్పుడు ఆర్‌ఆర్‌ఆర్ యూనిట్‌కు, బెస్ట్ షార్ట్ ఫిలిం 'ఎలిఫెంట్ విస్పరర్స్'కు ఆస్కార్ లభించింది. ఉన్నత విలువలతో ఆస్కార్ దక్కేలా పోటీపడి సినిమాలు నిర్మించే విషయంలో భారతీయ చలన చిత్ర రంగం ఇంకా వెనుకనే ఉన్నదన్నది నిర్వివాదాంశం. నయా-ఉదారవాదం వచ్చాక మార్కెటింగ్ సూత్రాలు తప్ప సినిమాలకు మరొక లక్ష్యం ఉండటం లేదు. వినోదం కోసం నిర్మించే సినిమాలను సైతం విద్వేషాలకు వాడుకునే దుర్మార్గం బయలు దేరింది. ప్రస్తుతం దేశాన్ని ఏలుతున్నవారు వారే. వివాదాస్పద 'కాశ్మీర్ ఫైల్స్' మూవీ అందుకు ఉదాహరణ. నేటికీ సినిమా మాధ్యమం సమాజంపై ప్రభావం చూపిస్తోంది. ఉన్నత విలువలు, సాంకేతిక పరిజ్ఞానం, సందేశాత్మక, పురోగామి దిశలో సినిమాలు వస్తేనే సమాజ హితం. ఆస్కార్ సహా మరిన్ని పురస్కారాలను మన దేశ సినిమా, తెలుగు సినిమా సాధించాలని కోరుకుందాం.

మహనీయుల మాట

చౌకగా లభించే శ్రమ శక్తి కోసం పెట్టుబడిదారీ వ్యవస్థ జరిపే అన్వేషణ, దోపిడీల ఫలితంగానే మహిళా సమస్య సృష్టించబడింది. ఈ కారణం చేతనే శ్రామిక మహిళ మన కాలం లోని ఆర్థిక చట్రంలో ఇరుక్కుపోయింది. దీనివల్లనే ఆమె కార్ఖానాల్లోకి, యంత్రాల దగ్గరకు తరమబడింది.

- క్లారా జెట్కిన్,
జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ నేత.

ప్రకృతి వనరులు- సామ్రాజ్యవాదం

ప్రపంచంలో ఆ యా దేశాలు అభివృద్ధి చెందిన స్థాయికి, వాటి స్వాధీనంలో ఉన్న ప్రకృతి వనరులకి మధ్య పొంతన లేదు. అత్యంత అభివృద్ధి చెందిన జి-7 దేశాలనే తీసుకోండి. అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, జపాన్, కెనడా-ప్రపంచంలోని జనాభాలో కేవలం 10 శాతం మాత్రమే ఈ ఏడు దేశాలలో ఉన్నారు. కాని 2020 నాటికి ప్రపంచంలోని నికర సంపదలో 50 శాతం ఈ దేశాలలోనే ఉంది. ప్రపంచ స్థూల ఉత్పత్తిలో ఐదింట రెండు వంతులు ఈ దేశాలలోనే ఉంది. ఈ దేశాల ఆర్థిక శక్తి చూస్తే తిరుగులేనిదే. కాని ప్రకృతి వనరుల రీత్యా చూస్తే ఈ దేశాలు చాలా తక్కువ మొత్తం మాత్రమే కలిగివున్నాయి.

ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమైన ప్రకృతి వనరు ముడి చమురు, సహజవాయువు. ప్రపంచంలో ఉన్న మొత్తం ముడి చమురు, నిల్వల గురించిన అంచనాలు రకరకాలుగా వున్నాయి. కాని నిర్ధారణ అయిన మేరకు ఈ నిల్వలలో జి-7 దేశాల వద్ద 13 శాతం మాత్రమే ఉన్నాయి. అందులో అత్యధికంగా కెనడా దగ్గర 10 శాతం ఉన్నాయి.ఇది అమెరికాకు చెందిన ఇంధన సమాచార నిర్వహణ సంస్థ (ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్) వద్ద ఉన్న సమాచారం. ఇందులో అమెరికా అధీనంలో ఉన్న రాతి చమురు నిల్వలు లెక్కలోకి తీసుకోలేదు. ఆ మాటకొస్తే ఇంకా చాలా దేశాల్లో కూడా ఈ రాతి చమురు నిల్వలను పరిగణనలోకి తీసుకోలేదు. అందుచేత ఆ విషయాన్ని పక్కన పెడితే, ప్రపంచంలో ఉన్న చమురు, నిల్వలలో అత్యధిక భాగం అత్యంత అభివృద్ధి చెందిన దేశాలకు వెలుపలే ఉన్నాయి.

ఇక సహజవాయువు నిల్వల గురించి చూద్దాం. ప్రపంచం మొత్తం మీద 188 లక్షల కోట్ల ఘన మీటర్ల పరిమాణంలో సహజవాయువు నిల్వలు ఉన్నాయి. అందులో జి-7 దేశాల వద్ద కేవలం 8 శాతం మాత్రమే ఉంది. అయితే ఈ దేశాలు చమురు మీద, సహజవాయువు మీద అత్యధికంగా ఆధారపడి వున్నాయి. ఇటీవల ఈ దేశాలలో కొన్ని వేరే ఇంధనాల మీద ఎక్కువగా దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. ఉదాహరణకి: ఫ్రాన్స్ అణు ఇంధనం మీద ఎక్కువ కేంద్రీకరించింది. పర్యావరణానికి ఎదురౌతున్న సమస్యల దృష్ట్యా కూడా ఈ దేశాలు ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు దృష్టి పెంచుతున్నాయి. అయినప్పటికీ, ఈ జి-7 దేశాలు ఇప్పటికీ చమురు, సహజ వాయువుల మీద గణనీయంగా ఆధారపడివున్నాయి. ఆ దేశాల భౌగోళిక పరిధుల్లో మాత్రం ఈ ఇంధనాలు చాలా పరిమితంగా లభ్యం అవుతున్నాయి.

ప్రభాత్ పట్నాయక్

ఇక వ్యవసాయ ఉత్పత్తుల విషయానికి వస్తే ఈ సంపన్న దేశాల ఉత్పత్తి సామర్థ్యం చాలా పరిమితం. ఆ దేశాల్లోని భౌగోళిక పరిస్థితుల కారణంగా ఈ పరిమితులు ఏర్పడ్డాయి. బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవానికి, తద్వారా పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భావానికి బాటలు వేసినది జౌళి పరిశ్రమ. కాని అందుకు కావలసిన పత్తి మాత్రం బ్రిటన్‌లో ఎక్కడా పండదు. మొత్తం కావలసిన పత్తినంతటినీ దిగుమతి చేసుకోవలసిందే. అదే మాదిరిగా సంపన్న పారిశ్రామిక దేశాలన్నీ శీతల ప్రదేశంలోనే ప్రధానంగా ఉన్నందువలన, ఆ దేశాల్లో చాలా రకాల పంటలు పండే అవకాశం లేదు. ఒకవేళ పండినా కావలసినంత పరిమాణంలో పండవు. ఏడాది పొడవునా పండవు. అదే సమశీతోష్ణ, ఉష్ణ దేశాలలోనైతే ఈ పంటలన్నీ ఏడాది పొడవునా, కావలసినంత పరిమాణంలో పండుతాయి. ఆ దేశాలు ఈ పంటలను సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు సరఫరా చేస్తుంటాయి. పానీయాలు, ఆహార ధాన్యాలు, పత్తి తదితర పీచు పదార్థాలు-ఏవి కావాలన్నా సంపన్న పెట్టుబడిదారీ దేశాలు ఈ ఉష్ణ, సమశీతోష్ణ ప్రాంతాలలోని దేశాల మీద ఆధారపడవలసినదే. ఇటీవల కాలంలో ఈ సంపన్న దేశాలు ఆహారధాన్యాల ఉత్పత్తిలో అభివృద్ధి సాధించి మిగులు పంటను ఉత్పత్తి చేయగలుగుతున్నాయి. అదే మిగులును అడ్డం పెట్టుకుని మూడో ప్రపంచ దేశాల మీద ఒత్తిడులు తీసుకువచ్చి, ఆ దేశాలలో ఆహార పంటలు పండించడం మానివేసి, తమకు (సంపన్న దేశాలకు) కావలసిన ఇతర పంటలను పండించి సరఫరా చేయాలని బలవంతం చేస్తున్నాయి.

అత్యంత సంపన్న దేశాలన్నీ చాలా రకాల ముడి సరుకుల కోసం, ఖనిజాల కోసం, వ్యవసాయ ఉత్పత్తుల కోసం తక్కిన ప్రపంచం మీద ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ఆ సరుకులను తక్కువ ధరలకు నిరంతరాయంగా అవి పొందగలగాలి. ఇదే వలసపాలన కాలంలోనైతే అవి ఈ సరుకులను ఏ ధరా చెల్లించకుండానే, కొల్లగొట్టుకుపోగలిగాయి. ఇప్పుడు ఆ వలస విధానం లేదు. కాని సంపన్న దేశాలకు మాత్రం ఆ సరుకుల అవసరం మెండుగా ఉంది. అందుచేత సామ్రాజ్యవాదం తనకు ముడిసరుకులను, ఖనిజాలను అందించే మూడో ప్రపంచ దేశాలలో తనకు అనుకూలంగా వ్యవహరించే ప్రభుత్వాలను నెలకొల్పసాగింది.

మొత్తంగా చూసినప్పుడు అత్యంత సంపన్న దేశాలన్నీ చాలా రకాల ముడి సరుకుల కోసం, ఖనిజాల కోసం, వ్యవసాయ ఉత్పత్తుల కోసం తక్కిన ప్రపంచం మీద ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ఆ సరుకులను తక్కువ ధరలకు నిరంతరాయంగా అవి పొందగలగాలి. ఇదే వలసపాలన కాలంలోనైతే అవి ఈ సరుకులను ఏ ధరా చెల్లించకుండానే, కొల్లగొట్టుకుపోగలిగాయి. ఇప్పుడు ఆ వలస విధానం లేదు. కాని సంపన్న దేశాలకు మాత్రం ఆ సరుకుల అవసరం మెండుగా ఉంది.

అందుచేత సామ్రాజ్యవాదం తనకు ముడిసరుకులను, ఖనిజాలను అందించే మూడో ప్రపంచ దేశాలలో తనకు అనుకూలంగా వ్యవహరించే ప్రభుత్వాలను నెలకొల్పసాగింది. ముఖ్యంగా చమురు ఉత్పత్తి దేశాలలో ఇది ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇక నయా ఉదారవాద విధానాలను అడ్డం పెట్టుకుని మూడో ప్రపంచ దేశాలను రుణ ఉచ్చులోకి లాగి ఆ తర్వాత తమకు అనుకూలంగా ఆ దేశాలు వ్యవహరించే విధంగా వాటిపై వివిధ షరతులను విధించడం సర్వసాధారణం అయిపోయింది. దాని వలన ఆ మూడో ప్రపంచ దేశాలు తమ తమ దేశాల స్వంత ఆర్థిక వ్యవస్థలను కాపాడుకోలేని స్థితిలో పడిపోయాయి. వాణిజ్యంలో సంపన్న దేశాలపై ఆధారపడవలసిన పరిస్థితికి నెట్టబడ్డాయి.

ఈ నయా ఉదారవాద పెత్తనాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేని ప్రభుత్వాలను రకరకాల కుట్రల ద్వారా తొలగించడం కూడా సామ్రాజ్యవాద వ్యూహంలో భాగమే. తన గూఢచారి విభాగం సిఐఎ ద్వారా కుట్రలు పన్ని, తనకు లొంగి వుండని ప్రభుత్వాలను కూలదోయడం, రకరకాల ఆంక్షలను విధించడం ద్వారా ఆ ప్రభుత్వాలను ఇరుకున పెట్టడం వంటి వివిధ రకాల చర్యలకు సామ్రాజ్యవాదం పూనుకుంది. అయితే ఇటీవల కాలంలో సామ్రాజ్యవాద పెత్తనాన్ని ప్రతిఘటిస్తున్న దేశాల సంఖ్య పెరుగుతోంది. అమెరికా ఆంక్షలకు గురవుతున్న దేశాల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ వుండడమే ఈ ప్రతిఘటన పెరుగుతోందనడానికి నిదర్శనం. సామ్రాజ్యవాదం ఆయువు పట్టు ఇక్కడే ఉంది.

ఒకటో, రెండో దేశాల మీద ఆంక్షలు విధించడం అనేది ఎక్కువ ప్రభావం కలిగించగలుగుతుంది. అది సామ్రాజ్యవాదానికి ఉపయోగపడుతుంది. అదే ఆంక్షలకు గురవుతున్న దేశాల సంఖ్య రానురాను పెరుగుతూంటే అది సామ్రాజ్యవాద ఆధిపత్యానికే ముప్పుగా మారుతుంది. ఆంక్షలకు గురవుతున్న దేశాలు తమకు ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితులను తట్టుకోడానికి ఒకదానికి ఒకటి తోడుగా నిలవడం జరుగుతుంది. అప్పుడు ఆంక్షలకు గురి కాకున్నప్పటికీ, తక్కిన మూడో ప్రపంచ దేశాలలో కొన్ని తమ తమ ఆర్థిక అవసరాల రీత్యా ఈ దేశాలతో చేతులు కలపడానికి తయారౌతాయి. అంతే కాదు, ఆంక్షలకు గురవుతున్న దేశాలలో అనేక రకాల వనరులు కలిగివున్న దేశాలు కూడా ఉంటే అప్పుడు ఆంక్షలు సామ్రాజ్యవాదానికే నష్టం కలిగిస్తాయి. ఇటీవల రష్యా మీద విధించిన ఆంక్షల విషయంలో సామ్రాజ్యవాదానికి అదే పరిస్థితి ఎదురైంది.

ఉక్రెయిన్ యుద్ధం కేవలం ఒక ఏడాది క్రితమే ప్రారంభం అయినట్టు, రష్యా వంటి ఒక పెద్ద, బలమైన దేశం తన పొరుగున ఉన్న ఒక చిన్న, బలహీనమైన దేశం ఉక్రెయిన్ మీద దురాక్రమణకు పూనుకున్నందువల్లనే ఆ యుద్ధం ప్రారంభం అయినట్లు పశ్చిమ దేశాల మీడియా చిత్రీకరిస్తోంది. కాని నిజానికి దాదాపు ఒక దశాబ్దం క్రితమే ఉక్రెయిన్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన దేశాధ్యక్షుడు విక్టర్ యానుకోవిచ్‌ను నయా ఉదారవాద శక్తులు సిఐఎ ద్వారా కుట్ర చేసి కూలదోయడంతో ఘర్షణ పరిస్థితులు మొదలయ్యాయి. పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదానికి, రష్యాకు మౌలికంగానే వైరుధ్యం ఉంది. ప్రపంచం మొత్తం మీద ఉన్న సహజవాయువు నిక్షేపాల్లో దాదాపు ఐదో వంతు ఒక్క రష్యాలోనే ఉన్నాయి. దానితోబాటు ప్రపంచంలోని చమురు నిక్షేపాల్లో 5 శాతం వరకూ ఒక్క రష్యా వద్దే ఉన్నాయి. ఇదే కీలకమైన కారణం.

ఉక్రెయిన్ యుద్ధానికి మూలం రష్యాకు, పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదానికి నడుమ ఉన్న ఘర్షణే అని గుర్తించే వ్యాఖ్యాతలు కూడా అదేదో ఏకధృవ ప్రపంచం నుండి బహుళధృవ ప్రపంచంవైపు జరుగుతున్న మార్పులో భాగంగా పరిగణిస్తున్నారు తప్ప రష్యా లోని చమురును, సహజ వాయువు నిల్వల మీద ఆధిపత్యం కోసం సాగుతున్న ఘర్షణగా దీనిని చూడడం లేదు. అటువంటి ఆధిపత్యం కోసం ప్రయత్నం ఎప్పటి నుంచో సాగుతోంది.

బోరిస్ ఎల్సిన్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలో అతని చుట్టూ డజన్లకొద్దీ సిఐఎ మనుషులు ఉండేవారు. అందువలన అతడిని సామ్రాజ్యవాదం తన అదుపులో ఉంచుకోగలిగింది. అదే పుతిన్ వచ్చాక పరిస్థితి మారిపోయింది. పుతిన్ ఇతరత్రా చాలా పొరపాట్లు చేసి వుండొచ్చు. కాని రష్యామీద పశ్చిమ దేశాల పెత్తనానికి మాత్రం ఫుల్‌స్టాప్ పడింది. ఇటీవల ఉక్రెయిన్ పర్యటించిన సందర్భంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్ "ఉక్రెయిన్ యుద్ధం వెనుక తమ అసలు లక్ష్యం రష్యాలో అధికార మార్పిడి" అని మాట జారడం మనకేమీ ఆశ్చర్యం కలిగించదు. పశ్చిమ దేశాలకు లొంగి వుండే ప్రభుత్వం రష్యాలో ఉండాలన్నది సామ్రాజ్యవాదుల కాంక్ష.

ఐతే ఏక కాలంలో అనేక దేశాల మీద ఆంక్షలు విధించడం, అందునా రష్యా వంటి పెద్ద దేశం మీద కూడా ఆంక్షలు విధించడం పశ్చిమ దేశాలకు ఇప్పుడు ప్రాణసంకటంగా మారింది. ఈ ఆంక్షల ప్రభావం ఆంక్షలకు గురైన దేశాలలోని ప్రజానీకం మీద మాత్రమే పడుతోందని అనుకోరాదు. ఆంక్షలు విధిస్తున్న దేశాలలోని శ్రామిక ప్రజల మీద కూడా ఆంక్షల ప్రతికూల ప్రభావం పడుతోంది. రష్యా నుండి సహజ వాయువు దిగుమతులు ఆగిపోవడంతో దానిని ఉపయోగించే సంపన్న దేశాల శ్రామిక ప్రజలు, ముఖ్యంగా యూరప్ దేశాలలోని కార్మికవర్గం, వేలాదిగా రోడ్ల మీదకి వచ్చి యుద్ధానికి వ్యతిరేకంగా, ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారు. 1970 దశకం తర్వాత ఇంత భారీ ప్రదర్శనలు యూరప్ లో ఎన్నడూ జరగలేదు. పైగా ఆంక్షల ప్రభావం వలన రష్యా కరెన్సీ విలువ పడిపోతుందని, అక్కడ ద్రవ్యోల్బణం పెరిగిపోతుందని ఆశించిన అమెరికాకు రివర్స్ అయింది. రూబుల్ విలువ డాలర్‌తో పోల్చుకున్నప్పుడు పెరిగింది. అంతే కాదు, ఆంక్షలు విధించిన దేశాలలో ద్రవ్యోల్బణం ఇప్పుడు పెరిగిపోతోంది. ఇప్పటి పరిస్థితి సామ్రాజ్యవాద ఆధిపత్యానికి పెద్ద సవాలుగా తయారైందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

(స్వేచ్ఛానుసరణ)

సందర్భం

మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహావ్యక్తి



/ నేడు మార్క్స్ వర్ధంతి /

కాలంతో నడిచేవారు కొందరుంటే కాలాన్ని నడిపించేవారు చాలా అరుదుగా వుంటారు. అటువంటి అరుదైన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్. ఇరవయ్యో శతాబ్దిని ఆయన ప్రభావిం చేసినంతగా ఇంకెవరూ ప్రభావితం చేయలేద నడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. ఆయన మరణించి 140 ఏళ్ళు గడిచినా ఇంకా ప్రభావితం చేస్తూనే వున్నాడు. ఆయన చూపిన మార్గంలో కోటాను కోట్ల మంది ప్రజలు పయనిస్తూనే వున్నారు.

అప్పటి వరకు వెనుకబడిన ఐరోపా ఖండంలో ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాలు కొత్త సమాజ నిర్మాణానికి బాటలువేశాయి. పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడిదారుడితోపాటు కార్మికవర్గం పుట్టుకొచ్చింది. భూస్వామ్య యుగంలోని అర్థబానిస జీవితానికి విముక్తి లభిస్తుందని అనుకున్న ఆధునిక మానవుడికి "లాభం" రూపంలో కొత్తరకం దోపిడీకి తెరలేచింది. ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం పిడికిలెత్తి పోరాడింది. పనిగంటల తగ్గింపు, జీవించటానికి సరిపడా వేతనం, మెరుగైన పనిపరిస్థితులు, ప్రజాస్వామిక హక్కుల కోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారీ, భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేశాయి.

1818 మే 5న జర్మనీ లోని "ట్రయర్" నగరంలో కారల్‌మార్క్స్ జన్మించాడు. 17 ఏళ్ళ వయసులో స్కూలు చదువు ముగించిన మార్క్స్ గురించి ప్రోగ్రెస్ రిపోర్టులో ఇలా వుంది. "అతడు చాలా తెలివిగల విద్యార్థి. ప్రాచీన సాహిత్యంలోనూ, జర్మన్ భాషలోనూ, చరిత్ర పాఠాల్లోనూ అత్యంత ప్రతిభ కనబరిచాడు. గణితంలో అమోఘమైన ప్రజ్ఞ చూపాడు." వృత్తి ఎంపికలో యువకుని భావాలు అనే తొలి వ్యాసంలోనే మార్క్స్ "అత్యధిక ప్రజలకు అమిత సంతోషం కలిగించేవాడే నిజమైన అదృష్టవంతుడు" అన్నాడు. ఆ విధంగానే తన జీవిత సర్వస్వాన్ని పీడిత పజల విముక్తి కోసం అంకితం చేశాడు. ఆనాటి యూరప్ ఖండం లోని విప్లవ భావాలను వంటబట్టించుకొని జర్మన్ తత్వవేత్త హెగెల్ శిష్యుడిగా మారాడు. రాబర్ట్ ఓవెన్, సెయింట్ సైమన్ రచనల అధ్యయనంతో సోషలిస్టు భావాలతో ముందడుగు వేశాడు. 1842లో ఎంగెల్సుతో పరిచయం ఏర్పడింది. 1843లో తను ప్రేమించిన జెన్నీ వెస్ట్‌ఫాలెన్‌ను వివాహమాడాడు. కార్మిక వర్గం కోసం నూతన పత్రికను నెలకొల్పేందుకు ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరారు. ఫ్రాన్స్ విప్లవం కార్మిక వర్గానికి ద్రోహం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ "వ్యక్తిగత ఆస్తిపై ఆధారపడిన వ్యవస్థ కార్మికుల శ్రమను దోచుకునే స్వేచ్ఛను మాత్రం పెట్టుబడిదారులకిచ్చింది" అని విశ్లేషించాడు. 1846లో "జర్మన్ భావజాలం" అనే గ్రంథం ద్వారా నూతన సిద్ధాంతమైన "గతితార్కిక భౌతికవాద" సూత్రాలను ప్రతిపాదించాడు.

ప్రవాసుల లీగుతో ప్రారంభించి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘం వరకు అనేక కార్మికవర్గ సంఘటిత సంస్థలను నిర్మించే దానిలో మార్క్స్ ప్రధాన పాత్ర నిర్వహించాడు. ఆయా కాలాల్లో నిర్మించబడిన పోరాటాలన్నింటికీ మార్క్స్ మార్గదర్శిగా నిలిచాడు. చారిత్రక భౌతికవాదం, వర్గపోరాటం, సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ అంతిమంగా "ప్రపంచ కార్మికులారా ఏకం కండు, పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప" అనే పిలుపుతో ముగించిన కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. కార్మిక వర్గానికి వెలుగుబాట చూపింది. యూరప్‌లో జరిగిన అన్ని విప్లవాల్లో పాల్గొనడం ద్వారా వచ్చిన అనుభవం నుండి మార్క్స్, కార్మిక వర్గానికి బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం జరగాలని పిలుపునిచ్చాడు.

జర్మనీలో పుట్టినా యూరప్ లోని అనేక దేశాల నుండి బహిష్కరణకు గురై చివరకు 1849 నుండి లండన్‌లో ప్రవాసిగా జీవితం గడిపాడు. చివరికి 1883 మార్చి 14న శాశ్వతంగా అక్కడే కన్నుమూశాడు. ఆయన సమాధి దగ్గర ఎంగెల్స్ చేసిన ప్రసంగం ఇలా వుంది. "మార్క్స్ తన కాలంలో అందరి కంటె ఎక్కువగా ద్వేషించబడిన, నిందించబడిన వ్యక్తి. ప్రభుత్వాలు నియంతృత్వం, ప్రజాస్వామికం ఏ పేర్లతో వున్నా తమ భూభాగాల నుండి ఆయన్ని బహిష్కరించాయి. బూర్జువాలు, మితవాదులు, అతివాదులు ఆయన మీద నిందలు గుప్పించడానికి పోటీపడ్డారు. మరి ఆయన సైబీరియా నుండి కాలిఫోర్నియా దాకా యూరప్, అమెరికా ఖండాల్లోని సకల భాగాలలోని లక్షోపలక్షల విప్లవ కార్మికుల చేత ప్రేమించబడి, పూజింపబడి, వాళ్ళకు దు:ఖం మిగుల్చుతూ నిష్క్రమించాడు. ఆయనకు చాలా మంది వ్యతిరేకులున్నప్పటికీ వ్యక్తిగత శత్రువు ఒక్కరు కూడా లేరని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఆయన పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. ఆయన కృషి కూడా".

ప్రస్తుత దుర్మార్గపు దోపిడీ వ్యవస్థ సమర్థకులు మార్క్సిజానికి కాలం చెల్లిందని కారుకూతలు కూస్తున్నా, ఇప్పటికీ ప్రపంచంలోని కోట్లాది కార్మికులు, పీడిత తాడిత వర్గాలు, బడుగు బలహీన వర్గాలు తమ విముక్తి కోసం మార్క్సిజం వెలుగులో పోరాడుతున్నాయి. ఒక దశాబ్దంలోనే రెండు పెట్టుబడిదారీ సంక్షోభాలను ప్రపంచం చవిచూస్తున్న ఈ తరుణంలో మార్క్సిజం ప్రాసంగికత మరింత పెరిగింది. సమాజాన్ని ముందుకు నడిపించగల చోదక శక్తి మార్క్సిజమే.

- కారుసాల శ్రీనివాసరావు,
సెల్ : 9490300371

కామెంట్

ప్రతిపక్షమే లేని త్రిపుర కోసం బిజెపి పన్నాగం!

మార్చి రెండవ తేదీన వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాలలో బాగా తక్కువ తేడాతో అయినా బిజెపి త్రిపురలో అధికారానికి వచ్చింది. ఆ ప్రకటన వెలువడింది మొదలు త్రిపురలో భయానక హింసాకాండ సాగుతోంది. పరిస్థితి ఇలా వుంటుందని ముందుగా ఊహించిందే. మార్చి 6 నాటికి, రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి ముఠాలు పాల్పడిన దాడులు, హింసాత్మక సంఘటనలు దాదాపు వెయ్యి వరకు వున్నాయి. సిపిఎం, వామపక్ష సంఘటన, కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులపై భౌతిక దాడులు జరిగాయి. వారి ఇళ్ళను తగలబెట్టారు. పార్టీ కార్యాలయాలను ధ్వంసం చేశారు. అన్నింటికంటే అత్యంత హేయమైన, విషపూరితమైన దాడి ఏమిటంటే ప్రజల జీవనోపాధులను దెబ్బతీయడం. రబ్బరు తోటలు, పంటలను తగలబెట్టడం, వారి ఇ-రిక్షాలను, వాహనాలను తిరగడానికి వీల్లేకుండా ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు.

2018 మార్చిలో జరిగిన ఎన్నికల్లో బిజెపి మొదటిసారిగా అధికారంలోకి వచ్చిన తర్వాత సరిగ్గా ఇదే తరహాలో హింస, భయోత్పాతం చోటు చేసుకుంది. వామపక్షాల కార్యకర్తల కుటుంబాలను బెదిరించడం, బలవంతంగా వసూళ్ళకు పాల్పడడం వంటి చర్యలతో ఐదేళ్ళూ పాలక పార్టీ ఇదే తరహా అణచివేతను కొనసాగించింది. ఈ కాలంలో సిపిఎం సభ్యులు, మద్దతుదారులు 25 మంది హత్యకు గురయ్యారు. ఈసారి, ప్రతిపక్షాలను అణచివేయడానికి అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, వామపక్షాలు, కాంగ్రెస్‌కు కలిపి 35 శాతానికి పైగా ఓట్లు వచ్చాయి. మరోవైపు బిజెపి సీట్లు, ఓట్లు రెండూ కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో తీవ్ర ఆగ్రహం, నిరాశా నిస్పృహలతో బిజెపి ఇంత విచ్చలవిడిగా ఈ దాడులకు పాల్పడినట్లు కనిపిస్తోంది.

ఎన్నికల్లో పాలక పార్టీ గెలిచినప్పటికీ ప్రతిపక్షంపై ఎందుకింత తీవ్రంగా, ఉధృతంగా దాడులకు తెగబడుతోందని త్రిపుర వెలుపల ప్రజలు ప్రశ్నించవచ్చు. ఇక్కడే వర్గ కోణం ముందుకు వస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో మాదిరిగానే, త్రిపురలో కూడా దశాబ్దాల తరబడి సాగించిన ప్రజా ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే కమ్యూనిస్టు ఉద్యమం నిర్మితమైంది. సిపిఎం నిర్మాణాన్ని ధ్వంసం చేయడం, ఆ పార్టీకి మద్దతుగా వున్న ప్రజలను భయకంపితులను చేయడమే లక్ష్యంగా త్రిపురలో అణచివేత, హింస కొనసాగించాలన్నది బిజెపి ప్రణాళికగా వుంది. ఎన్నికల ముందు, ఆ తర్వాత కూడా... కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమంపై ఈ వర్గ దాడి కొనసాగుతోంది. కమ్యూనిస్టు ఉద్యమాన్ని నాశనం చేయాలన్నదే దాని లక్ష్యం.

ఈ నెల 8వ తేదీన రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మాణిక్ సాహా ఈ సంఘటనలపై స్పందించిన తీరును బట్టే ఈ మొత్తం హింసాకాండ వెనుక పాలక పార్టీగా బిజెపి హస్తం వుందనేది స్పష్టమవుతోంది. కొన్ని బాధిత ప్రాంతాల్లో పర్యటించిన తర్వాత, సాహా మాట్లాడుతూ...ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులు, స్వార్థ ప్రయోజనాలు కలిగిన కొంతమంది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో హింసను ప్రేరేపిస్తున్నారని అన్నారు. అంటే ఇక్కడ బిజెపిని అప్రతిష్ట పాల్జేయడానికి సిపిఎం, ఇతర ప్రతిపక్షాల కార్యకర్తలు తమ స్వంత ఇళ్ళకు, దుకాణాలకు, కార్యాలయాలకు తామే నిప్పంటించుకుంటున్నారన్నమాట!

2018కి ముందు తమ హయాంలో సిపిఎం, వామపక్ష సంఘటన కలిసి ప్రతిపక్షాన్ని అణచివేయడానికి ప్రయత్నించాయని దూషణలకు దిగడం మరో ఎత్తుగడ. ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఈ తరహా అసత్యపు ప్రచారానికి పాల్పడ్డారు. త్రిపుర ఎన్నికల ప్రచార సభల్లో ఏవైతే మాట్లాడారో, అవే మాటలు మార్చి 2వ తేదీ సాయంత్రం న్యూఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విజయోత్సవాల్లో కూడా ప్రతిధ్వనించాయి. గతంలో ఒక పార్టీ జెండా మాత్రమే అగర్తలా, ఇతర చోట్ల ఎగరడానికి ఎలా అనుమతించబడిందనేది మోడీ పదే పదే చెప్పారు. మరే ఇతర పార్టీ పతాకమైనా ఎగరేయాలని అనుకునేవారు హింసాత్మక దాడులను ఎదుర్కోనాల్సి వుండేదన్నారు. అలా పాలక పార్టీగా సిపిఎం నియంతృత్వం గురించి బిజెపి పదే పదే మాట్లాడుతున్నదంతా ప్రస్తుత వాస్తవిక పరిస్థితుల ముందు పూర్తిగా తేలిపోయింది.

ఉదాహరణకు వామపక్ష సంఘటన ప్రభుత్వం అధికారంలో వున్నపుడు, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా, రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి జెండాలు, బ్యానర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం అనేకమంది పరిశీలకులను విస్మయపరిచింది. అంతకు ముందు కూడా, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ వున్నపుడు, అగర్తలా చుట్టుపక్కల కాంగ్రెస్ జెండాలు ప్రధానంగా ఎగిరేవి. బిజెపి పాలనలో 2021 నవంబరులో అగర్తలా మున్సిపల్ ఎన్నికలు జరిగినపుడు రిగ్గింగ్ దారుణంగా జరిగింది. 51 సీట్లకు 51 సీట్లూ బిజెపినే గెలుచుకుంది. కానీ 1995 డిసెంబరులో, లెఫ్ట్ ఫ్రంట్ హయాంలో ఎన్నికలు జరిగినపుడు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిల్‌లో మెజారిటీ సంపాదించింది. ఆ తర్వాత కూడా, కార్పొరేషన్‌లో కాంగ్రెస్ గణనీయమైన సంఖ్యలోనే సీట్లు గెలుచుకుంటూ వచ్చింది. తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ 40 శాతానికి పైగా ఓట్లు దక్కించుకుంది.

గత ఐదేళ్ళలో బిజెపి పాలనలో ప్రతిపక్ష పార్టీల హక్కులు పూర్తిగా తిరస్కరించబడ్డాయి. ప్రజాస్వామ్యం, ప్రజాతంత్ర హక్కులు దారుణ అణచివేతకు గురయ్యాయి. ఈ ఐదేళ్ళలో 16 మంది సిపిఎం ఎంఎల్‌ఎలు తాము ఎన్నికైన చోట సాధారణ కార్యకలాపాలు సైతం నిర్వహించలేకపోయారు. ప్రజాప్రతినిధులుగా తమ నియోజక వర్గాల్లో స్వేచ్ఛగా తిరగలేకపోయారంటేనే నిరంకుశ-ఫాసిస్ట్ వ్యవస్థ త్రిపురలో ఎంతలా పాతుకుపోయిందో అంచనా వేయవచ్చు. 2021 సెప్టెంబరులో తన నియోజకవర్గంలో బ్లాక్ స్థాయిలో ప్రజా ప్రదర్శనలో పాల్గొనేందుకు ప్రతిపక్ష నేత మాణిక్ సర్కార్ పట్టుబట్టినపుడు బిజెపి గూండాలు పెద్ద ఎత్తున ప్రతిఘటించారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయంపై దారుణమైన రీతిలో దాడి కూడా జరిగింది.

అణచివేత, బెదిరింపుల పాలన ద్వారా సిపిఎంను, వామపక్ష సంఘటనను ఐదేళ్ళ పాటు నిరంతరాయంగా నిర్వీర్యం చేసేందుకు, బలహీనపరిచేందుకు బిజెపి ప్రయత్నించింది. ఎన్నికలలో తాము పేలవమైన విజయం పొందడానికి ఇదొక ముఖ్యమైన కారణమని బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ కూటమికి బాగా తెలుసు. రెట్టించిన ఉత్సాహంతో తిరిగి వచ్చిన వామపక్షాలు ఎన్నికల ప్రచారంలో ధైర్యంగా పనిచేశాయి. వామపక్షాలు, ప్రతిపక్షంపై ఇప్పటికీ బిజెపి హింసాకాండ కొనసాగుతున్నదంటే అందుకు ఆ పార్టీలో నెలకొన్న భయాలు, అభద్రతా భావాలే కారణమని చెప్పవచ్చు.

తమపై సాగుతున్న హింసాకాండ నుండి తప్పించుకోవడం, ప్రజలతో సంబంధాలను కొనసాగించడ మనే బృహత్తర కర్తవ్యాన్ని సిపిఎం, వామపక్ష సంఘటన చేపట్టాయి. ఈ ప్రయత్నంలో, వాటికి ప్రజాతంత్ర, ప్రగతిశీల, లౌకిక శక్తులన్నిటి మద్దతు, తోడ్పాటు కావాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ప్రజాశక్తి
www.prajasakti.com

పంజాబ్ టెట్ పరీక్ష రద్దు

చండీగఢ్ : ఆదివారం జరిగిన పంజాబ్ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (పిఎస్‌టిఇటి)ను ఆ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ పరీక్ష ప్రశ్నాపత్రం లీకైందనే వార్తల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సోమవారం ప్రకటించారు. ఈ విషయంపై అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. ఈ అంశంలో గురునానక్ దేవ్ యూనివర్సిటీ (జిఎన్‌డియు)కు చెందిన ఇద్దరు ప్రొఫెసర్లను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

జతపత్రం IV
(చూడండి నిబంధన 8(1)
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడంఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HLAPGUN00417548** లో తేదీ **12.12.2022** నాటికి నోటీసులో పేర్కొన్న రూ. **74,47,398.82 (డెబ్బై నాలుగు లక్షల నలభై ఏడు వేల మూడు వందల తొంభై ఎనిమిది రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **పాలవర్తి విజయ వెంకటలక్ష్మి ప్రొప్రైటర్ విజయ మసాలాలు మరియు పాలవర్తి రాము** లను కోరుతూ తేదీ **16.12.2022** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **10.03.2023** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **12.12.2022** నాటికి ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. **74,47,398.82 (డెబ్బై నాలుగు లక్షల నలభై ఏడు వేల మూడు వందల తొంభై ఎనిమిది రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప–సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

187.83 చదరపు గజాల విస్తీర్ణం లేదా 157.05 చదరపు మీటర్ల ఖాళీగా ఉన్న నివాస స్థలంపై అన్ని హక్కులు కలవు, (గుంటూరు నగరం, అరుండల్‌పేట 1వ లైన్) వద్ద ఉన్న గుంటూరు మునిసిపల్ పాత వార్డ్ నంబరు: 3, కొత్త వార్డ్ నం.9, బ్లాక్ నంళ 7, టౌన్ సర్వే నం: 479 డోర్ నెం : 6–1–115/ఏ, 6–1–115, 6–19–115/బి, 6–1–1, 6–1–3, 6–1–5 , 6–1–6, 6–1–7/3, పాత అసెస్‌మెంట్ నం: 11801/ ఏ, 11801/డి ఎన్, 11802/ డి ఎన్, 11803/ డిఎస్, 11804/ డి ఎన్, 11805/ డి ఎన్, 11806/ డి ఎన్, 11807/ డి ఎన్ ప్రకారం నమోదైన న్యూ అసెస్‌మెంట్ నెం: 44285, 44286, 44287, 44288, 44289, 44290, 44291, 44292, మునిసిపల్ పరిమితులలోని ఆస్తి మరియు గుంటూర్ జిల్లా, గుంటూర్ సబ్–డిస్ట్రిక్ట్, గుంటూర్ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో పేర్కొన్న ఆస్థి సరిహద్దులు ఇలా ఉన్నాయి:

తూర్పు : పాలపర్తి రాముని ఆస్తి — పశ్చిమం : మెయిన్ రోడ్
ఉత్తరం : కిడాంబి టవర్స్ — దక్షిణం : అరుండెల్‌పేట్ 1వ లైన్ మునిసిపల్ రోడ్

రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం: 2588/2018 ప్రకారం పాలపర్తి రాము కిడాంబి గోపి కృష్ణనుండి ఆస్తిని కొనుగోలు చేసారు

తేదీ : 10.03.2023 — అధికృత అధికారి
స్థలం : గుంటూరు మరియు ఆంధ్ర ప్రదేశ్ — ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) आन्ध्रा Andhra कार्पोरेशन Corporation
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్‌ని రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ–వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ–వేలం అమ్మకం ద్వారా **ది. 28–03–2023**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేదీ, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ శ్రీనివాస జ్యువెల్లర్స్, ప్రొ॥ సలకపరుపు శైలజ, షాపు నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం. 11–49–70, రజక లైన్, శివాలయం వీధి, 1 టౌన్, విజయవా – 520001. నివాస చిరునామా : డోర్ నెం. 24–1–41, దోనేపూడి వీధి, 3వ లైన్, బావాజీపేట, విజయవాడ – 520003. **2) గొట్టిపుల్ల వెంకట రామచంద్ర,** డోర్ నెం. 150/2, 24 మెయిన్, 8వ క్రాస్, హెచ్.ఎస్.ఆర్. లేఅవుట్ –1, అగర, బెంగుళూరు సౌత్, బెంగుళూరు – 560102

బకాయి మొత్తం : ది. 31–03–2021 నాటికి రూ. 51,95,231.72/– (అక్షరాలా యాభై ఒక్క లక్ష తొంభై ఐదు వేల రెండు వందల ముప్ఫై ఒక్క రూపాయి డెబ్భై రెండు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు :

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, సూరంపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, దగ్గరి డోర్ నెం. 2–172, ఆర్.ఎస్.నెం. 692/4 వద్ద 850.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు : తూర్పు :** గొట్టిపుల్ల సుబ్బారావు గారి ఆస్తి, **పడమర :** రోడ్డు, **దక్షిణం :** గొట్టిపుల్ల బాపయ్య గారి ఆస్తి, **ఉత్తరం :** గొట్టిపుల్ల సుబ్బారావు ఆస్తికి ఆనుకొని ఉమ్మడి డొంక.

రిజర్వు ధర : రూ. 55,25,000/- ధరావత్తు : రూ. 5,52,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ–వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 10-03-2023 — **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయము: మహీంద్రా టవర్స్, పి.కే.కుర్నే చౌక్, వర్లి, ముంబాయి–400 018
రీజనల్ ఆఫీస్ : ఇంటి నెం.54–1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్–5 రోడ్డు, విజయవాడ–520008
ANNEXURE-V
స్వాధీనతా ప్రకటన
(స్థిర ఆస్తి కొరకు)
సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు – 2002 యొక్క రూలు 8(1) చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు 2002 (54/2002) పరిధిలో మెసర్స్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి "MRHFL"గా సూచితమైనది). సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్రా టవర్స్, పి.కె. కర్నేచౌక్, వర్లీ, ముంబాయి–400018, మహారాష్ట్ర – ఇండియా వద్ద తమ రిజిష్టర్డు కార్యాలయం మరియు రీజనల్ ఆఫీస్ : విజయవాడ మరియు బ్రాంచ్ ఆఫీస్ : గుంటూరు వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్సు–2002 రూలు 3తో కూడిన 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు / సహ–రుణ గ్రహీతలు అయిన **1) కాశీవిశ్వనాథ్ ఇదుపులపాటి, 2) శివ పార్వతి ఇదుపులపాటి, 3) కొప్పుల మాధవి** (హామీదారు) లను నోటీసులో తెలిపిన **రూ.12,13,782/– (పన్నెండు లక్షల పదమూడు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ నోటీసు తేది **04 జులై 2022** జారీ చేసినారు. లోను అగ్రిమెంట్ నెం.**XSEMGUN00477155/569202.**

పైన తెలిపిన రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, కనుక పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు యొక్క 8వ రూలుతో కూడిన సదరుచట్టం 14వ విభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **10 మార్చి 2023**న స్వాధీన పరచుకొనినారు.

ప్రత్యేకంగా పైన తెలిపిన రుణగ్రహీతలను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు **మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** అట్టి లావాదేవీలు **రూ.12,13,782/ (పన్నెండు లక్షల పదమూడు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.

చట్టంలోని 13వ విభాగం (8)వ ఉపవిభాగం పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు రుణగ్రహీతకు తగిన సమయం లభించునని సూచించటమైనది.

స్థిర ఆస్తి వివరణ

గుంటూరు జిల్లా, నరసరావు సబ్ ట్రెజరీ ఆఫీస్, ఫిరంగిపురం సబ్ రిజిస్ట్రార్, మేడికొండూరు గ్రామ పంచాయితీ, మేడికొండూరు గ్రామం & మండలం–522436, డి.నెం.315, బ్లాక్ నెం.4, డి.నెం.4–26 లో 30.06 సెంట్లతో ఉన్న ఇంటికి హద్దులు : **తూర్పు:** నెలకుదిటి సాంబశివరావు S/o శేషగిరి రావు గారి ఆస్థి, **దక్షిణం:** నెలకుదిటి ముళ్ల మురయ్య గారి ఇల్లు, **పడమర:** నెలకుదిటి వీరాంజనేయులు & ముళ్ళ మురయ్య గారి ఆస్థి, **ఉత్తరం:** బజార్ రోడ్డు. ఈ సరిహద్దుల పరిధిలో 0.07 సెంట్లు లేదా 337 చదరపు గజాల స్థలం మరియు డాబా ఇల్లు, టైల్డ్ హౌస్.

ప్రదేశం: గుంటూరు — అధీకృత అధికారి
తేది: 10-03-2023 — మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

అప్పు రూ.5,50,650 కోట్లు

- ఒఎంబి రుణాలే రూ.3,04,033 కోట్లు
- గ్యారంటీ రుణాలు రూ.1,18,393 కోట్లు
- నాబార్డు ద్వారా రూ.8,367 కోట్లు
- లెక్కలు తేల్చిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి – అమరావతి

రాష్ట్ర అప్పులు ప్రస్తుతం రూ.5,50,650 కోట్లుగా ఉన్నాయి. ఇందులో బహిరంగ మార్కెట్ రుణాలతోపాటు, కేంద్రం నుంచి తెచ్చిన రుణాలు, ఇతర సంస్థల ద్వారా వచ్చిన రుణాలు, పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చిన గ్యారంటీ రుణాలు కూడా కలిపి ఉన్నాయి. గ్యారంటీ రుణాలు మినహాయిస్తే మిగిలిన రుణాలు జిఎస్‌డిపిలో 33.94 శాతంగా ఉన్నట్లు లెక్క తేలింది. 2014లో ప్రభుత్వ విభజన జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు రుణాల లెక్కలను ప్రభుత్వం ఖరారు చేసినట్లు తెలిసింది.

మొత్తం రుణాల్లో ప్రభుత్వ సెక్యూరిటీలను రిజర్వు బ్యాంకు వద్ద తనఖా పెట్టడం ద్వారా తీసుకున్న బహిరంగ మార్కెట్ రుణాలే రూ.2,04,033 కోట్లుగా ఉన్నట్లు తేలింది. ఈ లెక్కలు ఫిబ్రవరి 14 వరకు కాగా, ప్రస్తుతం మరింత పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న రుణాలు రూ.20,962 కోట్లు, ఇతర సంస్థల నుంచి పథకాల అమలు కోసం తీసుకున్న రుణాలు రూ.18,079 కోట్లు, చిన్న మొత్తాల పొదుపు నుంచి తీసుకున్నవి రూ.8227 కోట్లు, ప్రావిడెంట్ ఫండ్ నుంచి తీసుకున్న రుణాలు రూ.29,236 కోట్లు, డిపాజిట్ల ద్వారా సేకరించిన రుణాలు రూ.51,719 కోట్లుగా ఉన్నట్లు తేలింది.

జిఎస్‌డిపిలో పెరుగుతున్న శాతం

2014 నుంచి జిఎస్‌డిపిలో రుణాల శాతం క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2014–15లో 28.25 శాతంగా ఉన్న రుణం తరువాత కొంత తగ్గుముఖం పట్టగా, 2019–20 నుంచి పెరగడం ప్రారంభించింది. ఆ సంవత్సరం 31.02 శాతానికి చేరుకున్న రుణం మరుసటి ఏడాది 35.53 శాతానికి చేరుకుంది. 2021–22లో 31.46 శాతానికి ఉన్న రుణం, ఈ ఏడాది ఫిబ్రవరికి 33.94 శాతానికి చేరుకుంది.

గ్యారంటీ రుణాల భారమూ ఎక్కువే

పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే గ్యారంటీల ద్వారా వచ్చిన రుణాలు కూడా ప్రస్తుతం రూ.1,18,394 కోట్లుగా ఉన్నాయి. ఈ రుణాల్లో పౌర సరఫరాల సంస్థవే రూ.31 వేల కోట్లకుపైగా ఉండడం గమనార్హం. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మరో రూ.18,115 కోట్ల రుణాలు తీసుకున్నారు. కేవలం రుణాల కోసమే ఏర్పాటుచేసిన ఎపి రాష్ట్రాభివృద్ధి సంస్థ తీసుకున్నవి రూ.22,504 కోట్లు ఉండడం విశేషం. ఇవి కాకుండా నబార్డు ద్వారా వివిధ పథకాలకు మరో రూ.8,367 కోట్లు రుణాలు తీసుకున్నారు.

సంవత్సరాల వారీ రుణ వివరాలు (రూ.కోట్లలో)

సం.	రుణం	జిఎస్‌డిపిలో
2014నాటికి	97,177	---
2014-15	1,48,743	28.25
2015-16	1,69,458	27.78
2016-17	1,94,862	27.97
2017-18	2,23,706	27.83
2018-19	2,57,510	27.59
2019-20	3,01,802	31.02
2020-21	3,50,557	35.53
2021-22	3,78,087	31.46
2022-23	4,32,257	33.94

40 మంది విద్యార్థులకు అస్వస్థత

- పాఠశాల వెలుపల ప్లాస్టిక్ వ్యర్థాలకు నిప్పు

ప్రజాశక్తి – అమలాపురం రూరల్(డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

అస్వస్థతకు గురైన విద్యార్థిని పరామర్శిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం బండారులంకలో విజ్‌డమ్ ప్రయివేటు పాఠశాలలోని 40 మంది విద్యార్థులు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల ప్రహరీ వెలుపల ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తకు కొంతమంది నిప్పంటించారు. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పాఠశాలలోని రెండు, మూడు అంతస్తులకు ఈ పొగ వ్యాపించడంతో ఐదు, ఆరు, ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు చెందిన 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే సిబ్బంది అప్రమత్తమై వారిని హుటాహుటిన బండారులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం 22 మంది కోలుకోవడంతో వారిని డిశ్చార్జి చేశారు. మెరుగైన వైద్యం కోసం మిగతా18 మందిని అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రసుత్తం అందరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. విద్యార్థులు కోలుకున్న తర్వాత ఇంటికి పంపిస్తామన్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను కలెక్టర్ హిమాన్షుశుక్లా పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్యంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరిస్థితిపై ఆరా తీశారు. ఈఘటనపై కేసు నమోదు చేశామని,కారకులను అరెస్ట్ చేసి విచారణ చేపడతామని కలెక్టర్ తెలిపారు.

తిరుపతిలో రీ పోలింగ్ నిర్వహించాలి

- సోము వీర్రాజు డిమాండ్

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనేకచోట్ల వైసిపి అ క్రమాలకు పాల్పడిందని, ఆయా పోలింగ్ బూత్‌లతోపాటు తిరుపతిలో రీ పోలింగ్ నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పోలీసుల సహకారంతో వైసిపి అక్రమాలకు పాల్పడిందని, వీటిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని అన్నారు. తిరుపతిలోని 253, 259, 232 పోలింగ్ బూత్‌లలో రీ పోలింగ్ నిర్వహించాలని కోరారు. ఛాలెంజ్ ఓటును అధికారులు అనుమతించలేదని, వెబ్ వీడియో ద్వారా దర్యాప్తు చేసి రీ పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లిన దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్‌ను చిత్రీకరిస్తున్న జర్నలిస్టు సెల్‌ఫోన్ లాక్కోవడంతో పాటు దురుసుగా ప్రవర్తించిన ఎస్‌ఐ సంపత్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఒంగోలు ఎకెవిడి పాఠశాలలో 69 పోలింగ్ బూత్‌లో బిజెపి ఏజెంట్ జి.సత్యనారాయణను పోలీసులు బూత్‌లోకి రానివ్వకుండా అడ్డుకున్నారని తెలిపారు.

మార్కెట్లకు అమెరికన్ బ్యాంక్‌ల దెబ్బ

- సెన్సెక్స్ 1400 పాయింట్ల క్షీణత

ముంబయి : అమెరికన్ బ్యాంక్‌ల వరుస విఫలం ప్రపంచ మార్కెట్లను కుదేలు చేస్తున్నాయి. అందులోనూ బ్యాంకింగ్ స్టాక్స్‌ను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీలు వరుసగా మూడో రోజూ నష్టాల పాలయ్యాయి. సోమవారం సెషన్‌లో అమ్మకాల ఒత్తిడితో బిఎస్‌ఇ సెన్సెక్స్ 897 పాయింట్లు పతనమై 58,238కి పడిపోయింది. ఇంట్రాడేలో ఈ సూచీ ఏకంగా 1,415 పాయింట్లు పతనమయ్యింది. ఒక్క పూటలోనే మదుపర్ల సంపద రూ.4 లక్షల కోట్లు ఆవిరయ్యింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 259 పాయింట్లు కోల్పోయి 17,154 వద్ద ముగిసింది. నిఫ్టీలో బ్యాంకింగ్ సూచీ 850 పాయింట్ల మేర కోల్పోయింది. ఇండస్‌ఇండ్ బ్యాంక్ 7 శాతం నష్టపోయింది. ఎస్‌బిఐ 3 శాతం విలువ కోల్పోయింది. టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్ సర్వ్, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. సోమవారం అమెరికన్ బ్యాంక్‌లు నష్టాలతోనే ప్రారంభమయ్యాయి. ఈ ప్రభావం మంగళవారం భారత్ సహా ఇతర దేశాల మార్కెట్లపై ప్రతికూలతను పెంచే అవకాశాలున్నాయి.

నూనె గింజల సాగుపై దృష్టి సారించాలి

- ఐఐఓఆర్ సీనియర్ సైంటిస్ట్ అండ్ సీడ్ సెక్షన్ నోడల్ ఆఫీసర్
- డాక్టర్ జె .జవహర్ లాల్

ప్రజాశక్తి – బనగానపల్లె (నంద్యాల)

నూనె గింజల పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని ఐఐఓఆర్ సీనియర్ సైంటిస్ట్ అండ్ సీడ్ సెక్షన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ జె .జవహర్ లాల్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం, భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఈ అండ్ సిఎస్ కార్యదర్శి పి. బాలాజీ అధ్యక్షతన ఆముదం పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జె.జవహర్ లాల్ మాట్లాడుతూ ఆముదం, కుసుమలు, ప్రొద్దుతిరుగుడు, తెల్ల కుసుమలు తదితర రకాల నూనె గింజల పంటలపై ఐఐఓఆర్ చేస్తున్న పరిశోధనల గురించి వివరించారు. ప్లాంట్ బ్రీడర్ క్యాస్టర్ డాక్టర్ లావణ్య మాట్లాడుతూ ఆముదం పంట విత్తన ఉత్పత్తికి సంబంధించిన శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆముదం సాధారణంగా పండిచడం కంటే విత్తనోత్పత్తి ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు సంఘాలుగా ఏర్పడి విత్తనోత్పత్తి చేపట్టాలని సూచించారు. అధిక దిగుబడుల సాధనకు చేయాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పంటల ఉత్పత్తిపై పోషక లోపాల ప్రభావం, భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు.

రసాయన, ఇతర క్రిమిసంహార మందుల వాడకం తగ్గించి, నేరుగా పురుగు లేదా తెగులుకు సంబంధించిన ఒక రకమైన మందునే పిచికారీ చేసి ఖర్చు తగ్గించుకోవాలని తెలిపారు. ఎండు తెగులు, వేరుకుళ్ళు , పొగాకు లద్దె పురుగు, నామాల పురుగు నివారణపై సస్య రక్షణ చర్యలు సూచించారు. కొత్త వంగడాలను వినియోగించి అధిక దిగుబడులు పొందాలని తెలియచేసారు. కార్యక్రమంలో అగ్రోనామిస్ట్ డాక్టర్ సురేష్, ప్లాంట్ బ్రీడర్ అండ్ సీనియర్ సైంటిస్ట్ మంజునాథ్, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌డి ప్రసాద్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ధనలక్ష్మి, శాస్త్రవేత్త సుధాకర్, ఎస్‌హెచ్‌ఈ అండ్ సిఎస్ ఏవో సురేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, రమణయ్య, బాలరాజు, ఆది నారాయణ, రవిగౌడ్, లక్ష్మి ప్రియా, రైతులు పాల్గొన్నారు.

పూర్తి విశ్వాసం, శక్తితో చైనా కొత్త ప్రయాణం

ఎన్‌పిసి ముగింపు సమావేశంలో జిన్‌పింగ్ ప్రసంగం

బీజింగ్ : పూర్తి విశ్వాసం, శక్తితో చైనా కొత్త ప్రయాణం సాగుతుందని నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పిసి) సమావేశాలు వెల్లడించాయి. సోమవారం 14వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పిసి) తొలి సెషన్ ముగింపు సమావేశంలో జిన్‌పింగ్ ప్రసంగించారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సిపిసి), జాతీయ పునరుజ్జీవనం, జాతీయ పునరేకీకరణ, అభివృద్ధి, భద్రతతో అనేక కీలక అంశాలను జిన్‌పింగ్ ప్రస్తావించారు. జిన్‌పింగ్ ప్రసంగం చైనా నూతన ప్రయాణానికి కొత్త శక్తిని, పూర్తి విశ్వాసాన్ని, నిశ్చయతను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. చైనాను సంస్కరణలు, ప్రపంచ పాలనలో చైనా మరింత చురుగ్గా పాల్గొనడానికి, ఎలా దోహదపడుతుందో అర్థం చేసుకోవడానికి జిన్‌పింగ్ ప్రసంగం ఉపయోగపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ తరంలో గొప్ప ఆధునిక సోషలిస్టు దేశాన్ని నిర్మించడం, జాతీయ పునరుజ్జీవనాన్ని ముందుకు తీసుకెళ్లడాన్ని జిన్‌పింగ్ ప్రముఖంగా ప్రస్తావించారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923K12010PIC039179
రిజిస్టర్డు ఆఫీసు: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పోరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి–కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహారాష్ట్ర. ఫోన్ నం.022–66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఒఎఫ్ఐయన్") అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు., సెక్యూరిటైజేషన్ ఆండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ–రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంచనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహ–రుణగ్రహీత/హామీదారుడు పేరు/లోను ఖాతా నంబర్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది & మొత్తం బకాయిలు	స్వాధీనతా నోటీసు తేది
1	మెట్ట జగన్మోహనరావు, మెట్ట స్రవంతి, తోకల పాపారావు/ MO90LALONS000005011138/ విజయవాడ	డో.నం.1–128/2, సర్వే నం.75, మూల్యాంకనం నం.113, వి స్వీర్ రెస్టారెంట్ వద్ద, చెరువు బజార్, అమరావతి రోడ్డు, మల్కాపురం గ్రామం, తుల్లూరు మండలం, పి.ఓ. ఎపిఎస్‌పి కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్–522503	19-12-2022 & Rs.1008576/-	10-03-2023

తేది: 14.03.2023 — సం/– ఆధీకృత అధికారి
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

భౌతిక స్వాధీనత నోటీసు
ICICI Home Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా–కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి–400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి–400059
శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5–37–155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్–522002
ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహ–రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	ఉలంగుల వెంకట నాగేశ్వరరావు (రుణగ్రహీత), ఉల్లంగుల వెంకాయమ్మ (సహ–రుణగ్రహీత) LHGTR00001367404.	డో.నం.30–148/1 చిలకలూరి పేట గుండయ్యగారి తోట, గుంటూరు ఎన్ఎ గుంటూరు–522601. హద్దులు: ఉత్తరం: పాస్టర్ బాబు, దక్షిణం: మున్సిపల్ బజార్, తూర్పు: అన్నపురెడ్డి మాధవి యొక్క ఆస్తి, పడమర: గల్లీ బజార్. స్వాధీనతా తేది: 11–మార్చి–2023.	28-03-2022 Rs. 22,89,654/-	గుంటూరు–బి.
2.	ఉలంగుల వెంకట నాగేశ్వరరావు (రుణగ్రహీత), ఉల్లంగుల వెంకాయమ్మ (సహ–రుణగ్రహీత) LHGTR00001372178	డో.నం.30–148/1 చిలకలూరి పేట గుండయ్యగారి తోట, గుంటూరు ఎన్ఎ గుంటూరు–522601. హద్దులు: ఉత్తరం: పాస్టర్ బాబు, దక్షిణం: మున్సిపల్ బజార్, తూర్పు: అన్నపురెడ్డి మాధవి యొక్క ఆస్తి, పడమర: గల్లీ బజార్. స్వాధీనతా తేది: 11–మార్చి–2023.	28-03-2022 Rs. 76,245/-	గుంటూరు–బి.

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 14 మార్చి, 2023, — ఆధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు — ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) आन्ध्रा Andhra कार्पोरेशन Corporation
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి – 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్‌ని రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ–వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ–వేలం అమ్మకం ద్వారా **ది. 29–03–2023**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి స్పిన్నింగ్ మిల్స్ ప్రై.లి. (ఋణగ్రహీత), శ్రీ గోరంట్ల సుందరరామయ్య (మేనేజింగ్ డైరెక్టర్), డోర్ నెం. 3–13, 5వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఎపి – 522616. **డైరెక్టర్స్ : 2) శ్రీ గోరంట్ల సుందరరామయ్య,** డోర్ నెం. 3–13, 5వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఎపి – 522616. **3) శ్రీమతి గోరంట్ల ఇంద్రాణి,** డోర్ నెం. 3–13, 5వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఎపి – 522616. **4) శ్రీ గోరంట్ల నవీన్ కుమార్ (హామీదారు),** డోర్ నెం. 3–13, 5వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఎపి – 522616.

బకాయి మొత్తం : ది. 31–12–2019 నాటికి రూ. 16,09,80,289.06/– (అక్షరాలా పదహారు కోట్ల తొమ్మిది లక్షల ఎనభై వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయల ఆరు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 (ఐటమ్‌నెం. 1) : శ్రీమతి గోరంట్ల ఇంద్రాణి గారి పేరిట బాపట్ల జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు గ్రామ పంచాయితీ ఏరియా, మార్టూరు గ్రామ డి.నెం. 583/1బి1 వద్ద ఎకరా 0.64 సెంట్లు మరియు డి.నెం. 583/1ఎ5 వద్ద 1.23 సెంట్లు అందలి ఎకరా 0.16 సెంట్లు మరియు రెండు డి.నెంబర్లు కలిపి ఒకటే భూమిగా డి.నెం. 5–6 వద్ద ఎకరా 0.80 సెంట్లు లేదా 3872 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు గోడౌన్. **హద్దులు : ఉత్తరం :** కొనిదెన రోడ్, **దక్షిణం :** గట్టా సూర్యనారాయణ గారి భూమి, **తూర్పు :** గుంటుపల్లి పరసవిది యోగేశ్వరరావు గారి భూమి, **పడమర :** భవాని కాటన్ జిన్నింగ్ మిల్, మార్టూరు కి చెందిన భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 265/1997, తేది : 13–02–1997)

(ఐటమ్‌నెం. 2) : గోరంట్ల సుందరరామయ్య గారి పేరిట బాపట్ల జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు గ్రామ పంచాయితీ ఏరియా, మార్టూరు గ్రామ డి.నెం. 583/1ఎ5 వద్ద ఎకరా 1.23 సెంట్లు అందలి సమీప డి.నెం. 5–6 వద్ద ఎకరా 0.725 సెంట్ల విస్తీర్ణంలోని స్థలము మరియు గోడౌన్. **హద్దులు : ఉత్తరం :** సర్కారు రోడ్డు, **దక్షిణం :** భవాని కాటన్ జిన్నింగ్ మిల్, మార్టూరుకి చెందిన ఆస్తి, **తూర్పు :** భవాని కాటన్ జిన్నింగ్ మిల్, మార్టూరుకి చెందిన ఆస్తి, **పడమర :** చిరుమామిళ్ళ వెంకయ్య మరియు ఇతరుల భూమి, (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 266/1997, తేది : 13–02–1997)

(ఐటమ్‌నెం. 3) : గోరంట్ల సుందరరామయ్య గారి పేరిట బాపట్ల జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు గ్రామ పంచాయితీ ఏరియా, మార్టూరు గ్రామ డి.నెం. 583/1ఎ5 వద్ద ఎకరా 1.23 సెంట్లు అందలి దగ్గరి డి.నెం. 5–6 వద్ద ఎకరా 0.345 సెంట్ల విస్తీర్ణంలోని స్థలము మరియు గోడౌన్. **హద్దులు : ఉత్తరం :** సర్కారు రోడ్డు మరియు విక్రేతలకు చెందిన ఆస్తి కొంత వరకు, **దక్షిణం :** గట్టా సూర్యనారాయణ మరియు ఇతరులకు చెందిన భూమి, **తూర్పు :** గోరంట్ల ఇంద్రాణి గారి భూమి, **పడమర :** చిరుమామిళ్ళ వెంకయ్య మరియు ఇతరుల భూమి, (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 266/1997, తేది : 13–02–1997)

రిజర్వు ధర : రూ. 8,57,52,000/- ధరావత్తు : రూ. 85,75,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 2 (ఐటమ్‌నెం. 1) : మెస్సర్స్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి స్పిన్నింగ్ మిల్ ప్రై.లి. కి చెందిన గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మండలం, కావూరు గ్రామ పంచాయితీ ఏరియా పరిధి, కావూరు గ్రామం, డి.నెం. 460, అసిస్‌మెంట్ నెం. 573, సబ్ డివిజన్ డి.నెం. 460/1 వద్ద ఎకరా 0.35 సెంట్లు లేదా 1694 చ॥గ॥ల స్థలము మరియు మిల్లు. **హద్దులు : ఉత్తరం :** డొంక, **దక్షిణం :** ఎన్.ఎస్.పి. కెనాల్, **తూర్పు :** మార్లపాటి రంగమ్మ గారి భూమి, **పడమర :** శ్రీ ఎస్‌విఎస్ స్పిన్నింగ్ మిల్ ప్రై.లి. కి చెందిన భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 6135/2010, తేది : 15–04–2006)

(ఐటమ్‌నెం. 2) : మెస్సర్స్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి స్పిన్నింగ్ మిల్ ప్రై.లి. కి చెందిన గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మండలం, కావూరు గ్రామ పంచాయితీ ఏరియా పరిధి, కావూరు గ్రామం, డి.నెం. 460, అసిస్‌మెంట్ నెం. 573, సబ్ డివిజన్ డి.నెం. 460/3 వద్ద ఎకరా 0.90 సెంట్లు లేదా 4356 చ॥గ॥ల స్థలము మరియు మిల్లు. **హద్దులు : ఉత్తరం :** ఎన్.ఎస్.పి. కెనాల్, **దక్షిణం :** బేతంచర్ల వెంకట సుబ్బయ్య మరియు ఇతరులకు చెందిన భూమి, **తూర్పు :** మార్లపాటి రంగమ్మ గారి భూమి, **పడమర :** శ్రీ ఎస్‌విఎస్ స్పిన్నింగ్ మిల్ ప్రై.లి. కి చెందిన భూమి.

రిజర్వు ధర : రూ. 50,17,000/- ధరావత్తు : రూ. 5,01,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 3 : శ్రీ గోరంట్ల సుందరరామయ్య గారి పేరిట చెందిన గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, 3వ బ్లాక్, పురుషోత్తమపట్నం గ్రామం, డి.నెం. 131, పాత డోర్ నెం. 3–8/1, కొత్త డోర్ నెం. 3/18, మున్సిపల్ అసిస్‌మెంట్ నెం. 2019 వద్ద 308.25 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు డాబా ఇల్లు. **హద్దులు : ఉత్తరం :** ఈ ఆస్తి ఇంటి గోడకు ఆనుకొని ముంగమూరి వెంకయ్య గారి ఇల్లు – 93.6 అ॥, **దక్షిణం :** కందిమళ్ళ జయమ్మ మరియు నారాయణ మూర్తి గార్లకు చెందిన స్థలము – 93.00 అ॥, **తూర్పు :** మున్సిపల్ బజారు, **పడమర :** ఓ. సామ్రాజ్యం మరియు యశోదమ్మ గార్ల కు చెందిన ఆస్తి – 30.4 అ॥ (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2349/2001, తేది : 04–08–2011)

రిజర్వు ధర : రూ. 1,41,62,000/- ధరావత్తు : రూ. 14,16,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 4 (ఐటమ్ 1) : గోరంట్ల ఇంద్రాణి గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, తక్కెళ్ళపాడు గ్రామం, పంచాయితీ ఏరియా, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం. 56/బి వద్ద ఎకరా 1.07 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయ భూమి. **హద్దులు : తూర్పు :** గోరంట్ల ఇంద్రాణి గారి భూమి, **దక్షిణం :** గోరంట్ల ఇంద్రాణి గారి భూమి, **పడమర :** దేవతి కృష్ణ దీపక్ గారి భూమి, **ఉత్తరం :** యడ్లపల్లి బాల రాయన్ గారి భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 495/2011)

(ఐటమ్ 2) : గోరంట్ల ఇంద్రాణి గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, తక్కెళ్ళపాడు గ్రామం, పంచాయితీ ఏరియా, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం. 56/సి2 వద్ద ఎకరా 2.08 సెంట్లు అందలి ఎకరా 1.58 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయ భూమి. **హద్దులు : తూర్పు :** చిగురుపాటి నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్లా మరియు ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం :** మోపర్తి సత్యనారాయణ మరియు ఇతరులకు చెందిన భూమి, **పడమర :** గోరంట్ల సుందరరామయ్య గారికి చెందిన భూమి కొంత వరకు మరియు గోరంట్ల ఇంద్రాణి కి చెందిన భూమి కొంత వరకు మరియు అత్తోట సీతారామయ్య మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి కొంతవరకు, **ఉత్తరం :** గోరంట్ల సుందరరామయ్య గారికి చెందిన భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 495/2011)

(ఐటమ్ 3) : గోరంట్ల ఇంద్రాణి గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, తక్కెళ్ళపాడు గ్రామం, పంచాయితీ ఏరియా, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం. 59/1 వద్ద ఎకరా 1.98 సెంట్లు అందలి ఎకరా 0.10 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయ భూమి. **హద్దులు : తూర్పు :** గుంటూరు కెనాల్, **దక్షిణం :** షేక్ అబ్దుల్లా మరియు ఇతరులకు చెందిన భూమి, **పడమర :** గోరంట్ల సుందరరామయ్య గారికి చెందిన భూమి, **ఉత్తరం :** హద్దులు లేవు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 495/2011)

(ఐటమ్ 4) : గోరంట్ల ఇంద్రాణి గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, తక్కెళ్ళపాడు గ్రామం, పంచాయితీ ఏరియా, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం. 59/బి వద్ద ఎకరా 4.76 సెంట్లు అందలి ఎకరా 1.03 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయ భూమి. **హద్దులు : తూర్పు :** గోరంట్ల ఇంద్రాణి గారికి చెందిన భూమి, **దక్షిణం :** గోరంట్ల సుందరరామయ్యకి చెందిన భూమి, **పడమర :** మోపర్తి నాగేంద్రమ్మ మరియు ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం :** అత్తోట సీతారామయ్య గారికి చెందిన భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 495/2011)

(ఐటమ్ 5) : గోరంట్ల సుందరరామయ్య గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, తక్కెళ్ళపాడు గ్రామం, పంచాయితీ ఏరియా, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం. 59/బి వద్ద ఎకరా 4.76 సెంట్లు అందలి ఎకరా 1.00 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయ భూమి. **హద్దులు : తూర్పు :** మాలపాటి మర్రెడ్డి గారి భూమి, **దక్షిణం :** మోపర్తి సత్యనారాయణ గారి భూమి, **పడమర :** మోపర్తి సత్యనారాయణ గారి భూమి, **ఉత్తరం :** సొసైటి ద్వారా గుండిగ జోజప్ప కి విక్రియించిన భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4512/2010)

(ఐటమ్ 6) : గోరంట్ల సుందరరామయ్య గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, తక్కెళ్ళపాడు గ్రామం, పంచాయితీ ఏరియా, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం. 59/బి వద్ద ఎకరా 4.76 సెంట్లు అందలి ఎకరా 1.19 సెంట్లు మరియు డి.నెం. 56/సి2 వద్ద ఎకరా 2.08 సెంట్లు అందలి ఎకరా 0.49 సెంట్లు పైన పేర్కొన్న రెండు డి.నెం.లలోని ఒక్కటే ప్లాట్ గా ఎకరా 0.68 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయ భూమి. **హద్దులు : తూర్పు :** గుంటూరు కెనాల్ కి చెందిన కొంత భూమి మరియు మాలపాటి మర్రెడ్డి గారికి విక్రయించిన సొసైటి భూమి, **దక్షిణం :** మాలపాటి మర్రెడ్డి గారికి విక్రయించిన సొసైటి భూమి, **పడమర :** అత్తోట సీతారామయ్య గారి భూమి, **ఉత్తరం :** పాలేటి సాంబయ్య గారికి విక్రయించిన భూమి.

రిజర్వు ధర : రూ. 8,27,77,000/- ధరావత్తు : రూ. 82,77,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ–వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 10-03-2023 — **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

పిళ్లైకి 3 రోజుల కస్టడీ పొడిగింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన అరుణ్ రామచంద్ర పిళ్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కస్టడిని మరో మూడు రోజులు పొడిగించారు. ఇడి కస్టడి సోమవారంతో ముగియడంతో అధికారులు పిళ్లైని మరోసారి రౌస్ అవెన్యూలోని సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. దీంతో న్యాయస్థానం పిళ్లై కస్టడిని మరో మూడు రోజులు పొడిగించింది. ఇదే కేసుకు సంబంధించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను శనివారం విచారించిన ఇడి అధికారులు 16వ తేదీన మళ్లీ విచారణకు రావాలని ఆమెను ఆదేశించారు. అంతకు ముందు రోజే (మార్చి 15న) కవిత ఆడిటర్ బుచ్చిబాబుతో కలిపి పిళ్లైను విచారించారు. కవిత విచారణ రోజు వరకూ పిళ్లై కస్టడి పొడిగించడంతో ఆమెతో కలిపి విచారణ జరిపే అవకాశం ఉంది. మరోవైపు ఇడి తన వద్ద తీసుకున్న వాంగ్మూలాన్ని ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇవ్వాలని పిళ్లై సిబిఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో దీనిపై సోమవారం విచారణ జరిగింది. ఇప్పటికే ఇడి 29 సార్లు పిళ్లైని విచారణకు పిలిచి 11 సార్లు స్టేట్‌మెంట్ రికార్డు చేసిందని ఆయన తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. పిళ్లై ఇప్పటికే ఈ కేసు విచారణకు సహకరించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇతర నిందితులతో కలిపి ప్రశ్నిస్తే... విచారణలో న్యాయవాది కూడా ఉండాలని పిళ్లై తరపున న్యాయవాది కోర్టును కోరారు.

గతవారం కస్టడీతో కలిపి 36 సార్లు పిళ్లై కేసు విచారణకు హాజరయ్యారని చెప్పారు. హోటల్ రికార్డులు చూపించి మద్యం కేసు పిళ్లైకి ఆపాదించాలని చూస్తున్నారని పిళ్లై తరపున న్యాయవాది వాదించారు. కీలక సమయంలో వాంగ్మూలాల ఉపసంహరణ కోసం అప్లికేషన్ దాఖలు చేశారని ఇడి తరపున న్యాయవాది తెలిపారు. పిళ్లై విచారణకు సంబంధించి సిసిటివి ఫుటేజీ, ఆధారాలు కూడా ఉన్నాయన్నారు.

విచారణ సమయంలో పిళ్లైతోపాటు ఆయన న్యాయవాదికి అనుమతి ఇవ్వాలన్న వాదనను వ్యతిరేకించారు. ముడుపుల్లో ప్రధాన సూత్రధారి పిళ్లై అని న్యాయస్థానానికి తెలియజేశారు. పిళ్లై, బుచ్చిబాబు కలిసి మద్యం పాలసీ రూపకల్పనలో భాగస్వాములుగా ఉన్నారని, బుచ్చిబాబు ఇచ్చిన సమాచారం ఆధారంగా పిళ్లైని, బుచ్చిబాబును ప్రశ్నించాల్సి ఉందని ఇడి తెలిపింది. న్యాయవాదుల సమక్షంలో పిఎంఎల్ఎ సెక్షన్ 50 ప్రకారం నిందితుల విచారణ జరగదని పేర్కొంది. బలమైన వ్యక్తిని విచారణకు పిలిచినప్పుడు పిళ్లై తన స్టేట్‌మెంట్ మార్చుకున్నారని కోర్టుకు ఇడి తెలిపింది.

మార్కులెన్ని? ర్యాంకెంత?

- విద్యార్థి కులాన్ని తెలుసుకోవాలనేదే ఉద్దేశం
- ఐఐటి- బాంబేలో అధ్యాపకులు, తోటి విద్యార్థుల తీరు
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇబ్బందికర పరిస్థితులు
- 37శాతం మంది దళిత, ఆదివాసీ స్టూడెంట్స్‌కు ఇదే అనుభవం

విద్యా సంస్థ అంతర్గత సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : భారత్‌లోని ఉన్నత విద్యాసంస్థలనూ కులజాడ్యం వీడటం లేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అక్కడా కుల వివక్షను, అవమానాలను ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అధ్యాపకులు సైతం అదే దారిని అవలంభిస్తున్నారు. ఇందుకు ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఐఐటీ-బాంబేనే ప్రత్యక్ష ఉదాహరణ. ఇక్కడ అధ్యాపకులు, తోటి విద్యార్థులు.. కులాలను తెలుసుకునేందుకు ప్రవేశ పరీక్షల్లో వచ్చిన ర్యాంకులను, వారు సాధించిన మార్కులను అడుగుతున్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అక్కడ తీవ్ర ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఐఐటీ-బాంబే అంతర్గత సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

వాస్తవానికి ఐఐటీ-బాంబే వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో దళిత, ఆదివాసీ విద్యార్థులకు తక్కువ మార్కులు, ర్యాంకులు వచ్చినా ప్రవేశం పొందడానికి రిజర్వేషన్ కింద సంస్థలో సీటు వచ్చే అవకాశాలుంటాయి. దీని ఆధారంగానే ప్రవేశ పరీక్షలో ఎన్ని మార్కులు వచ్చాయి? ర్యాంకు ఎంత? అని ఇతర విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను అడిగిన ఘటనలు క్యాంపస్‌లో చాలా చోటు చేసుకున్నాయని ఈ సర్వేలో తేలింది.

గత నెల దళిత విద్యార్థి ఆత్మహత్య

క్యాంపస్‌లో గతనెల 12న దళిత విద్యార్థి దర్శన్ సోలంకి ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్‌కు చెందిన సోలంకి (18) ఐఐటీ-బాంబేలోని బ్యాచ్‌లర్స్ టెక్నాలజీ (కెమికల్) కోర్సు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి. అయితే, క్యాంపస్‌లో కుల వివక్ష కారణంగానే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని సోలంకి తల్లిదండ్రులు ఆరోపించారు. అనంతరం సోలంకి మరణంపై దర్యాప్తు జరపడానికి ఒక కమిటీ సైతం ఏర్పాటైంది. ఈ ఘటన తర్వాతే క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ సెల్ సేకరించిన పై సమాచారం బహిర్గతమైంది.

ఈ సర్వేను గతేడాది ఫిబ్రవరిలో నిర్వహించారు. అయితే, ఈ సర్వేలో చాలా మంది విద్యార్థులు క్యాంపస్‌లో తాము కుల వివక్షను ఎదుర్కొన్నామని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సెల్.. క్యాంపస్‌లో దళిత, ఆదివాసీ సామాజిక వర్గాలకు చెందిన దాదాపు 2000 మంది విద్యార్థులను సంప్రదించి వారిని పలు ప్రశ్నలు వేసింది. 388 మంది విద్యార్థులు దీనికి స్పందించారు. క్యాంపస్‌లో ఫ్యాకల్టీ సభ్యులు, తోటి విద్యార్థుల నుంచి వివక్షను ఎదుర్కొన్నామని చెప్పారు.

రిజర్వేషన్‌పై జోకులు

పెత్తందారీ కులాలకు చెందిన విద్యార్థులు క్యాంపస్‌లో బహిరంగంగానే కులం, రిజర్వేషన్ వ్యతిరేక జోకులు, మీమ్స్, పాటలు షేర్ చేశారని 93 మంది చెప్పారు. కులానికి సంబంధించిన జోకులు, మీమ్స్ వంటివి అధ్యాపకుల నుంచి సైతం ఎదుర్కొన్నామని విద్యార్థులు వెల్లడించారు. ఇక తమ కులాన్ని తెలుసుకోవాలనే ఉద్దేశంతో తమను ఇంటి పేర్లు అడిగిన సందర్భాలున్నాయని దాదాపు 26 శాతం మంది విద్యార్థులు చెప్పారు.

క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఎదుర్కొంటున్న అవమానకర పరిస్థితులు, కుల వివక్ష గురించి సర్వేకు మాత్రమే పరిమితం కాని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సెల్.. విద్యాసంస్థలో గతేడాది జూన్‌లో ఓపెన్ హౌజ్‌నూ నిర్వహించింది. ఇందులో దళిత, ఆదివాసీ విద్యార్థులు పాల్గొని కుల వివక్ష విషయంలో తాము ఎదుర్కొంటున్న అనుభవాలను వెల్లడించారు. తాను మీనా కులానికి చెందిన విద్యార్థిని కావడంతో తన పేపర్‌ను చెక్ చేయడానికి అధ్యాపకులు ఒకరు నిరాకరించారని ఒక విద్యార్థి తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకున్నారు. కాలేజీకి తొలి రోజుల్లో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో తనను ర్యాంకు, కేటగిరిని అడిగారనీ, ఇది తనను ఇబ్బందికి గురి చేసిందని మరొక విద్యార్థి చెప్పారు.

ఈ పరిస్థితులు ఒక్క ఐఐటీ-బాంబేకు మాత్రమే పరిమితం కాలేదనీ, దేశవ్యాప్తంగా అనేక ఉన్నత విద్యాసంస్థల్లోనూ కుల వివక్షతతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కఠిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది బాధిత విద్యార్థుల చదువుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందనీ, విలువైన విద్యాసంవత్సరాన్ని కోల్పోయేలా చేస్తుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు, కాలేజీ యాజమాన్యాలు పటిష్ట చర్యలు తీసుకొని విద్యార్థులకు ధైర్యాన్ని కల్పించాల్సిన అవసరం ఉన్నదని వారు తెలిపారు.

కోవిడ్ వ్యాక్సిన్లు అందరికీ అందితే 13లక్షల ప్రాణాలు నిలిచేవి

పీపుల్స్ వ్యాక్సిన్ అలయెన్స్ బహిరంగ లేఖ

లండన్ : కోవిడ్ వ్యాక్సిన్లను ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు సమానంగా పంపిణీ చేసినట్లైతే అనేక మరణాలను నివారించగలిగే వారమని పీపుల్స్ వాక్సిన్ అలయెన్స్ పేర్కొంది. ఈ వ్యాక్సిన్లు అందరికీ అందినట్లైతే కోవిడ్ వచ్చిన మొదటి ఏడాదిలోనే కనీసం 13లక్షల మంది జీవితాలను కాపాడేందుకు అవకాశం వుండేదని, అంటే ప్రతి 24 సెకన్లకు ఒకరి మృతిని నివారించగలిగి వుండేవారమని అది తెలిపింది.

కోవిడ్-19ని మహమ్మారిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) ప్రకటించి మూడేళ్లు అయిన సందర్భంగా వందకుపైగా సంస్థలు, నెట్‌వర్క్‌ల సంకీర్ణమైన పీపుల్స్ వ్యాక్సిన్ అలయన్స్ ఈ మేరకు ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. ప్రజలందరికీ వ్యాక్సిన్లు అందుబాటులోకి తెచ్చేందుకు ఈ సంస్థ కృషి చేస్తోంది. లాభాలను, జాతీయవాదాన్ని పక్కకు పెట్టి అంతర్జాతీయంగా వెల్లువెత్తిన స్పందనను కూడా మనం ఈ సందర్భంగా చూశాం. అవసరాన్ని బట్టి పరీక్షలు, చికిత్సలు, వ్యాక్సిన్లను తయారుచేయడానికి బదులుగా, ఔషధ కంపెనీలు వ్యాక్సిన్ డోసులను సంపన్న దేశాలకు ముందుగా విక్రయించడం ద్వారా గరిష్టంగా లాభాలు పొందాయి. కోవిడ్ మహమ్మారి తలెత్తి నాల్గో సంవత్సరంలోకి అడుగిడుతున్నా అనేక వర్ధమాన దేశాలు ఇప్పటికీ అందరికీ అందుబాటులో వుండే చికిత్సలు లేదా పరీక్షలు తీసుకురాలేకపోయాయి. అలాగే నిరుపేదలైన మహిళలు, నల్ల జాతీయులు, తక్కువ, ఒక మోస్తరు ఆదాయం కలిగిన దేశాల్లోని ప్రజలు కోవిడ్ తాలూకు ప్రధాన భారాన్ని మోస్తున్నారని ఆ లేఖ పేర్కొంది. ఈ అసమానతలన్నీ నివారించదగినవే అయినందున, వాటిని నివారించి వున్నట్లైతే ఈ మహమ్మారి వల్ల సంభవించిన ఇంతటి విషాద స్థాయిని తగ్గించడానికి వీలుండేదని లేఖ పేర్కొంది.

డబ్ల్యుహెచ్‌ఓలో కోవిడ్ మహమ్మారిపై ఒప్పందానికి మద్దతునివ్వడం, పేద దేశాల్లో వినూత్నమైన శాస్త్రీయ ఆవిష్కరణ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం, తయారీ సామర్థ్యాన్ని పెంచడం, మేథో సంపత్తి అడ్డంకులను తొలగించడం, భవిష్యత్తులో ఇటువంటి మహమ్మారులు తలెత్తినపుడు మళ్లీ ఇటువంటి మరణాలు, కష్టాలు పునరావృతం కాకుండా సమానంగా అందరికీ చికిత్స అందే ప్రణాళికలు అమలు చేయడంతో సహా అవసరమైన చర్యలన్నీ తీసుకోవాల్సిందిగా ఆ లేఖ ప్రపంచ నేతలను కోరింది.

పోలీస్ అధికారులతో సమీక్షిస్తున్న గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్

అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్టు గుంటూరు జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హాఫీజ్ తెలిపారు. మంగళవారం గవర్నర్ సమావేశాల ప్రారంభం నిమిత్తం వెలగపూడి వస్తున్నందున ఆయన ప్రయాణించే మార్గాల్లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన శాసనసభ పరిసర ప్రాంగణాలను పరిశీలించారు. సమావేశాలు జరుగనున్న దష్ట్యా చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యటించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర విషయాలపై అధికారులతో చర్చించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వెలగపూడిలో జరగనున్న రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గరుడా కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని సిసి కెమెరాలను పరిశీలించారు. విఐపిలు, వివిఐపిలు ప్రయాణించే మార్గాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఏవైనా అవాంతరాలు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి, సభాపతి, రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల ఉన్నతాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చే మార్గాల్లో ఎటువంటి అవాంతరాలూ లేకుండా చూడాలని జిల్లా అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్‌పి సూచించారు. అదనపు ఎస్‌పిలు అనిల్ కుమార్, శ్రీనివాసరావు తుళ్లూరు డిఎస్‌పి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత ఆహారం తిన్న
35 మంది విద్యార్థులకు అస్వస్థత



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

కలుషిత ఆహారం తిని 35 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం పోలవరం బిసి బాలురు వసతిగృహంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలిలా ఉన్నాయి. సోమవారం ఉదయం అల్పాహారంలో భాగంగా వసతి గృహంలోని 88 మంది విద్యార్థులు టమోటా రైస్‌ను తిన్నారు. పది గంటలకు 13 మంది విద్యార్థులకు నీళ్ల విరోచనాలు కావడంతో హుటాహుటిన వసతి గృహ సిబ్బంది టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. మధ్యాహ్నం మరో 15 మంది, సాయంత్రం మరో ఏడుగురికి విరోచనాలు, కడుపులో నొప్పి రావడంతో ఆస్పత్రికి తరలించారు. ఎటువంటి అపాయం లేదని పరీక్షించిన వైద్యులు తెలిపారు. శని, ఆదివారం సెలవు కావడంతో విద్యార్థులు ఇంటి నుంచితెచ్చుకున్న మామిడి కాయలు, చీమచింత బొట్టలు తినడం వల్ల అనారోగ్యం బారిన పడినట్లు వార్డెన్ చెబుతున్నారు.

అదానీ అవినీతిపై
పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఆందోళనలు

భోపాల్: కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బిజెపి అదానీ-హిండెన్‌బర్గ్ అంశంలో అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు పలు రాష్ట్రాల్లో నిరసనకు దిగాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆందోళనకు దిగారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ క్యానన్‌లను ప్రయోగించారు. కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, అస్సాం, జమ్ముకశ్మీర్‌తోపాటు చండీగఢ్‌లో భారీ ర్యాలీలు నిర్వహించింది. అదానీ గ్రూప్ ఆర్థిక అవకతవకలపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌పై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జేపీసీ)తో దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అస్సాం, చండీగఢ్‌లో చలో రాజ్‌భవన్‌కు పిలుపునిచ్చింది. రాజ్‌భవన్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సోమవారం అదానీ అంశాన్ని లేవనెత్తింది. అలాగే దీనిపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ స్థాయిలో నిరసన చేపట్టింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపీలతో కలిసి ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ నుంచి విజయ్ చౌక్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. దేశంలో చట్టబద్ధమైన పాలన లేదని విమర్శించారు.

లాహోర్‌లో వేలాదిమందితో ఇమ్రాన్ ప్రదర్శన

ఇస్లామాబాద్ : పదవీచ్యుతుడైన పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలో లాహోర్‌లో సోమవారం వేలాదిమందితో ప్రదర్శన జరిగింది. మరోవైపు ఇమ్రాన్‌ను అరెస్టు చేయడానికి పోలీసులు ప్రత్యేక హెలికాప్టర్‌లో లాహోర్ చేరుకున్నారు. కాగా అప్పటికే ఇమ్రాన్ తన నివాసం నుండి బయటకు వచ్చేశారు. తోషఖానా కేసులో కోర్టులకు హాజరు కానందుకు, మహిళా మేజిస్ట్రేట్‌ను బెదిరించిన కేసులో ఇమ్రాన్‌పై రెండు నాన్ బెయిలబుల్ అరెస్టు వారంట్లు జారీ అయ్యాయి. అంతకుముందు లాహోర్ జిల్లా యంత్రాంగం పార్టీ నాయకత్వంతో సమావేశమై ర్యాలీ గురించి, దాని మార్గంపై, భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) నేతలెవరూ కూడా న్యాయవ్యవస్థకు లేదా మరే ఇతర సంస్థకు వ్యతిరేకంగా ప్రకటనలు చేయరాదని ఆదేశాలు జారీ చేశారు. ప్రావిన్షియల్ రాజధానిలో బహిరంగ సభలను ప్రభుత్వం నిషేధించిన తర్వాత లాహోర్‌లో శనివారం చేయతలపెట్టిన ప్రతిపాదిత ఎన్నికల ర్యాలీని ఖాన్ సోమవారానికి వాయిదా వేశారు. కాగా, నగరంలో ఏ రాజకీయ కార్యకలాపాలపై నిషేధం లేదని పంజాబ్ తాత్కాలిక ముఖ్యమంత్రి మోహిసిన్ నక్వి చెప్పారు.

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ ముఖేష్ త్రిపాఠి, వైద్యులు

తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం

మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టరు ముఖేష్ త్రిపాఠి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మంగళగిరి ఎయిమ్స్‌లో అన్ని రకాల జబ్బులకూ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నామని ఎయిమ్స్ డైరెక్టరు డాక్టర్ ముఖేష్ త్రిపాఠి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళగిరి ఎయిమ్స్‌లో ఎయిమ్స్ 4వ వార్షికోత్సవం సోమవారం జరిగింది. ఎయిమ్స్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంటు కెవి వంశీకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖేష్ త్రిపాఠి ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంటు వినీత్ థామస్‌తో కలిసి మాట్లాడారు. మంగళగిరి ఎయిమ్స్ 2019 మార్చి 12 నుంచి వైద్యసేవలను అందిస్తోందని తెలిపారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా రోగులు వచ్చి వైద్య సేవలను పొందుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఎయిమ్స్‌లో ఎంబిబిఎస్‌తోపాటు పిజి, నర్సింగ్ కోర్సులు ఉన్నాయని, త్వరలో పారామెడికల్ కోర్సులను ప్రారంభిస్తామని తెలిపారు. 37 డిపార్టుమెంట్లు, 14 సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తున్నామన్నారు. వైద్యపరీక్షలను నిర్వహించేందుకు ఎమ్ఆర్ఐ, సిటి స్కాన్, పెట్‌స్కాన్ వంటి అన్ని సౌకర్యాలూ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నాలుగేళ్ల కాలంలో ఎయిమ్స్‌లో 9,67,192 మంది వైద్య సేవలను పొందారన్నారు. కేన్సర్, ట్రామాకేర్, న్యూరో వంటి హైరిస్క్ విభాగాల్లో మంచి వైద్యం అందుతుందని అన్నారు. కోవిడ్ సమయంలో రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని విస్తృత సేవలు అందించామని తెలిపారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ సేవలను ఎయిమ్స్‌లో అందిస్తు న్నామని అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన వై సుగణ కుమారి మోకాళ్ల నొప్పులకు హైదరాబాద్‌లో రూ.6 లక్షలు ఖర్చవుతుందని ఓ ప్రైవేటు ఆస్పత్రి అంచనా వేస్తే ఎయిమ్స్‌లో కేవలం ఒక ఇంజిక్షన్, రూ.125 ట్యాబ్‌లెట్లతో పూర్తిగా నయం చేశారని అన్నారు. విజయవాడకు చెందిన ఓ టీచర్‌కు కేన్సర్‌ను నయం చేశారని తెలిపారు. కార్పొరేట్ ఆస్పత్రుల కంటే మెరుగైన వైద్యం ఎయిమ్స్‌లో దొరుకుతుందని పలువురు రోగులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టిఎస్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలో అమెరికన్ బ్యాంక్‌లు

- వారంలో మూడు మూత
- తాజాగా సిగ్నేచర్ బ్యాంక్ దివాళా
- కొంపముంచుతున్న క్రిప్టోలు
- హెచ్ఎస్‌బిసి చేతికి ఎస్‌విబి యుకె విభాగం

వాషింగ్టన్ : పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ అమెరికాలో దిగ్గజ ప్రయివేటు బ్యాంక్‌లు కుప్పకూలుతున్నాయి. తాజాగా సిగ్నేచర్ బ్యాంక్ మూత పడింది. దీంతో గడిచిన వారం రోజుల్లోనే సిల్వర్ గేట్ బ్యాంక్, సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి), సిగ్నేచర్ బ్యాంక్‌లు దివాళా తీసినట్లయ్యింది. ఈ పరిణామాలు ప్రపంచ వ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంపై తీవ్ర ఆందోళనలు, భయాలు వ్యక్తం అవుతోన్నాయి. న్యూయార్క్ కేంద్రంగా పని చేస్తోన్న సిగ్నేచర్ బ్యాంక్‌ను మూత వేస్తూ.. తమ స్వాధీనంలోకి తీసుకుంటున్నామని ఆదివారం యుఎస్ ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్ఐడిసి) ప్రకటించింది. సిగ్నేచర్ బ్యాంకులో డిపాజిటర్లు తమ సొమ్ము ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇచ్చామని ఎఫ్ఐడిసి తెలిపింది. ఇందుకోసం తాత్కాలికంగా బ్రిడ్జి బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. కొత్తగా ఏర్పాటు చేసిన బ్రిడ్జి బ్యాంకుకు గ్రేగ్ కార్మికేల్‌ను సిఇఒగా నియమించింది. అమెరికాలో ఆర్థిక సంక్షోభానికి తోడు క్రిప్టో కరెన్సీ డిపాజిట్లతో సంబంధాలు కలిగిన బ్యాంక్‌ల పరపతి దెబ్బతింటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఏమి జరుగుతోంది..!

సిగ్నేచర్ బ్యాంక్ ఎక్కువగా క్రిప్టో డిపాజిట్లను స్వీకరించింది. 2022 డిసెంబర్ ముగింపు నాటికి 110.36 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.9 లక్షల కోట్ల పైగా) ఆస్తులతో పాటు 88.59 బిలియన్ డాలర్ల (రూ.7.30 లక్షల కోట్లు) డిపాజిట్లను కలిగి ఉంది. బ్యాంక్ మొత్తం డిపాజిట్లలో మూడో వంతు క్రిప్టో కరెన్సీ నుంచి వచ్చినవి కావడం గమనార్హం. ఈ బ్యాంక్ వద్ద 16.5 బిలియన్ డాలర్ల విలువ చేసే క్రిప్టో డిపాజిట్లు ఉన్నాయి. ఈ డిపాజిట్లను త్వరలో ఎనిమిది బిలియన్ డాలర్లకు కుదిస్తామని 2022 డిసెంబర్‌లో వెల్లడించింది. కృత్రిమ విలువ కలిగిన క్రిప్టో కరెన్సీల విలువ ఇటీవల భారీగా పతనమయ్యింది. 2018లో ఈ బ్యాంక్ క్రిప్టో ఆస్తుల డిపాజిట్ల విభాగంలోకి ప్రవేశించింది. ఇటీవల ఎఫ్‌టిఎక్స్ క్రిప్టో ఎక్స్చేంజీ 2022 చివరలో దివాలా తీసింది. ఈ కారణంతోనే క్రిప్టోపై అధిక దృష్టి సారించిన సిల్వర్ గేట్ బ్యాంక్ కూడా తన కార్యకలాపాలను రద్దు చేసుకుంటున్నట్లు మార్చి 8న ప్రకటించింది. ఎఫ్‌టిఎక్స్ దివాళాతో సిల్వర్ గేట్ 2022 చివరి త్రైమాసికంలో 1 బిలియన్ డాలర్లు (రూ.8వేల కోట్లు) నష్టాలు చవి చూసింది. సిల్వర్‌గేట్‌కు ఎఫ్‌టిఎక్స్ అతిపెద్ద క్లయింట్‌గా ఉంది. ఎఫ్‌టిఎక్స్ క్రిప్టో ఎక్స్చేంజీ, డిజిటల్ కరెన్సీ ఇన్వెస్టర్లతో ఆయా బ్యాంక్‌లు ఎక్కువగా సంబంధాలు, లావాదేవీలు కలిగి ఉన్నాయి. ఒకప్పుడు బిట్ కాయిన్ విలువ 65వేల డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు ఆ విలువ 18 వేల డాలర్లకు పడిపోయింది. తాజా పరిణామంతో బిట్ కాయిన్ సహా క్రిప్టో కరెన్సీలన్నీ తీవ్ర పతనాన్ని చూడనున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

పటిష్టంగానే ఆర్థిక వ్యవస్థ : బైడెన్

అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. వరుసగా రెండు పెద్ద బ్యాంక్‌లు దివాళా తీయడంతో ఆయన ఈ ప్రకటన చేశారు. ఖాతాదారుల డిపాజిట్లకు డోకా లేదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడటానికే సిగ్నేచర్ బ్యాంకుపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంక్‌ల పతనానికి కారణమైన వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారాలు, పన్ను చెల్లింపుదారులు సహా మొత్తం ఆర్థిక వ్యవస్థను రక్షించేలా నియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని ఆయన తెలిపారు.

రూ.99కే ఎస్‌విబి విక్రయం

కేవలం ఒక్క పౌండ్ (రూ.99కి సమానం)కే ఎస్‌విబి బ్రిటన్ విభాగాన్ని హెచ్ఎస్‌బిసికి అప్పగిస్తూ ఆ దేశ బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నిర్ణయం తీసుకుంది. దివాళా ప్రక్రియలో భాగంగా సులువుగా దీన్ని అప్పగించింది. డిపాజిటర్లకు రక్షణ కల్పించే ఉద్దేశంతో హెచ్ఎస్‌బిసికి విక్రయించినట్లు బ్రిటన్ ట్రెజరీ, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఓ ప్రకటనలో తెలిపాయి. ఈ లావాదేవీలో పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఏమాత్రం వినియోగించలేదని ట్రెజరీ చీఫ్ జెరెమీ హంట్ తెలిపారు. తక్షణమే కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యిందని హెచ్ఎస్‌బిసి తెలిపింది. దీంతో అక్కడి ఎస్‌విబి ఉద్యోగులను ఖాతాదారులను హెచ్ఎస్‌బిసిలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపింది. ఎస్‌విబి యుకె విభాగం వద్ద 5.5 బిలియన్ డాలర్ల రుణాలు, 6.7 బిలియన్ డాలర్ల డిపాజిట్లు ఉన్నాయి. మాంద్యం చాయలకు తోడు బ్యాంక్‌ల దివాళా పరిణామాలు ప్రపంచ వ్యాప్తంగా బ్యాంకింగ్ షేర్లను, స్టాక్ మార్కెట్లను కుప్పకూలేలా చేస్తున్నాయి. 2008 నాటి ప్రపంచ ఆర్థిక సంక్షోభం పునరావృతం అయ్యే ప్రమాదం లేకపోలేదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తీర్పు వెల్లడించేవరకు అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దు

సిబిఐకి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తీర్పు వెల్లడించేవరకు కడప ఎంపి అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని హైకోర్టు సిబిఐని ఆదేశించింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తనపై తీవ్రమైన చర్యలు తీసుకోకుండా సిబిఐని ఆదేశించాలంటూ అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. అవినాష్ విచారణకు సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సిబిఐ అందించింది. పది డాక్యుమెంట్లు, 35 మంది సాక్షుల వాంగ్మూలాలు, కొన్ని ఫొటోలను కోర్టుకు సమర్పించింది. అవినాష్ విచారణను ఆడియో, వీడియో ద్వారా రికార్డు చేస్తున్నట్లు కోర్టు దృష్టికి సిబిఐ తీసుకొచ్చింది. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంలో అవినాష్ పాత్ర ఉందని.. ఆయనపై తీవ్ర చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇవ్వొద్దని హైకోర్టును కోరింది. వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పు వెల్లడించే వరకు అవినాష్‌ను అరెస్టు చేయొద్దని సిబిఐను ఆదేశిస్తూ న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ తీర్పును రిజర్వ్ చేశారు. తదుపరి విచారణపై స్టే ఇవ్వాలన్న పిటిషన్‌పైనా ఉన్నత న్యాయస్థానం తీర్పును కూడా రిజర్వ్ చేశారు. భాస్కర్‌రెడ్డిని విచారణ అంశం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. విచారణ హైదరాబాద్‌కు బదిలీ అయితే కడపకు ఎందుకు పిలిచారని ప్రశ్నించింది. కడపలో విచారణకు తాము పిలవలేదని సిబిఐ కోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తులో ఉండగానే సిబిఐ విచారణపై అవినాష్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడారని సిబిఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లగా.. అవినాష్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

పెట్రో సెస్, ఎక్సైజ్ డ్యూటీగా ఆరేళ్లలో రూ.36,66,174 కోట్లు వసూలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ, సెస్ వల్ల ప్రజల నుంచి గత ఆరేళ్లలో రూ.36,66,174 కోట్లు కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిందని కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022-23 (ఏప్రిల్-డిసెంబర్) వరకు రూ.5,45,002 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. గత ఆరేళ్లలో రూ.36,66,174 కోట్లు వసూలు చేసినట్లు పేర్కొన్నారు.

ఇండియన్ ఆర్మీలో 1,35,743 పోస్టులు ఖాళీ

ఇండియన్ ఆర్మీలో 1,35,743 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023 మార్చి 10 వరకు ఇండియన్ ఆర్మీలో 1,27,673 జెసిఒ, ఆర్ఒ పోస్టులు, 8,070 ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

చట్టం ప్రకారం పోడు భూముల క్రమబద్ధీకరణ

- హైకోర్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోడు భూముల క్రమబద్ధీకరణలో చట్టం ప్రకారం నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పోడు భూములకు పట్టాలివ్వడం చట్ట విరుద్ధమని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభ రెడ్డి దాఖలు చేసిన పిల్‌ను హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. అటవీ హక్కుల చట్టం, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చేందుకు కార్యాచరణ మొదలు పెట్టిందని, దీనిపై స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. స్టే ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయస్థానం.. చట్టం, నిబంధనల ప్రకారం ప్రభుత్వం వ్యవహరించాలని సూచించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను జూన్ 22కు హైకోర్టు వాయిదా వేసింది.

నోబెల్ సాహిత్య బహుమతి విజేత కెంజాబురో ఓయ్ కన్నుమూత

టోక్యో : జపాన్‌కు చెందిన నోబెల్ సాహిత్య బహుమతి విజేత కెంజాబురో ఓయ్ వయసు రీత్యా వచ్చిన అనారోగ్య కారణాలతో ఈ నెల 3న మృతి చెందారు. కెంజాబురో వయసు 88 ఏళ్లు. ఈ విషయాన్ని ప్రచురణకర్త కొడంషా లిమిటెడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. కెంజాబురో 1994లో సాహిత్యంలో నోబెల్ అవార్డు గెలుచుకుని ఈ ఘనత సాధించిన రెండో జపాన్ వ్యక్తిగా నిలిచారు. తన చిన్నతనంలో జపాన్ యుద్ధ అనంతర జ్ఞాపకాలతో చేసిన రచనలతో కెంజాబురో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 1963లో మానసిక వికలాంగుడైన కుమారుడి జననం కూడా కెంజాబురో రచనలపై ప్రభావం చూపింది. మానసిక వికలాంగుడి జననంతో కలిగిన బాధ, చీకటితనం నేపథ్యంలో రచించిన 'ది పర్సనల్ మ్యాటర్' పుస్తకం విమర్శకుల ప్రశంసలు సైతం పొందింది. యుద్ధ నేపథ్యంలో రచించిన 'ది క్యాచ్' పుస్తకం కూడా కెంజాబురోకు మంచి పేరు తెచ్చింది.

అమెరికా గుత్తాధిపత్యం క్షీణిస్తోంది !

- వెనిజులా అధ్యక్షుడు మదురో

కారకస్ : లాటిన్ అమెరికా, కరేబియన్ దీవులు, మిగిలిన ప్రపంచ దేశాల్లో అమెరికా గుత్తాధిపత్యం క్రమంగా క్షీణిస్తోందని వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో పేర్కొన్నారు. కారకస్ నుంచి అర్జెంటీనా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మదురో మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యం చారిత్రక రీతిలో క్షీణిస్తోందని అన్నారు. లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రజలకు మంచి చేయడానికి అమెరికా వద్ద ప్రణాళికలేమీ లేవు. పైగా అది అనుసరించే విధానాలన్నీ వెనుకబడినవి. అయితే, వైట్‌హౌస్ ప్రమోట్ చేసే అతి మితవాద గ్రూపులు ఇంకా విస్తరిస్తున్నాయి. లాటిన్ అమెరికా సమాజాల్లో అసహనాన్ని, విద్వేషాన్ని కలిగించేందుకు ప్రజాస్వామ్య వ్యతిరేక, నిరంకుశవాద, సైద్ధాంతిక ప్రాజెక్టులతో ఈ గ్రూపులు ముందుకు సాగాలని భావిస్తున్నాయని అన్నారు.

క్లిష్టమైన సమయాలను వెనిజులా ప్రతిఘటించగలిగిందని అన్నారు. బహుళ ధ్రువ, బహుళ ధ్రువ ప్రపంచాన్ని, మానవాళికి ఉమ్మడి గమ్యాన్ని నిర్దేశించే దిశగా కృషి చేస్తున్నామని మదురో చెప్పారు. మదురోను నాశనం చేయడం ద్వారా వెనిజులాను, బొలివేరియన్ విప్లవ ప్రాజెక్టును ధ్వంసం చేయవచ్చని, అమెరికా సామ్రాజ్యవాదులు, అతి మితవాద శక్తులు భావిస్తున్నాయని అన్నారు. కానీ, వారు పొరబడుతున్నారని, చాలా పొరపాటుగా అర్థం చేసుకుంటున్నారని మదురో వ్యాఖ్యానించారు.

నేటి నుండి అసెంబ్లీ

(మొదటిపేజి తరువాయి)

చర్చనీయాంశం అవుతోంది. అధికారపక్షంలోనే విపక్ష ఎమ్మెల్యేలు కావడంతో ఏం చర్చిస్తారనేది తెలియాల్సి ఉంది. తన నియోజకవర్గానికి గతంలో ఇస్తానన్న నిధులు ఇవ్వలేదని, పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయని, వాటిపై ప్రశ్నిస్తానని కోటంరెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఆనం, కోటంరెడ్డి గతంలో కూర్చున్నచోటే కూర్చుంటారా లేదా ప్రత్యేకంగా కూర్చుంటారా అనే అంశంపైనా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం అసెంబ్లీ పది పని దినాలు జరుగుతుందని తెలిసింది. మంగళవారం జరిగే బిఎసిలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

నాసిక్ నుంచి ముంబయి వరకు

10 వేల మందితో కిసాన్ లాంగ్ మార్చ్

నాసిక్ : 10 వేల మందితో నాసిక్ నుంచి ముంబయి వరకూ సాగే కిసాన్ లాంగ్ మార్చ్‌ను సోమవారం ఎఐకెఎస్ ప్రారంభించింది. ఉల్లిపాయలకు క్వింటాల్‌కు రూ.2000 మద్దతు ధర ప్రకటించాలని, పత్తి, సోయాబీన్, పచ్చి మిర్చి, పాలు, పప్పు ధాన్యాల ఉత్పత్తులకు లాభదాయక ధర ప్రకటించాలని ఇటువంటి 17 డిమాండ్లతో కూడిన చార్టర్‌ను అది ముందుకు తెచ్చింది. రైతుల రుణమాఫీ, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లుల రద్దు, వ్యవసాయానికి 12 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని, అకాల వర్షాలు, ఇతర ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన పంటలకు ప్రభుత్వం, బీమా కంపెనీలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆ డిమాండ్ల చార్టర్ కోరుతున్నది. ఇప్పటికే సాగులోఉన్న అటవీ భూములు, పచ్చిక బయళ్లు, దేవాలయ, ఇనాం, వక్ఫ్, బినామీ భూములను సాగుదార్ల పేరుతో పట్టాలు ఇవ్వాలని మార్చ్ డిమాండ్ చేస్తోంది. పిఎం హౌసింగ్ స్కీమ్ సబ్సిడీని రూ. 1.40 లక్షల నుంచి రూ 5 లక్షలకు పెంచాలని, కొత్తగా సర్వే నిర్వహించి దరఖాస్తు దారుల పేర్లను 'డి' లిస్టులో ఉంచాలని, ఒక వేళ తప్పనిసరి పరిస్థితుల్లో భూ సేకరణ చేయాల్సి వస్తే కేరళ ఫార్ములా ప్రకారం పరిహారం ఇవ్వాలని మార్చ్ డిమాండ్ చేస్తోంది. వయోజన, ప్రత్యేక పింఛన్‌ను నెలకు రూ. 4 వేలకు పెంచాలని, 2005 తరువాత చేరిన ప్రభుత్వోద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, ఎయిడెడ్ పాఠశాలలకు 100 శాతం నిధులు ఇవ్వాలని, ప్రభుత్వ పోస్టుల్లో ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులు, స్కీమ్ వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల్లో బోగస్ ఆదివాసీలను తొలగించి, వారి స్థానంలో నిజమైన ఆదివాసీలను నియమించాలని ఎఐకెఎస్ మార్చ్ డిమాండ్ చేసింది. ఈ మార్చ్‌కు ఎఐకెఎస్ అఖిల భారత అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ నర్కర్, కేంద్ర కమిటీ సభ్యులు జెపి గవిత్, ఐద్వా అఖిల భారత ప్రధాన కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు మరియం ధావలే, ఎఐకెఎస్ రాష్ట్ర కార్యదర్శి అజిత్ నవాలే నేతృత్వం వహిస్తున్నారు.

లాంగ్‌మార్చ్ నిర్వహిస్తున్న రైతులు

నకిలీ వీడియోల సూత్రధారి కోసం గాలింపు

పాట్నా : తమిళనాడులో బీహార్‌కు చెందిన వలస కార్మికులపై దాడులు జరిగినట్లు సోషల్ మీడియాలో మార్ఫింగ్ వీడియోలు వ్యాప్తి చేసిన ఘటనలో కీలక సూత్రధారి మనీష్ కశ్యప్‌ను పట్టుకునేందుకు బీహార్ పోలీసులోని ఆర్థిక నేరాల విభాగం (ఇఒయు) మమ్మరంగా ప్రయత్నం చేస్తోంది. మనీష్ కశ్యప్ కోసం బీహార్‌లోనూ, ఉత్తర భారత్‌లోని ఇతర రాష్ట్రాల్లోనూ గాలింపు చర్యలు చేపట్టింది. తమిళనాడులో బీహార్ వలస కార్మికులపై దాడులు జరిగినట్లు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఉపముఖ్యమంత్రి తేజస్వీ ప్రసాద్ యాదవ్‌లను బీహారీల వ్యతిరేకులుగా ప్రచారం చేయడానికి బిజెపి ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న బీహార్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయంపై అలజడి సృష్టించడానికి ప్రతిపక్ష బిజెపి యత్నించింది. ఈ విషయంపై ప్రత్యేక చర్చకు స్పీకర్ అవధ్ బిహారీ చౌదరి నిరాకరించడంతో బిజెపి వాకౌట్ చేసింది.

సోషల్ మీడియాలో చలామణీ అవుతున్న వీడియోలు కల్పితమైనవి, నకిలీగా ఇఒయు విచారణలో తేలింది. బీహార్ వలస కార్మికులు నుదుటి గాయాలతో ఉన్న వీడియోల్లో ఒకదానిని పాట్నాలోని జక్కన్‌పూర్ ప్రాంతంలోని బెంగాలీ కాలనీలోనే చిత్రీకరించినట్లు గుర్తించారు. దీనిని ఈ నెల 6న షూట్ చేసి, ఈ నెల 8న సోషల్ మీడియాలో పోస్టు చేశారు. తమిళనాడులో ఈ దాడి జరిగినట్లుగా ప్రచారం చేశారు. ఈ నకిలీ వీడియో బీహార్ వలస కార్మికుల్లో భయాందోళనలు సృష్టించింది. దీంతో వారు తమిళనాడు నుంచి తిరిగి రావడం ప్రారంభించారు. ఈ విషయంపై ఇఒయు పోలీసు సూపరింటెండెంట్ సుశీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ 'మేం ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసిన అన్ని కేసుల్లో దర్యాప్తు సాగుతోంది. కీలక సూత్రధారి మనీష్ కశ్యప్‌ను పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. అలాగే సోషల్ మీడియాలో పోస్టు చేసిన మరో 26 లింక్‌లను కూడా గుర్తించాం. వాటిపై కూడా విచారణ చేస్తాం. ఇప్పటి వరకూ మొత్తంగా మూడు కేసులు నమోదు కాగా, తొమ్మిది మందిపై కేసులు నమోదు చేశాం. మూడు కేసుల్లోనూ మనీష్ కశ్యప్ పేరు ఉంది' అని చెప్పారు. ఇప్పటి వరకూ అమన్ కుమార్, రాకేష్ తివారీ, రంజన్ కుమార్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఒక వీడియోలో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌పై మనీష్ కశ్యప్ విమర్శలు చేస్తున్న దృశ్యం ఉంది.

వన్ ర్యాంక్ -వన్ పెన్షన్‌పై

ఉత్తర్వులు వెనక్కి తీసుకోండి

- కేంద్రానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం మండిపడింది. వన్ ర్యాంక్-వన్ పెన్షన్ బకాయిల చెల్లింపులపై రక్షణ మంత్రిత్వశాఖ సమాచారం ఇవ్వడంపై కేంద్రానికి మొట్టికాయలు వేస్తూ చీవాట్లు పెట్టింది. పెన్షన్ విధానంలో ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా రక్షణ మంత్రిత్వ శాఖ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుందంటూ సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జేబీ పార్థివాలాతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

తమ పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న సుమారు నాలుగు లక్షల మంది రిటైర్డ్ రక్షణ సిబ్బంది మరణించడం 'విచారకరం' అని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. వన్ నేషన్-వన్ పెన్షన్‌ని నాలుగు వాయిదాల్లో చెల్లించాలని జనవరి 20న జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రక్షణ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. రక్షణ మంత్రిత్వ శాఖ జనవరి 20న ఇచ్చిన సమాచారం తమ తీర్పుకు పూర్తిగా విరుద్ధమని, నాలుగు విడతల్లో బకాయిలు చెల్లిస్తామని ఏకపక్షంగా చెప్పడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది. రక్షణ మంత్రిత్వశాఖ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకోలేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. మాజీ సైనికులకు బకాయిలు ఉన్న వన్ ర్యాంక్ - వన్ పెన్షన్ బకాయిలను ఒకే విడతలో చెల్లించామని, పూర్తిగా చెల్లించేందుకు మరికొంత సమయం కావాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు బకాయిల చెల్లింపుపై తొలుత జారీ చేసిన జనవరి 20 నాటి నోటిఫికేషన్‌ను ఉప సంహరించుకోవాలని, ఆ తర్వాత దరఖాస్తును పరిశీలిస్తామని చెప్పింది. చెల్లింపు ప్రక్రియ కోసం అనుసరించాల్సిన పద్ధతులు, ప్రాధాన్యానికి సంబంధించి వివరాల నోట్‌ను సిద్ధం చేయాలని ఆదేశించింది. ఏదో ఒక రకమైన వర్గీకరణ ఉండాలని, వద్ధులకు మొదట బకాయిలు చెల్లించాలని తాము కోరుకుంటున్నామని ధర్మాసనం పేర్కొంది. ఒఆర్ఒపి చెల్లింపులు, పంపిణీ యొక్క ప్రాధాన్యత (అంటే వితంతువులు, రిటైర్డ్ అయిన వయసులో పెద్దవారు..) విధి విధానాలను కూడా నివేదికలో వివరించాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది.

తమ్ముడికి బదులు అన్న ఓటింగ్

- విమానంలో వచ్చినా దక్కని ఓటు
- సమయమున్నా పోలింగ్ కేంద్రానికి తాళాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పట్టభద్రుల ఎన్నికల్లో నంద్యాల జిల్లా పైడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 306 పోలింగ్ కేంద్రంలో ముచ్చుమర్రి గ్రామానికి చెందిన బాలకృష్ణ దొంగ ఓటువేసేందుకు వచ్చారు. ఏజెంటు గమనించి పిఒ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయనను విచారించారు. తన తమ్ముడి ఓటు వేసేందుకు వచ్చానని తెలిపారు. పోలీసులు బాలకృష్ణను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సత్యసాయి జిల్లా హిందూపురానికి చెందిన తేజరెడ్డి అనే వ్యక్తి ఓటు వేయడానికి హైదరాబాద్ నుంచి విమానంలో వచ్చారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లగా తన ఓటు లేకపోవడంతో వెనుదిరిగారు. విశాఖలోని సాగర్‌నగర్ బూత్ నెంబర్ 289లో ఇద్దరు ఉపాధ్యాయుల ఓట్లు కనిపించకపోవడంతో వారు నిరాశతో వెనుదిరిగారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం పోలింగ్ కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటల సమయంలో పోలింగ్ అధికారి వచ్చి గేట్లకు తాళం వేయించారు. అదే సమయంలో ఒక మహిళా ఓటరు ఓటు వేయడానికి రాగా లోపలకు అనుమతించలేదు. ఇంకా ఐదు నిమిషాలు సమయం ఉన్నా ముందుగానే గేట్లు వేశారని టిడిపికి చెందిన రాజాన నానాజీ, కూనిశెట్టి రమణ తదితరులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. అయినా అనుమతించకపోవడంతో చేసేది లేక వెనుదిరిగారు.

విజయనగరంలో 33 ఓట్లు గల్లంతు

విజయనగరంలోని కస్పా హైస్కూలు పోలింగ్ కేంద్రంలో 33 ఓట్లు గల్లంతయ్యాయి. బూతు నెంబరు 128 ఎలో సీరియల్ నెంబరు 1755లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్ ఓటు ఉంది. తీరా ఆయన ఓటు వేసేందుకు కేంద్రంలోకి వెళ్లేసరికి ఓటరు జాబితాలో పేరు ఎదురుగా డిలిట్ అని స్టాంప్ వేసి ఉండడంతో ఆయనకు ఓటు ఇచ్చేందుకు అధికారులు నిరాకరించారు. తనకు ఛాలెంజింగ్ ఓటు అయినా ఇవ్వాలని కోరారు. ఆ సమయంలో పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన డెప్యూటీ కలెక్టర్ శ్రీకర్‌ను, తహశీల్దార్ బంగార్రాజును నిలదీశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు రాసి పంపించామని, సాయంత్రం లోపు ఓటు హక్కు కల్పిస్తామని వారు నమ్మ బలికారు. సాయంత్రం వరకు వేచి ఉన్నా..చివరకు ఏమీ చేయలేమని అధికారులు చేతులెత్తేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వి.ఆనందరావు కస్పా హైస్కూలు కేంద్రంలో ఓటు వేసేందుకు రాగా, ఆయన ఓటును ఎవరో వేయడంతో నిరాశతో ఎదురు తిరిగారు. ఇలా ఈ ఒక్క కేంద్రంలోనే 33 మంది ఓట్లు గల్లంతయ్యాయి.

విశ్వవేదికపై 'నాటు నాటు'

(మొదటిపేజి తరువాయి)

దేశ వ్యాప్తంగా సినీ రంగానికి చెందిన వారితో పాటు సాధారణ ప్రజానీకం కూడా ఈ అవార్డు ప్రకటన కోసం ఎదురుచూశారు. అవార్డుల బహూకరణ జరిగిన డాల్బీ థియేటర్‌లోనూ ఇదే పరిస్థితి. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డు ప్రకటనకు ముందే స్థానిక కళాకారులతో కలిసి నాటు నాటు పాటను గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలు ఆస్కార్ వేదికపై అద్భుతంగా ఆలాపించారు. థియేటర్‌లో ఉన్న వారందరు లేచి నిలబడి 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు. ఆడియన్స్‌లో కూర్చున్న కీరవాణి, జూనియర్ ఎన్‌టిఆర్, రామ్‌చరణ్‌లు ఆద్యంతం ఈ ప్రదర్శనను తిలకించారు. ఆ తరువాత కాసేపటికే బెస్ట్ ఒరిజనల్ సాంగ్ అవార్డు ఆర్ఆర్ఆర్ సినిమాలోని ఈ పాటకే దక్కినట్టు ప్రకటించడంతో థియేటర్ కరతాళధ్వనులతో మారుమ్రోగింది. థియేటర్‌లోని రాజమౌళి బృందంతో పాటు, దేశ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. "అప్లాజ్ (టెల్ ఇట్ లైక్ ఎ వుమెన్), లిఫ్ట్ మి అప్ (బ్లాక్ పాంథర్ : వకాండా ఫెరవర్), దిసీజ్ ఎ లైఫ్ (ఎవ్రీ థింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), హోల్డ్ మై హ్యాండ్" (టాప్‌గన్ మావెరిక్) పాటలను వెనక్కి నెట్టి నాటు నాటు పాట అవార్డును సొంతం చేసుకుంది. అవార్డును స్వీకరిస్తూ మాట్లాడిన కీరవాణి తమ అవార్డును జాతికి అంకితం చేశారు. 1970ల్లో వచ్చిన కార్పెంటర్స్ పాట ట్యూన్‌లో తన ఆనందాన్ని తెలియచేస్తూ ప్రసంగించారు. "ఆ పాట వింటూ పెరిగిన నేను ఈనాడు ఆస్కార్‌తో వున్నాను. ఆర్ఆర్ఆర్ గెలవాలి... ప్రతి ఒక్క భారతీయుడు గర్వపడాలి....ప్రపంచంలోనే అత్యున్నత శిఖరాలపై నన్నుంచాలి...ఇదొక్కటే నా మదిలో, రాజమౌళి, మా కుటుంబాల మనస్సుల్లో వున్న ఒకే ఒక్క కల, అది నేడు సాకారమైంది." అంటూ ఆయన ఆలాపించారు.

ప్రశంసల వెల్లువ

ఆస్కార్ వేదికపై సత్తా చాటిన భారత సినీ రంగ ప్రముఖులకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీ, రాజ్‌నాథ్ సింగ్, అరవింద్ కేజ్రివాల్ సహా పలువురు రాజకీయ నేతలు, షారుఖ్‌ఖాన్ సహా పలువురు సినీరంగ ప్రముఖులు ఆర్ఆర్ఆర్ బృందానికి, ఉత్తమ షార్ట్ ఫిలిం కేటగిరీలో అవార్డు గెలుచుకున్న ది ఎలిఫెంట్ విష్పరర్స్ బృందానికి అభినందనలు తెలియచేశారు.

భారతదేశానికి రెండు ఆస్కార్లు సాధించిన బృందాలకు అభినందనలు అంటూ మోడీ ట్వీట్ చేశారు. "అసాధారణం, నాటు నాటు పాటకు వచ్చిన ప్రజాదరణ అద్వితీయం. అంతర్జాతీయం. రాబోయే కాలంలో అందరూ గుర్తుంచుకునే పాటగా వుండిపోతుంది. కీరవాణి, చంద్రబోస్, మొత్తంగా ఆర్ఆర్ఆర్ బృంద సభ్యులందరికీ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నందుకు అభినందనలు. భారత్ ఉప్పొంగింది. గర్వపడింది." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు.

ది ఎలిఫెంట్ విష్పరర్స్ బృందాన్ని కూడా ప్రశంసిస్తూ విడిగా మరో ట్వీట్ చేశారు. ప్రకృతితో మమేకమై జీవించడం యొక్క ప్రాధాన్యతను తెలియచేసిన వారి కృషి అద్భుతమైనదని కొనియాడారు.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా రెండు చిత్ర బృందాలకు అభినందనలు తెలియచేశారు. వన్యప్రాణి సంరక్షణ ప్రాముఖ్యతను, అందాన్ని హృదయానికి హత్తుకునేలా తీసి ఈ ఇద్దరు మహిళలు దేశానికి గర్వకారణమయ్యారని రాహుల్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఆస్కార్ విజేతలు వీరే...

బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్ : రూత్ కార్టర్ (బ్లాక్ పాంథర్ : వకండా ఫరెవర్)
ఉత్తమ స్క్రీన్‌ప్లే : డానియెల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
ఉత్తమ సినిమాటోగ్రఫీ : జేమ్స్‌ఫ్రెండ్ (ఆల్ క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్ ఫ్రంట్)
ఉత్తమ ఎడిటర్ : పాల్ రోజర్స్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ : ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్ (జర్మనీ)
డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ : అలెక్సీ నవానీ
బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్ : క్రిస్టియన్ ఎం గోల్డ్ బెక్ (ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్)
బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ : అవతార్ 2 (అవతార్: ది వే ఆఫ్ వాటర్)
బెస్ట్ సౌండ్ : టాప్‌గన్ : మావెరిక్
బెస్ట్ మేకప్ అండ్ హెయిర్ స్టైల్ : ది వేల్
బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ : పినాషియో
లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ : ఏన్ ఐరిష్ గుడ్‌బై
యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్ : ద బాయ్, ద మోల్, ద ఫాక్స్, అండ్ ది హార్స్
ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే : షెరా పాల్లే (ఉమెన్ టాకింగ్)
ఒరిజినల్ స్కోర్ : బ్రెటెల్‌మాన్ (ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్)

ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రానికి ఏకంగా ఏడు విభాగాల్లో ఆస్కార్ దక్కింది.

సిబిఐ విచారణ కొనసాగించొద్దు

- ఎమ్మెల్యేలకు ఎర కేసు దర్యాప్తుపై సుప్రీం స్టేటస్ కో

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఎర వ్యవహారంపై నిర్ణయం తీసుకునే వరకు సిబిఐ విచారణ చేపట్టొద్దని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు స్టేటస్ కో ఆదేశాలు ఇచ్చింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఎర వ్యవహారం కేసు విచారణను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) నుంచి సిబిఐకి బదిలీ చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం (పోలీసులు) సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేష్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. తెలంగాణ పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే వాదనలు వినిపిస్తూ విచారణను సిబిఐకి అప్పగించడాన్ని వ్యతిరేకించారు. విచారణను ఇంకా సిబిఐకి అప్పగించలేదని తెలిపారు. 'నేను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అడిగాను. కేసును సిబిఐ స్వాధీనం చేసుకోలేదు' అని అన్నారు. దర్యాప్తునకు సంబంధించిన పత్రాలను తాము సిబిఐకి అందజేయలేదని తెలిపారు. బిజెపి తరపున సీనియర్ న్యాయవాది మహేష్ జెఠ్మలానీ వాదనలు వినిపించారు. 'కేసు కోర్టులో ఉండగా సిబిఐ విచారణ కొనసాగించకూడదు. అది నిరుపయోగంగా మారుతుంది. ఇది సాధారణ నియమం. విచారణ కొనసాగించొద్దు. లేదంటే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుంది. మేము యథాతథ స్థితికి ఆదేశిస్తాము' అని ధర్మాసనం పేర్కొంది. కేసు తదుపరి విచారణను జులై 31కి వాయిదా వేసింది.

సిబిఐ మాజీ డైరెక్టర్ విజయ రామారావు కన్నుమూత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిబిఐ మాజీ డైరెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కె. విజయ రామారావు (85) కన్నుమూశారు. బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ రాత్రి ఏడు గంటల సమయంలో ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు వెల్లడించారు. 1959 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన.. వివిధ హోదాల్లో పని చేశారు. సిబిఐ డైరెక్టరుగా విధులు నిర్వర్తించిన ఆయన హవాలా కుంభకోణం, బాబ్రీమసీదు కేసు, ముంబయి బాంబు పేలుళ్ల తదితర కేసుల దర్యాప్తులెన్నో చేపట్టారు. సర్వీసులో ఉండగానే ఎల్ఎల్‌బి పూర్తి చేసిన విజయరామారావు.. పదవీ విరమణ చేసిన తర్వాత 'పోలీస్ మాన్యువల్' అనే పుస్తకాన్ని రాశారు. 1999లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పి. జనార్ధన్‌రెడ్డిపై విజయం సాధించారు. చంద్రబాబు మంత్రివర్గంలో రోడ్లు, భవనాల శాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

సిఎం కెసిఆర్ సంతాపం.. నేడు అంత్యక్రియలు

విజయరామారావు మృతి పట్ల సిఎం కెసిఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ప్రభుత్వ అధికారిగా, ప్రజా ప్రతినిధిగా ఆయన అందించిన ప్రజా సేవలు గొప్పవని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విజయరామారావు అంత్యక్రియలు మంగళవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా సిఎస్‌ను సిఎం ఆదేశించారు.

ప్రైవేటీకరణ వద్దు

- ఎన్‌హెచ్‌ఎస్ వర్కర్లకు సంఘీభావంగా లండన్‌లో వేలాదిమంది ప్రదర్శన

లండన్ : తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎస్ వర్కర్లకు మద్దతుగా వేలాదిమంది ప్రజారోగ్య ప్రచారకులు సెంట్రల్ లండన్‌లో శనివారం ప్రదర్శన చేపట్టి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటీకరణ ప్రణాళికలను తక్షణమే విరమించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ కార్మికులు, ట్రేడ్ యూనియన్ నేతలు, ఎంపిలు ఇలా వేలాదిమంది సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎస్ వర్కర్లకు మద్దతుగా నిలిచారు. లేబర్ ఎంపి రిచర్డ్ బర్గన్, జాన్ మెక్‌డానెల్ తదితరుల నేతృత్వంలో వీరందరూ లండన్ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. డౌనింగ్ స్ట్రీట్, పార్లమెంట్ స్క్వేర్‌కి మధ్య గల వైట్‌హాల్ వద్ద సమావేశమవడానికి ముందుగా లండన్‌లో బిజీగా వుండే వెస్ట్ ఎండ్ వీధుల గుండా వారు ప్రదర్శన నిర్వహించారు. 50కి పైగా సంస్థలతో కూడిన ఎన్‌హెచ్‌ఎస్ కొయిలేషన్ ఈ కార్యాచరణను నిర్వహించింది. దేశ ఆరోగ్య వ్యవస్థను ప్రైవేటీకరించడం వల్ల తలెత్తే సమస్యలు, నష్టం గురించి వక్తలు ప్రసంగించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న వర్ణ వివక్షతో కూడిన విధానాలను కూడా వారు విమర్శించారు. ఇవి కూడా ఆరోగ్య సర్వీసులపై ప్రభావాన్ని చూపిస్తున్నాయన్నారు. ఎన్‌హెచ్‌ఎస్ విఫలమైతే ఆ రంగాన్ని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా వుందని వి ఓన్ ఇట్ డైరెక్టర్ కేట్ హాబ్స్ విమర్శించారు. ఎన్‌హెచ్‌ఎస్ అనేది అమ్మకానికి వున్న వస్తువేమీ కాదని, ఇది లాభాలార్జించే అవకాశం కాదని అన్నారు. ఈ దేశం ఆవిష్కరించిన అత్యంత నాగరికమైన విషయమేమంటే మన ఎన్‌హెచ్‌ఎస్ అని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజల జీవితాలను నాశనం చేయడానికి టోరీల ప్రభుత్వం తన సమయాన్ని వెచ్చిస్తోందని లేబర్ ఎంపి రిచర్డ్ బర్గన్ విమర్శించారు.

స్వలింగ వివాహాలు చట్టబద్ధమా? కాదా?

- విచారించనున్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం

న్యూఢిల్లీ : స్వలింగ వివాహాలను చట్టబద్ధంగా గుర్తించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నివేదించింది. దీనిపై ఏప్రిల్ 18న తుది వాదనలను కోర్టు విననుంది. రాజ్యాంగంలోని 145(3) అధికరణను ఉపయోగించి ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించారు. రాజ్యాంగ భాష్యానికి సంబంధించిన ప్రశ్నలు గణనీయంగా వున్న కేసులను కనీసం ఐదుగురు న్యాయమూర్తులు వున్న ధర్మాసనం విచారించాలని 145(3) అధికరణ పేర్కొంటోంది. ప్రజా ప్రయోజనార్ధం ఏప్రిల్ 18 నుండి ఈ కేసు విచారణను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. రాజ్యాంగబద్ధమైన హక్కులైన జీవితం, స్వేచ్ఛ, పరువు, ఎల్‌జిబిటిక్యు కమ్యూనిటీ సభ్యులను సమానంగా చూడడం, అలాగే పెళ్లి అంటే స్త్రీ, పురుషుల మధ్యే అని పేర్కొంటున్న నిర్దిష్ట చట్టపరమైన అంశాల మధ్య గల సంబంధ బాంధవ్యాల గురించే ఈ కేసు అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ వ్యాఖ్యానించారు.

చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

(మొదటిపేజి తరువాయి)

ఓట్లను అధికారులు రద్దు చేశారు. ఇందులో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.రమేష్‌చంద్ర పట్నాయక్ ఓటు కూడా ఉంది. దీంతో, పోలింగ్ కేంద్రం వద్ద ఆయన నిరసన తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో పలువురు పట్టభద్రులు, ఉపాధ్యాయుల పేర్లు ఓటరు జాబితాలో లేకపోవడంతో తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. మరోపక్క డిగ్రీ చదవని వారు కూడా ఓటర్లు నమోదై దర్జాగా ఓటు వేశారు. పలు బూత్‌ల వద్ద ఇటువంటి వారిని పిడిఎఫ్, టిడిపి శ్రేణులు అడ్డుకున్నాయి. తిరుపతిలో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన మహిళలు మీడియాకు చిక్కారు. దీంతో, వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉత్తరాంధ్రలో 37 మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో బ్యాలెట్ పేపర్ పెద్దగా ఉంది. విశాఖ జిల్లా పెందుర్తి శాంతినగర్ పాఠశాల వద్ద ఓ మహిళా ఓటరు ఎండకు తాళలేక సొమ్మసిల్లిపడిపోయారు. అల్లూరి జిల్లా హుకుంపేటలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న విఆర్ఒ అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ని పాడేరు జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించారు.

ఆస్కార్ కల నెరవేరింది!

95వ ఆస్కార్ అకాడెమీ అవార్డుల ప్రదానోత్సవంలో భారతీయ సినిమాలు సత్తా చాటాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో బరిలో నిలిచిన 'ఆర్ ఆర్ ఆర్' చిత్రంలోని నాటునాటు పాట అవార్డు దక్కించుకుంటే ఊటీకి చెందిన డెబ్యూ దర్శకురాలు తెరకెక్కించిన షార్ట్ ఫిలిమ్ 'ద ఎలిఫెంట్ విస్పరర్స్'కు గాను ఉత్తమ షార్ట్ ఫిలిమ్ విభాగంలో అవార్డు లభించింది. సోమవారం ఉదయం తెల్లవారుజామున మొదలైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉద్విగ్నభరితంగా సాగింది. బరిలో నిలిచిన ఇండియన్ చిత్రాలు ఆస్కార్‌కు ఎన్నికైన వేళ దేశవిదేశాల్లోని భారతీయ సినిమా అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఆర్ఆర్ఆర్ టీమ్ ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ అవార్డు దక్కించుకోవడంలో ఎంతో కష్టపడింది. ప్రమోషన్లు, ఇంటర్వ్యూలతో రామ్‌చరణ్, ఎన్‌టిఆర్ ప్రపంచ ప్రేక్షకులను ఆకర్షించారు. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో తొలిసారి 15 పాటలు ఆస్కార్ బరిలో నిలిస్తే.. షార్ట్ లిస్ట్‌లో ఐదు పాటలే మిగిలాయి. ఒకదానికొకటి సాటిలేని రీతిలో పలు అవార్డులు, రివార్డులతో ఆ పాటలు ప్రతిభ కనబర్చినా నాటునాటు ఆ పోటీని తట్టుకుని నిలబడింది.

మనసు చిందు తొక్కించిన 'నాటు నాటు'

దశలవారీగా ఆశలు పెంచుకుంటూ పోయిన 'నాటు నాటు' సినిమా పాట చిట్టచివరకు చేరాల్సిన స్థానానికి చేరిపోయింది! సోమవారం పొద్దున నుంచి తెలుగు నాట కాలు సిందు తొక్కేలా దుమ్మారం చెలరేగిపోయింది. టీవీ ఛానెళ్లు ఊపిరి సలపకుండా ఆస్కార్ పురస్కార ఆనందాన్ని దిక్కులు పిక్కటిల్లేలా గుక్కపెట్టి వినిపించాయి. ఇది తెలుగు సినిమాకు విశ్వవేదికపై దక్కిన అత్యున్నత గౌరవంగా పలువురు సినీ ప్రముఖులు వ్యాఖ్యానించారు. ఆస్కార బరిలో నిలిచి గెలిచిన తొలి తెలుగు సినిమా పాటగా ఆర్ఆర్ఆర్‌లోని 'నాటు నాటు'కు అపూర్వ గౌరవం దక్కింది.

కొద్దిరోజులుగా ఊహిస్తున్నదే నిజమైంది. తెలుగు పాటకు అరుదైన గౌరవం లభించింది. చారిత్రిక వ్యక్తులకు కల్పనను జోడించి తీసిన ఆర్ఆర్ఆర్ సినిమా పట్ల కొన్ని అభ్యంతరాలు ఉన్నప్పటికీ– అమితాదరణ ఉన్న ఇద్దరు నటుల కలయిక, సాంకేతికంగా తీర్చిదిద్దిన వైనం, ప్రచార నైపుణ్యాలూ ... కలగలిసి ఆ సినిమాని తారస్థాయికి తీసుకెళ్లాయి. కలెక్షన్ల విషయంలో సాధించిన విజయం మొదలుకొని.. గత కొన్నేళ్లుగా ఆర్ఆర్ఆర్ నిరంతరం చర్చల్లో నానుతూనే ఉంది. విదేశీ వేదికలపై ప్రదర్శనలకు ఎంపికవ్వడం, గోల్డెన్ గ్లోబ్ వంటి పురస్కారాలను పొందడం, ఆస్కార్‌కు ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో నామినేట్ కావడం ... ఒక్కొక్కటిగా వరసగా జరిగిపోయాయి. తరువాత చిత్ర దర్శకుడు రాజమౌళి, ఇతర బృందం విదేశాల్లో సాగించిన ప్రచారపర్వం 'నాటు' పాటకు ప్రాచుర్యం తెచ్చి పెట్టింది. దీనికి రూ.80 కోట్ల వరకూ వెచ్చించారని సీనియర్ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ వ్యాఖ్యానించారు కూడా!

ఎంత ప్రమోట్ చేసినా, జనాన్ని ఆకట్టుకునే మ్యాజిక్కు ఈ పాటలో ఏముంది? ఈ అవార్డుల ఊసు తలెత్తటానికి ముందే ఈ నాటు పాట దేశ విదేశాల్లో బాగా పాపులర్ అయింది. ఆఫ్రికా దేశాల్లోని గ్రామీణ ప్రాంత పిల్లలు కూడా ఈ పాటకు డ్యాన్స్ చేస్తూ వెలువడిన వీడియోలు అనేకం. అర్థంతో సంబంధం లేకుండానే ఈ పాట చాలా భాషల్లోకి, ప్రాంతాల్లోకీ అల్లుకుపోయింది. కాలు నిలవనీయని సంగీతం, ఇద్దరు నటులు అతి వేగంగా ఏకరూపేణా నృత్యం చేయడం ప్రపంచ వ్యాప్త ప్రేక్షకులను గట్టిగా ఆకట్టుకొంది. సినిమాలో ఒక పార్టీలో డ్యాన్సు చేయలేరని బ్రిటీషు అధికారి మన హీరోలను అవమానించటంతో ... నాటు పాట సన్నివేశం మొదలవుతుంది. చుట్టూ ఉన్న జనం కదిలిపోయేలా, ఆశ్చర్యపోయేలా, కళ్లు చెదిరిపోయేలా, ఇలా డాన్స్ చేయడం అసాధ్యం అని కుప్పకూలిపోయేలా ... డాన్స్ సాగుతుంది! అంత వేగమైన కదలికలకు అనుగుణంగా రచయిత చంద్రబోస్ మాస్ లైన్‌ని ఎంచుకున్నారు. 'పొలం గట్టు దుమ్ములోన పోట్ల గిత్త దూకినట్టు ... పోలేరమ్మ జాతరలో పోతరాజు ఊగినట్టు ...' అంటూ మంచి ఊపునిచ్చే సందర్భాలను పాటలో గుదిగుచ్చారు. ఒక సమూహపు ఉద్వేగ సందర్భాలను, అందుకు తగ్గ పదాలను బలంగా జోడించారు. కీరవాణి సమకూర్చిన సంగీతం ఆ తూగునీ, ఊపునీ ఉవ్వెత్తుకు తీసుకెళ్లింది. ఈ పాట ఇంత దృశ్యానందం ఇవ్వటానికి నృత్య దర్శకుడు ప్రేమ్ రక్షిత్ చేసిన కొరియోగ్రఫీ గొప్పది. నిజానికి పాటలో సాహిత్యం కన్నా నృత్య నైపుణ్యమే కీలకంగా మారింది. ఎన్టీఆర్, రామ్‌చరణ్ అతివేగంగా, ధ్వని ప్రధానంగా, ఏకరూపంగా అభినయించిన తీరు ప్రేక్షకులకు కన్నుల పండగ అయింది. ఇవన్నీ కలిసి పాటను జనాకర్షంగా తీర్చిదిద్దాయి. ఆస్కార్ పురస్కారం అందుకునే దాకా తీసుకెళ్లాయి.

సాహిత్యపరంగా చూస్తే .. నాటు నాటుకు మించిన పాటలు మనకెన్నో ఉన్నాయి. చంద్రబోసు రాసిన ఉత్తమ గీతాల వరసలో ఈ పాట చాలా దిగువన ఉంటుంది. సంగీతం, నృత్యం ఆకట్టుకునేలా ఉండడం, సన్నివేశ సందర్భాన్ని విదేశీయులు సైతం అర్థం చేసుకునేలా కథాంశం ఉండడం ... ఈ పాట ఎక్కువ మందిని చేరటానికి దారులు వేశాయి. 'టైటానిక్' సినిమాలోనూ సంపన్న తరగతి శ్రామిక వర్గాన్ని కించపరిచే సన్నివేశంలో ఇలాంటి డ్యాన్సే హైలైట్ అవుతుంది. భద్రజీవుల మంద్ర స్థాయి సంగీత నృత్యాల కన్నా ... శ్రామిక సమూహాల ఆటపాటల్లో ఎక్కువ ఊపూ, సజీవ మమేకత ఉట్టి పడతాయి. నాటు పాట ఇంతమందిని ఇంతలా అలరించటానికి అసలు సిసలు కారణం ఇదే!

ఇక ప్రతి అవార్డుకూ కొన్ని పరిమితులూ, కొన్ని ప్రయోజనాలూ ఉంటాయి. ఆస్కార్ అందుకు అతీతం కాదు. సినిమా కళాత్మక రంగం అయినప్పటికీ... పెట్టుబడి కారణంగా అది వ్యాపార కళగానే వర్ధిల్లుతోంది. 1929 నుంచి 3200 వరకూ అవార్డులు ఇస్తే ... అందులో అత్యధికం అమెరికన్ సినిమాలకే దక్కాయి. దానర్థం గొప్ప గొప్ప సినిమాలు హాలీవుడ్‌లో మాత్రమే వస్తున్నాయని కానే కాదు. ప్రపంచంలోని అన్ని మంచి సినిమాలనూ ఆస్కార్ అకాడెమీ చూడడం లేదని అర్థం. దశలవారీగా దాటుకుంటూ నామినేట్ కావటమే పెద్ద ప్రక్రియ. దానికోసం ప్రత్యేక ప్రయత్నం జరిగితే తప్ప – నామినేట్ కావడం కష్టం. వినోదరంగానికి అత్యంత ఆదరణ ఉన్న 145 కోట్ల జనాభా దేశం భారత్ ... ప్రపంచ వాణిజ్యానికి చాలా అవసరం. ఇలాంటి కారణాల వల్ల కూడా మనకు ఇకపై అప్పుడప్పుడు పురస్కారాలు లభిస్తూ ఉండొచ్చు! ఏదేమైనా ఈ ఏడాది ఒక డాక్యుమెంటరీకి, పాటకు ఆస్కార్ పురస్కారాలు రావడం సంతోషదాయకం. తెలుగు సినిమా మరింత వెలుగులీనాలని ఆకాంక్షిద్దాం.

ఉద్విగ్నక్షణాలు

సినీ అభిమానులు సంబరాలు చేసుకునేలా నాటు నాటు పాటకు అవార్డు వరించిన క్షణాన సాహిత్యం అందించిన చంద్రబోస్, స్వరాలు సమకూర్చిన కీరవాణి ఆస్కార్ వేదికపై అవార్డు అందుకున్నారు. రామ్‌చరణ్, ఎన్‌టిఆర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అవార్డు ప్రకటనకు కొన్ని నిమిషాల ముందు గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ విదేశీ నర్తకులతో లైవ్ ప్రదర్శన ఇచ్చారు.

షార్ట్ ఫిలిమ్.. పెద్ద కథ..

ఉత్తమ షార్ట్ ఫిలిమ్ విభాగంలో 'ద ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్రం ఎన్నికై భారత్‌కు రెండోసారి షార్ట్ ఫిలిమ్ అవార్డు తెచ్చింది. దర్శకురాలు కార్తికికి ఇది మొదటి అవార్డు కాగా, నిర్మాత గునీత్ మోంగాకు రెండవ ఆస్కార్ అవార్డు. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగు పిల్లలు, వాటిని ఆదరించిన దంపతుల కథ ఇది. 42 నిమిషాల నిడివి గల ఈ చిత్రంలో కనిపించేది ఇద్దరు వ్యక్తులు, రెండు ఏనుగు పిల్లలే. కానీ, దీని కోసం 450 గంటల ఫుటేజీని చిత్రీకరించి.. ప్రపంచం దృష్టిని ఆకర్షించారు దర్శకురాలు కార్తికి గోన్ సాల్వెస్. విజువల్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ, ఫొటోగ్రఫీ అండ్ ఫిల్మ్ మేకింగ్‌లో పీజీ చేసిన కార్తికి చిత్రరంగం వైపు ఆకర్షితురాలయ్యారు.

ఆ సంఘటనే మలుపు తిప్పింది..!

'**అ**యిదేళ్ల క్రితం.. ఇంటికి వెళుతున్నప్పుడు ఓ వ్యక్తి ఏనుగు పిల్లతో వెళ్లడం నేను గమనించాను. ఆ ఏనుగు పిల్లతో అతనికున్న అనుబంధం నన్ను బాగా ఆశ్చర్యపరిచింది. అతనితో మాట కలిపాను. అప్పుడే అది తప్పిపోయిన ఏనుగు పిల్లని తెలిసింది. దానిని ఆయన చేరదీసిన విధానం నాకు చాలా బాగా నచ్చింది. ఆ సంఘటనే నా కెరియర్‌ను మలుపు తిప్పింది. 'ద ఎలిఫెంట్ విస్పరర్స్' తీసేలా ప్రేరేపించింది' అంటున్నారు కార్తికి.



కార్తికి గోన్ సాల్వెస్. గునీత్ మోంగా

'**నా** సినిమాలోని బొమన్, బెల్లీ ఇద్దరూ ఆ ఏనుగు పిల్లలను నిజంగా పెంచుతున్నవాళ్లే. వాళ్ల అనుబంధమే కథగా తీశా. దాన్ని హడావుడి కథగా ముగించడం ఇష్టం లేదు. భావోద్వేగాలను చూపించాలనుకున్నాను. కెమెరా లేదన్న భావన కలిగించినప్పుడే అది సాధ్యం. దానికోసం నేను వారితో 18 నెలలు కలిసి తిరిగాను. వాళ్లతో అనుబంధం పెంచుకున్నా. ఆ సమయంలోనే ఏనుగులు, వాళ్ల మధ్య సహజ సాన్నిహిత్యాన్ని చిత్రీకరించాం. అందుకే 450 గంటల ఫుటేజీ వచ్చింది. ఈ సమయంలోనే బొమన్, బెల్లీ పెళ్లి చేసుకున్నారు కూడా. అలా కట్టునాయకన్ తెగ సంస్కృతినీ తెలియజేసే అవకాశం వచ్చింది. మొత్తం అటవీ ప్రాంతం కదా.. కొన్ని అపాయాలూ తప్పలేదు' అంటూ చిత్రీకరణ సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకున్నారు కార్తికి.

అభినందనల వెల్లువ..

నాటు నాటు అన్ని సరిహద్దులను చెరిపేసింది. ఆస్కార్ అవార్డును గెలుపొందినందుకు కీరవాణి, చంద్రబోస్‌తో పాటు ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి నా శుభాకాంక్షలు. భారతీయ సినిమా గర్వంగా తలెత్తుకునే క్షణమిది. నాకు సంతోషంతో పాటు గర్వంగా ఉంది

– మహేష్ బాబు

ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డుని గెలుపొందిన 'ఆర్ఆర్ఆర్' చిత్ర బృందానికి నా హృదయ పూర్వక అభినందనలు. భారతీయ సినీ చరిత్రలోనే ఇది అపూర్వ ఘట్టం. తెలుగు జాతితో పాటు దేశం గర్వించదగిన విజయమిది. అలాగే డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ కేటగిరిలో ఆస్కార్ అవార్డుని సొంతం చేసుకున్న 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్ర బృందానికి నా అభినందనలు

– బాలకృష్ణ

ఆస్కార్ అవార్డును గెలుపొందిన తొలి భారతీయ సినిమాగా 'ఆర్ఆర్ఆర్' నిలవడం అద్భుతంగా ఉంది. కీరవాణి గారికి, చంద్రబోస్ గారికి, సింగర్స్ కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ మాస్టర్‌కు, అద్భుతంగా డ్యాన్స్ చేసిన నటులు రామ్ చరణ్, తారక్‌కు నా సెల్యూట్. ఈ పురస్కారాన్ని గెలుపొందడానికి ఎస్ఎస్.రాజమౌళి కారణం. షార్ట్ ఫిలిం కేటగిరిలో అవార్డును గెలుపొందిన 'ఎలిఫెంట్ విస్పరర్స్' టీమ్‌కు కూడా నా శుభాకాంక్షలు. మీరందరు చరిత్రను సృష్టించారు. జై హింద్

– చిరంజీవి

తెలుగు జాతి, భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచం అంతా తెలుగు సినిమా చూసేలా చేసిన 'ఆర్ఆర్ఆర్' టీమ్ నిజమైన బాహుబలులు. చంద్రబోస్.. నిన్ను నిజంగా సుభాష్ చంద్రబోస్ అని పొగడాలని ఉంది. రాజమౌళి తీతా, ఇద్దరు హీరోల ఆట, డ్యాన్స్ మాస్టర్ కంపోజింగ్ ఈ సినిమాకు హైలైట్స్ అని ప్రపంచమంతా గుర్తించింది. అందరికి హ్యాట్సప్

– రాఘవేంద్రరావు

ఆస్కార్ గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా 'ఆర్ఆర్ఆర్' లోని 'నాటు నాటు'ను చరిత్ర గుర్తుంచుకుంటుంది. భారీ విజయం సాధించినందుకు చిత్ర బృందానికి నా శుభాకాంక్షలు

–ప్రభాస్

చిరుత గర్వభంగం



సుందర కాంతారం అనే అడవిలో ఓ చిరుత పులి ఉండేది. తనకు సహాయకురాలిగా ఉంటుందని ఒక నక్కను తోడుగా వుంచుకుంది. ఒక రోజు నక్కతో తన గొప్పలు చెబుతూ 'నక్క నీకో విషయం తెలుసా నేను మన మృగరాజు కంటే ఎక్కువ వేగంతో పరుగెత్తగలను. నా వేగం ముందు మన అడవిలో ఎవరూ సాటి రారు, కదా' అంది. 'ఔనౌను.. వేగం విషయంలో నేను మీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అందులో మీకెవరూ పోటీ లేరు. మీకు మీరే సాటి' అని నక్క అంది. ఆ మాటలకు చిరుత ఎంతగానో సంతోషించింది. 'నేను పరుగెత్తి పరుగెత్తి ఏ జంతువునైనా వేటాడగలను' అనుకుంటూ తన శక్తిమీద తనే గర్వపడింది. అప్పుడే అటుగా ఓ ముళ్ళపంది వచ్చింది. అయితే అది పులిని గమనించి కూడా ఏమాత్రం భయం లేకుండా అక్కడే తచ్చాడింది. ఇది చూసి పులికి చాలా కోపం వచ్చింది. 'నక్క అది చూడు నా ముందు అల్పప్రాణి. అయినా దానికెంత పొగరు. దాన్ని వేటాడి తినలేననుకుంటుంది' అని కోపంగా అంది.

ఈ సంభాషణ అంతా వింటున్నా ముళ్ళపంది చిరుతను అసలు పట్టించుకోలేదు. ఈసారి చిరుతకు ఇంకా కోపమొచ్చింది. దాన్ని పట్టుకుని చంపుదామని పరుగెత్తుకుంటూ ఆ వైపు వెళ్ళింది. ఇంతలో జరుగుతున్న పరిణామాలను ముందే పసికట్టిన నక్క 'వద్దొద్దు.. మీరు అంత పని చేయకండి. దానికి ఒళ్ళంతా ముళ్ళుంటాయ్, దాన్ని ముట్టుకుంటే మీకే ప్రమాదం' అని వారించబోయింది. అయినా నక్క మాటలు లెక్కచేయక పులి దాని మీదకు లంఘించింది.

అంతే.. ముళ్ళపంది ముళ్ళు గుచ్చుకొని చిరుత నోరంతా రక్తసిక్తమైంది. అదే అదనుగా ముళ్లపంది తప్పించుకుపోయింది. జరిగిన సంఘటనతో పులికి బుద్ధి వచ్చింది. ఇంకెప్పుడూ ఏ ప్రాణినీ తనకంటే బలహీనమైనదని భావించకూడదనుకుంది.

– డా చిట్యాల రవీందర్,
సిఎస్‌డి డిపార్ట్‌మెంట్, సికింద్రాబాద్.

బొమ్మ గీయండి!

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న అంకెలను వరుసగా కలిపితే పక్కన కనపడుతున్న కుక్కపిల్ల బొమ్మ వస్తుంది.. మరి ఇక ఆలస్యం చేయకుండా ప్రయత్నించండి..

నేను గీసిన బొమ్మ

కె. రజిని,
8వ తరగతి,
రాయిలాపూర్, మెదక్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నాల్గో టెస్ట్ డ్రా

- బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2-1తో భారత్ కైవసం
- డబ్ల్యుటిసి ఫైనల్‌కు టీమిండియా

అహ్మదాబాద్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని భారతజట్టు నిలబెట్టుకుంది. ఇరుజట్ల మధ్య జరిగిన నాల్గో, చివరి టెస్ట్ డ్రా కావడంతో సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకుంది. చివరిరోజు ఆస్ట్రేలియా జట్టు 78.1 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 175పరుగులు చేసింది. దీంతో ఫలితం తేలే సూచనలు లేకపోవడంతో ఇరుజట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించడంతో గంట ముందే మ్యాచ్ నిలిచిపోయింది. ట్రావిస్ హెడ్(90) సెంచరీకి దగ్గర్లో ఔట్ కాగా.. లబూషేన్(63), స్మిత్(10) క్రీజ్‌లో ఉన్నారు. భారత బౌలర్లలో అశ్విన్, అక్షర్ పటేల్ చెరో వికెట్ దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు విరాట్ కోహ్లీకి లభించగా.. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాలకు సంయుక్తంగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. మరోవైపు శ్రీలంక తొలి టెస్ట్‌లో 2వికెట్ల తేడాతో న్యూజిలాండ్ చేతిలో ఓటమితో భారతజట్టు డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరుకుంది. డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 66.67 శాతం, భారత్ 58.80 శాతంతో వరుసగా రెండు స్థానాల్లో ఉండగా.. జూన్‌లో లండన వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ శుక్రవారం(17)నుంచి ప్రారంభం కానుంది.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా..)

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 480ఆలౌట్

ఇండియా తొలి ఇన్నింగ్స్: 571ఆలౌట్

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: కుహ్నెమన్ (ఎల్‌బి) అశ్విన్ 6, హెడ్ (బి)అక్షర్ 90, లబూషేన్ (నాటౌట్) 63, స్మిత్ (నాటౌట్) 10, అదనం 6. (78.1ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి) 175పరుగులు.

వికెట్ల పతనం: 1/14, 2/153

బౌలింగ్: అశ్విన్ 24-9-58-1, జడేజా 20-7-34-0, షమీ 8-1-36-1, అక్షర్ పటేల్ 19-8-36-1, ఉమేశ్ యాదవ్ 5-0-21-0, శుభ్‌మన్ 1.1-0-1-0, పుజారా 1-0-1-0

ఇండియా-6, జర్మనీ-3

ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్

భువనేశ్వర్: రూర్కెలా వేదికగా జరుగుతున్న ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో భారత్ హవా కొనసాగుతోంది. తొలి మ్యాచ్‌లో జర్మనీపై 4-3తో గెలిచిన భారత్.. రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియానూ చిత్తుచేసింది. ఈ క్రమంలో సోమవారం జర్మనీతో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ 6-3గోల్స్ తేడాతో జర్మనీపై ఘన విజయం సాధించింది. భారత్ తరఫున కార్తీ, అభిషేక్ రెండేసి గోల్స్ చేశారు. రెండు క్వార్టర్స్ ముగిసే సమయానికే భారత్ 4-2గోల్స్ ఆధిక్యతలో నిలిచింది. మూడో క్వార్టర్‌లో జర్మనీ ఒక గోల్ చేయగా.. నాల్గో క్వార్టర్‌లో భారత్ మరో రెండు గోల్స్ చేసింది. బుధవారం జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు మరో దఫా ఆస్ట్రేలియాతో తలపడనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సెల్వమ్ కార్తీకి లభించింది.

చివరి బంతికి గెలిచిన న్యూజిలాండ్

డబ్ల్యుటిసి ఫైనల్ రేసునుంచి శ్రీలంక నిష్క్రమణ

వెల్లింగ్టన్: చివరి బంతి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన న్యూజిలాండ్-శ్రీలంక తొలి టెస్ట్‌లో చివరి విజయం ఆతిథ్య జట్టును వరించింది. చివరి బంతికి న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ బై రూపంలో ఒక పరుగు సాధించడంతో ఆ జట్టు 2 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలిచి ఊపిరి పీల్చుకుంది. వెలుతురు లేమితో ఆలస్యంతో చివరిరోజు ఆట ప్రారంభం కాగా.. 70 ఓవర్లలో 285పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉండగా.. ఓ దశలో న్యూజిలాండ్ జట్టు 61 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. ఆ తర్వాత 66 ఓవర్లు పూర్తయ్యేసరికి 5వికెట్లు కోల్పోయి 253 పరుగులు చేసి కష్టాల్లో పడింది. 69ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్లు కోల్పోయి 277పరుగులు చేసి ఓటమి కోరల్లో నిలిచింది.

విలియమ్సన్ పోరాట స్ఫూర్తి

న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ బ్యాటింగ్‌లో మరోసారి అదరగొట్టాడు. తన బోల్డ్ బ్యాటింగ్‌తో లంక్‌కు ఝలక్ ఇచ్చాడు. చివరి రోజు చివరి బంతి వరకు సాగిన తొలి టెస్టులో కివీస్ బ్యాటర్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో కేక పుట్టించాడు. 121 పరుగులతో విలియమ్సన్ నాటౌట్‌గా నిలిచాడు. ఆఖరి రోజు.. ఆఖరి బంతికి.. న్యూజిలాండ్ సూపర్ విక్టరీ నమోదు చేసింది. పోరాట యోధుడు కేన్ విలియమ్సన్ అయితే ఆఖరి బంతికి సింగిల్ అవసరం కాగా.. ఆ రన్ బై రూపంలో రావడం గమనార్హం. స్ట్రయికింగ్ పొజిషన్‌లో ఉన్న కేన్ పుల్ షాట్‌కు ప్రయత్నించాడు. కానీ ఆ షాట్ మిస్సైంది. అయితే బంతి అందుకున్న కీపర్.. నాన్ స్ట్రయికర్ వైపు విసిరేశాడు. విలియమ్సన్ వెంట్రుకవాసిలో రనౌట్ తప్పించుకున్నాడు. దీంతో తొలి టెస్టులో కివీస్ స్టన్నింగ్ నమోదు చేసింది. దీంతో శ్రీలంక డబ్ల్యుటిసి ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించగా.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మిచెల్‌కు దక్కింది. ఇరుజట్ల మధ్య రెండో, చివరి టెస్ట్ 17నుంచి ప్రారంభం కానుంది.

ప్లే-ఆఫ్ దిశగా ఢిల్లీ

మళ్లీ ఓడిన బెంగళూరు



ముంబయి: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో ఢిల్లీ జట్టు మరో విజయాన్ని నమోదు చేసుకోగా.. బెంగళూరు జట్టు వరుసగా ఐదో పరాజయాన్ని చవిచూసింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 150పరుగులు చేయగా.. ఛేదనలో ఢిల్లీ జట్టు 19.4 ఓవర్లలో 4వికెట్లు కోల్పోయి 154పరుగులు చేసి గెలిచింది. తొలుత బెంగళూరు బ్యాటర్ ఎల్లీస్ పెర్రీ (67; 52బంతుల్లో 4ఫోర్లు, 5 సిక్సర్లు) అర్థ శతకంతో మెరవగా.. రిచా ఘోష్ (37; 16బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు) దూకుడుగా ఆడింది. కెప్టెన్ స్మృతి మంధాన(8) మరోసారి నిరాశపరచగా.. హెథర్ నైట్ (11), సోఫీ డివైన్ (21) కూడా రాణించలేకపోయారు. ఢిల్లీ బౌలర్లలో శిఖా పాండే మూడు సాధించగా.. తారా నోర్రిస్ ఒక వికెట్ దక్కాయి. ఛేదనలో ఢిల్లీ ఓపెనర్, కెప్టెన్ లానింగ్ (15), షెఫాలీ వర్మ(0) నిరాశపరిచినా.. కాప్సె (38), రోడ్రిగ్స్(32) ఆ తర్వాత రాణించారు. చివర్లో కాఫ్(32)కి తోడు జొన్నాసెన్(29; 15బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్) మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జొన్నాసెన్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల ఇన్నింగ్స్: స్మృతి మంధాన (సి)రోడ్రిగ్స్ (బి)శిఖా పాండే 8, సోఫీ డివైన్ (బి)శిఖా పాండే 21, ఎలీసా పెర్రీ (నాటౌట్) 67, హీథర్ నైట్ (సి)శిఖా పాండే (బి)తారా నొర్రి 11, రీచా ఘోస్ (సి)తానియా భాటియా (బి)శిఖా పాండే 37, శ్రేయాంక పాటిల్ (నాటౌట్) 4, అదనం 2. (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 150పరుగులు. **బౌలింగ్:** మరిజానె కాఫ్ 4-1-18-0, కాప్సె 3-0-31-0, శిఖా పాండే 4-0-23-3, జొన్నాసెన్ 4-0-39-0, రాధా 2-0-14-0, తారా నొర్రిస్ 3-0-25-1.

ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల ఇన్నింగ్స్: లానింగ్ (సి)హీథర్ నైట్ (బి)శోభన 15, షెఫాలీ వర్మ (బి)స్కట్ 0, కాప్సె (సి)పెర్రీ (బి)ప్రీతీ బోస్ 38, రోడ్రిగ్స్ (సి)రీచా ఘోస్ (బి)శోభన 32, కాప్ (నాటౌట్) 32, జొన్నాసెన్ (నాటౌట్) 29, అదనం 8.(19.4ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 154 పరుగులు. **బౌలింగ్:** స్కట్ 4-0-24-1, రేణుక సింగ్ 2.4-0-31-0, ప్రీతి బోస్ 1-0-12-1, ఎలీసా పెర్రీ 4-0-28-0, శోభన 4-0-28-0, శోభన 4-0-27-2, శ్రేయాంక 4-0-28-0

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68